WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, జనవరి 13, 2025 | సంపుటి - 21 | సంచిక 118 | వెల - 7 | పేజీలు -12 + 8
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## తెలుగింటి లోగిళ్ల సంక్రాంతి

- దిశ మారిన సూర్యుడు... ముగిసిన ధనుర్మాసం
- ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభం
- ఇంటింటా ముత్యాల ముగ్గులు, బొమ్మల కొలువులు
- 13న బోగి, 14న సంక్రాంతి, 15న కనుమ
- మూడు రోజుల పాటు ఇంటింటా వేడుకలు

04

- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):

## ట్రంప్ ప్రమాణస్వీకారానికి జైశంకర్

**న్యూఢిల్లీ, నినాదం:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20 ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి భారతదేశం తరపున కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా అమెరికా కొత్త పాలనాధికారులతో పాటు వివిధ దేశాల అధినేతలతో జైశంకర్ చర్చలు జరిపే అవకాశాలున్నట్లు విదేశాంగ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

## ఐపీఎల్ షెడ్యూల్‌లో మార్పులు..

### మార్చి 23 నుంచి టోర్నీ ప్రారంభం

ఐపీఎల్ 2025 గురించి కీలక ప్రకటన వెలుగులోకి వచ్చింది. మార్చి 14 నుంచి మొదలు కావాల్సిన ఐపీఎల్ టోర్నీ ఆలస్యంగా ప్రారంభం కానుంది. ఐపీఎల్ తదుపరి సీజన్ తేదీలను మార్చినట్లు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా తెలిపారు. ఇప్పుడు IPL 2025 మార్చి 23 నుంచి ప్రారంభమవుతుందన్నారు. కానీ ప్లేఆఫ్, ఫైనల్ మ్యాచ్ తేదీ గురించి ఇంకా ప్రకటించలేదు.



## మైనారిటీలపై సీఎం వివక్ష

- రేవంత్‌లో ఆర్ఎస్ఎస్ మూలాలు
- ఎమ్మెల్సీ కవిత

మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ వివక్ష చూపుతున్నట్లున్నారని, రేవంత్‌లో ఆర్ఎస్ఎస్ మూలాలున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. 2లో..



# జైల్లో ఉండి రచనలు రాశా

## నేను రచయితను కాదు..

### మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు

- తెలంగాణకు ఆదర్శ రాజకీయ నాయకుడిగా విద్యాసాగర్ : సీఎం రేవంత్
- కమిట్మెంట్‌తో పని చేశారు: గవర్నర్ దత్తాత్రేయ
- ప్రస్తుతం వ్యక్తిగత రాజకీయాలు నడుస్తున్నాయి: మంత్రి శ్రీధర్ బాబు
- చెన్నమనేని రచించిన ఉనిక పుస్తకావిష్కరణ

**హైదరాబాద్, జనవరి 12(నినాదం):** తాను రచయితను కాదు... తనకు రచనలు రావు అని మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తెలిపారు. తాను సంవత్సరం పాటు జైల్లో ఉండి రచనలు రాశానని గుర్తుచేసుకున్నారు. తాను గవర్నర్‌గా ఉన్నప్పుడు ఉనికి పుస్తకం రాశానని తెలిపారు. విద్యాసాగర్ రావు రాసిన ఉనిక పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్‌లో ఆదివారం జరిగింది. ఈ సభలో చెన్నామనేని విద్యాసాగర్ రావు పాల్గొని మాట్లాడారు. ఇప్పుడు గవర్నర్‌గా తన అనుభవాలతో ఉనిక అనే పేరుతో పుస్తకం వచ్చిందని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ నుంచి గవర్నర్ వరకు తన అనుభవాలతో పుస్తకం ఉందని వివరించారు. ఈ వేదికపై మూడు రంగులు కనపడుతున్నాయని.. దీనికి కారణం సీఎం రేవంత్ రెడ్డి అని తెలిపారు. తాను గవర్నర్‌గా ఉన్నప్పుడు ముగ్గురు ముఖ్యమంత్రులు తనకోసం వేచి చూశారని గుర్తుచేశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని నేను రిసీవ్ చేసుకున్నానని చెప్పారు.



2లో..

# తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలి

## ఏపీ, అమరావతితో పోటీ లేదు..

- విద్యార్థి దశలో చైతన్యం లేకపోవడంతోనే పార్టీ ఫిరాయింపులు
- త్వరలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం సీఎం రేవంత్

### ఛత్తీస్‌గఢ్‌లో

# ఎన్‌కౌంటర్

## బిజాపూర్ జిల్లాలో ముగ్గురు నక్సల్స్ హతం



2

**రాయపూర్, నినాదం:** ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో ఆదివారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ముగ్గురు నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. భద్రతా బలగాలు నక్సల్స్ ఏరివేత ఆపరేషన్‌లో ఉండగా ఇంద్రావతి నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్నట్టు బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందరాజ్ పి తెలిపారు. జిల్లా రిజర్వ్ గార్డులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్, జిల్లా బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్టు చెప్పారు. ఇరువైపుల నుంచి కాల్పులు నిలిచిపోగానే ఘటనా ప్రాంతం వద్ద యూనిఫాంతో ఉన్న ముగ్గురు నక్సల్ మృతదేహాలు లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు.

# వైసీపీ కంటే మేమే బెస్ట్

- జగన్ హయాంలో ఏపీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..
- ఎన్డీయే ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు
- డిప్యూటీ సీఎం పవన్ ట్వీట్..



2

గత ఐదేళ్లపాటు వైసీపీ హయాంలో ఏపీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన ఆరు నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక మైలు రాళ్లను చేరుకుంద'ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

**అమరావతి, నినాదం:** 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పరుగలు పెడుతోందని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం, పారిశ్రామిక వాడలు సహా అనేక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.



# ఎడిటర్ బిజిగిరికి అల్లం నారాయణ పరామర్శ

**జమ్మికుంట, జనవరి 12(నినాదం):** ఇటీవల పితృవియోగం పొందిన నినాదం దినపత్రిక ఎడిటర్ బిజిగిరి శ్రీనివాస్ ను తెలంగాణ మీడియా అకాడమీ తొలి చైర్మన్,టి యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పరామర్శించారు. ఆదివారం ఆయన స్వగ్రామమైన కరీంనగర్ జిల్లా బిజిగిరిషరీఫ్ లోని తన నివాసంలో శ్రీనివాస్ ను కలుసుకుని సంతాపాన్ని వ్యక్తంచేసారు. ఎడిటర్ బిజిగిరి కుటుంబానికి తన ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఆయన వెంట టీయూడబ్ల్యూజే జర్నలిస్టు సంఘం ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కోశాధికారి యోగానంద్, టెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, జర్నలిస్టు నవీన్ తదితరులు ఉన్నారు.

# పిల్లలతో బావిలో దూకిన తల్లి

## ఇద్దరు పిల్లలు మృతి, తిరుపతిలో విషాదం

వివరాలు 2లో..

### తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెట్టి

# శాంతి భద్రతలు కాపాడాలి

## హింసా రాజకీయాలు చేస్తున్న రేవంత్ • మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట, నినాదం:** రాష్ట్రంలో దాడుల సంస్కృతి మార లేదని.. వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతి పాలన పెట్టడం ద్వారా తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడాలని కేంద్రానికి ఆయన సూచించారు. తెలంగాణలో మతకలహాలు సైతం పెరిగాయని.. క్రైమ్ రేట్ 23 శాతం మేర పెరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావు విలేకర్లతో మాట్లాడారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి హింసా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు ప్రశ్నించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సంక్షేమంలో విఫలమైన రేవంత్ రెడ్డి.. హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

▸▸తరువాయి2లో



### మంత్రుల ఎదుటే

# తోసుకున్న ఎమ్మెల్యేలు..

## రసాభాసగా కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం

## ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి , సంజయ్ మధ్య మాటల యుద్ధం

**కరీంనగర్, నినాదం:** హుజురాబాద్ లోని కలెక్టరేట్‌లో నిర్వహించిన కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి , సంజయ్ కొట్టుకున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాలపై చర్చ జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మైక్ తీసుకుని మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కౌశిక్ రెడ్డి



నువ్వు ఏ పార్టీ అంటూ సంజయ్‌ను ప్రశ్నించారు. దమ్ముంటే కాంగ్రెస్ టికెట్‌పై గెలవాలని సవాల్ చేశారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం కాస్తా ముదిరి ఇద్దరూ ఒకరిపై మరొకరు చేయి చేసుకున్నారు.

▸▸తరువాయి2లో

ఉద్యోగ అవకాశం
- పేజీ లే అవుట్ డిజైనర్లు
- సబ్ ఎడిటర్లు
- ఇంగ్లీష్ టు తెలుగు ట్రాన్స్ లేటర్లు
గమనిక : ఏదేనీ ప్రధాన పత్రికలో సుమారు 5 సంవత్సరాలు మించి పనిచేసి ఉండాలి
వేతనం : అర్హతను బట్టి ఉంటుంది
www.ninadam.co.in
నినాదం
నిఖార్సైన జర్నలిజం
సంప్రదించాల్సిన నంబర్లు :
8247300185,81869 50025
Progressivemedia Network, pvt, ltd

# తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలి



హైదరాబాద్, నినాదం: త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 35 ఏళ్ల విద్యార్థి దశ నుంచి సీఎం స్థాయి వరకు ఉన్న పెద్దలను కలవడానికి ఈ వేదిక ఉపయోగపడిందని అన్నారు. విద్యాసాగర్ రావు రాసిన ఉనిక పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్‌లో ఆదివారం జరిగింది. ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. నేడు యూనివర్సిటీలు ఉనికి కోల్పోయే విధంగా ఉన్నాయన్నారు. తాను సీఎం అయ్యాక యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించామని తెలిపారు. యూనివర్సిటీలకు తిరిగి పూర్వ వైభవం రావాలని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు కారణమని అన్నారు. విద్యార్థి దశలో చైతన్యం లేకపోవడంతోనే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయన్నారు.విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంత పరమైన రాజకీయాలు లోపించాయని అన్నారు. విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి రాజకీయాలు లేకపోతే చైతన్యం కోల్పోతామని చెప్పారు. అసెంబ్లీలో సీఎంకు ఎంత సమయం మైక్ ఇస్తారో ప్రధాన ప్రతిపక్ష నేతకు అంతే సమయం మైక్ ఇస్తారని తెలిపారు. ప్రభుత్వం అంటే పాలకపక్షం,ప్రతిపక్షం కలిసి ఉంటాయని స్పష్టం చేశారు. ఉమ్మడి ఏపీలో బీజేపీ ప్రాతినిధ్యం చాలా తక్కువ కానీ బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విషయాలు లేవనెత్తారని గుర్తుచేశారు. కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడేవారని అన్నారు. అసెంబ్లీ వాయిదా పడితే పాలక పక్షం, ప్రతిపక్షం చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకునే వాళ్లమన్నారు. తాను సీఎం అయ్యాక 13 నెలల్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలనుసభలో నుంచి బహిష్కరించలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాక ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు కట్టారన్నారు.ఎన్నికలప్పుడే రాజకీయాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తానని స్పష్టం చేశారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని చెప్పారు.హైదరాబాద్ విశ్వనగరంలా మారాలంటే రీజినల్ రింగ్ రోడ్డు కావాలని చెప్పారు. హైదరాబాద్‌కు రీజినల్ రింగ్ రైల్ కావాలని మోదీనిఅడిగానని గుర్తుచేశారు. ఆటో మొబైల్ ఇండ్రస్ట్రీని తెలంగాణకు తీసుకు రావాలని తాము అనుకుంటున్నామన్నారు. "తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలి. తెలంగాణకు ఏపీ,అమరావతితో పోటీ కాదు. తమిళనాడు,కర్ణాటకలో మెట్రో రైలుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. తెలంగాణకు మెట్రో అనుమతులు కేంద్రం ఇవ్వాలి. సమస్య వస్తే తమిళనాడులో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒక్కటి అవుతాయి. తెలంగాణలో అదే సంప్రదాయం ఉండాలి. తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. యూనివర్సిటీ నడవడానికి రూ. 600 కోట్ల కార్పస్ ఫండ్ పెట్టాము. సి.ఎస్.ఆర్ ఫండ్స్ తో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం చేస్తున్నాం. సౌత్ కొరియాకు 33 ఒలింపిక్ పతకాలు వచ్చాయి. అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# జైల్లో ఉండి రచనలు రాశా..



శ్రీపాదరావు తనకు అత్యంత సన్నిహితులు అని చెప్పారు. మర్రి చెన్నారెడ్డి డైనమిక్ లీడర్ అన్నారు. తాను మర్రి చెన్నారెడ్డిని పని అడిగితే వెంటనే చేసేవారని చెప్పారు. తాను బీజేపీలో ఉన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీపాదరావు పేరు పెట్టాలని కోరానని అన్నారు. ఎప్పటికైనా ప్రధాని అవుతావని వాజ్‌పాయ్‌ను నెహ్రూ అన్నారని గుర్తుచేశారు. పాలక పక్షం,ప్రతిపక్షం ఎప్పుడు ఒక్కటిగా ఉండాలని చెప్పారు. ట్యాంక్ బండ్‌పై ఎన్టీఆర్ బుద్ధుడి విగ్రహం పెట్టారని అన్నారు. వాజ్‌పాయ్‌ను పీవీ నరసింహారావు ఐక్యరాజ్యసమితి సమావేశాలకు పంపారని అన్నారు. 27 శాతం ఉన్న భారత జీడీపీని బ్రిటీష్ వారు దోచుకున్నారని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ బ్రిటన్‌లో చెప్పారన్నారు. యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ స్కూల్స్ దేశ వ్యాప్తంగా పెట్టినా ఎక్కడా అమలు కాలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి ఆలోచన బాగుందని ప్రశంసించారు. హైడ్రా మంచిదే...మూసీ పునరుజ్జీవనం హైదరాబాద్‌కు మంచి చేస్తుందని అన్నారు. కోనేరు రంగారావు రిపోర్టును అమలు చేయాలని అన్నారు. ఆదివాసీ భూములు వారికి చెందే విధంగా చేస్తే మీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెన్నామనేని విద్యాసాగర్ రావు పేర్కొన్నారు.

### విద్యాసాగర్ రావు ఆదర్శంగా నిలిచారు: సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ సమాజానికి ఆదర్శ రాజకీయ నాయకుడిగా విద్యాసాగర్ రావు నిలిచారని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. విద్యాసాగర్ రావు మా అందరికి సాగర్ జీగా ఉంటారని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి రాజకీయం నుంచి ఉమ్మడి ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా,కేంద్ర మంత్రిగా పని చేశారని తెలిపారు. మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు గవర్నర్‌గా విద్యాసాగర్ రావు పని చేశారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విద్యాసాగర్ రావు సమర్థతను గుర్తించి అవకాశం ఇచ్చారని చెప్పారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా విద్యాసాగర్ రావుపై ఎలాంటి ఆరోపణలు లేవు అని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో సిద్ధాంత పరంగా నాడు రాజకీయాలు చేశారని చెప్పారు. రాష్ట్రంలో రెండవ తరంలో జైపాల్ రెడ్డి, విద్యా సాగర్ రావు,దత్తాత్రేయ ఉన్నారని తెలిపారు. మూడో తరంలో చెప్పుకోతగ్గ నేతలు లేరన్నారు. గోదావరి జలాల కోసం విద్యాసాగర్ రావు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. గోదావరి జలాలు తెలంగాణకు వినియోగించుకోవాలంటే విద్యాసాగర్ రావు అనుభవం అవసరమని తెలిపారు. మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్ ఉన్నారు.. తుమ్మిడి హెట్టి వద్ద భూసేకరణ కోసం విద్యాసాగర్ రావు అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### కమిట్మెంట్‌తో పని చేశారు: గవర్నర్ బండారు దత్తాత్రేయ

ఎలాంటి అమరికలు లేకుండా సీఎం రేవంత్ రెడ్డి విద్యాసాగర్ రావు పుస్తక ఆవిష్కరణకు రావడం మంచి పరిణామమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. విద్యాసాగర్ రావు కుటుంబంలో ఎక్కువమంది వామపక్ష భావాలతో ఉన్నవారేనని అన్నారు. పేదల పట్ల, దళితుల పట్ల విద్యా సాగర్ రావు కమిట్మెంట్‌తో పని చేశారని కొనియాడారు. తాను సంఘటనా మంత్రిగా కరీంనగర్ వెళ్తే విద్యాసాగర్ రావు కారులో తీసుకువెళ్లారని గుర్తుచేసుకున్నారు. విద్యా సాగర్ రావు, తనకు ఎప్పుడు భేదాభిప్రాయాలు రాలేదన్నారు. 1999 నుంచి బీజేపీ దశ మారిందని చెప్పారు. గోదావరి జలాలు తెలంగాణకు రావాలని విద్యా సాగర్ రావు పరితపించారని అన్నారు.జల్, జంగల్, జమీన్ అనే కార్యక్రమాన్ని విద్యా సాగర్ రావు చేపట్టారని గుర్తుచేసుకున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ సామాన్య కార్యకర్త...ఆవేశ పరుడే కానీ చాలా తెలివైన వారని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

ప్రస్తుతం వ్యక్తిగత రాజకీయాలు నడుస్తున్నాయి: మంత్రి శ్రీధర్ బాబు

ప్రస్తుత రాజకీయాల్లో వ్యక్తిగత రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సిద్ధాంతాలు వేరైనా తాము వ్యక్తిగత రాజకీయాలు చేయమని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా నుంచి పీవీ నరసింహారావు ప్రధాన మంత్రిగా పని చేశారని గుర్తుచేశారు. విద్యాసాగర్ రావు కేంద్రమంత్రిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు పేరు తీసుకువచ్చారని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం విద్యాసాగర్ రావు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. రాంగిరి ఖిల్లాకు తాను అడగ్గానే రూ.10 లక్షలు ఇచ్చారని చెప్పారు. మా నాన్న శ్రీపాదరావుకు.. విద్యాసాగర్ రావు అత్యంత సన్నిహితులని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ వాదిగా ఉద్యమంలో విద్యాసాగర్ రావు తనవంతు పాత్ర పోషించారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఒక్కరో ఇద్దరో ముగ్గురితోనో రాలేదని... విద్యాసాగర్ రావు లాంటి చాలా మంది నేతల కృషి చేస్తేనే రాష్ట్రం వచ్చిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

కాగా.. ఈ వేదికపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం అంటే సీహెచ్ విద్యాసాగరరావు గుర్తుకువస్తారని బండి సంజయ్ అన్నారు.





# పిల్లలతోబావిలో దూకిన తల్లి

## ఇద్దరు పిల్లలు మృతి, తిరుపతిలో విషాదం..

తిరుపతి, నినాదం: ఏపీలోని తిరుపతి జిల్లాలో విషాదం నెలకొంది. నగరి సాల్వపట్టెడలో ఓ మహిళ , ఇద్దరు పిల్లలతో కలిసి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆదివారం ఉదయం ఇంటి సమీపంలో దేవి అనే మహిళ తన పదేళ్ల కూతురు ఐశ్వర్య, మూడేళ్ల అక్షరతో కలిసి బావిలో దూకింది. స్థానికులు తల్లి దేవిని కాపాడగా ఇద్దరు పిల్లలకు ఊపిరాడక మృత్యువాత పడ్డారు. గాయపడ్డ దేవిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చిన్నారుల మృతదేహాలను బయటకు తీయించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. అయితే ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెట్టి

# శాంతి భద్రతలు కాపాడాలి



యాదద్రిలో దాడులు చేస్తున్న వారిని పోలీసులే ప్రోత్సహిస్తున్న ట్లు కనిపిస్తుందన్నారు. హోం మంత్రి పదవిని సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారని.. మరి అలాంటి వేళ.. ఇలా హింసాత్మక ఘటనలను ప్రోత్సహిస్తే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయా? అని సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నివాసాలతోపాటు బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలపై కాంగ్రెస్ గుండాలు దాడులు చేశారని ఈ సందర్భంగా హరీష్ రావు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం.. ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని అభిప్రాయపడ్డారు. రాగద్వేషాలకు అతీతంగా పాలిస్తానని ప్రమాణం చేసి.. అందుకు విరుద్ధంగా పాలన సాగిస్తున్నారంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై హరీష్ రావు ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు.

ఇక కాంగ్రెస్ పార్టీ గుండాలు బరితెగించి దాడులు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే రాజకీయ ప్రయోజనాలే రేవంత్ రెడ్డికి ముఖ్యమయ్యాయన్నారు. రాష్ట్రం రావణకాష్ఠంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఓపికను బలహీనంగా తీసుకోవద్దంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదంటూ సీఎం రేవంత్‌కి హితవు పలికారు. ప్రజాస్వామ్య సూత్రాలను విస్మరించి.. విపక్ష నేతల అరెస్టు కోసమే పోలీసుల్ని వినియోగిస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి చర్యలను ఆయన తప్పు పట్టారు. రైతులను ఈ ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. అలాంటి ఈ ప్రభుత్వం సిగ్గు లేకుండా రైతులను సంక్రాంతి సంబరాలు చేసుకోమంటున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాలకు వస్తే రైతులు నిలదీస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకుందా? అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా హరీష్‌రావు సవాల్ విసిరారు. ఏటా ఎకరానికి రూ. 9 వేలు చొప్పున ఈ రైతులను ప్రభుత్వం మంచుతోందని గుర్తు చేశారు. వానాకాలం గుండు సున్నా.. యాసంగికి తట్టి వేస్తున్నారన్నారు. ఊళ్లలోకి వస్తే.. ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాల్సిందేనంటూ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ఈ సందర్భంగా ప్రజలకు హరీష్ రావు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. ఏడాదికి మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్న ఇదే రేవంత్ రెడ్డి.. ప్రస్తుతం ఒక్క పంటకు కూడా సరిగ్గా ఈ పథకాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. అలాగే కౌలు రైతులకు సైతం ఇవ్వడం లేదని.. కానీ ఎన్నికలకు ముందు నోరు పెంచి మరి అరిచారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన మండిపడ్డారు. రూ.15 వేలు ఇస్తానని రూ.9 వేలు ఎగ్గొట్టి... కేవలం రూ.6 వేలు మాత్రమే వారికి ఇస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే.. కేవలం పది లక్షల మందికి మాత్రమే ఉపాధి అంటున్నారని విమర్శించారు. ఉపాధిలో 90 లక్షల మందికి ఎగ్గొట్టే ప్రయత్నాన్ని ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఒక ఎకరం భూమి ఉన్న వారిని సైతం రైతులుగా గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. భూమి ఉన్నోళ్లకు నష్టం.. భూమి లేనోళ్ళకు లాభం కలిగించేలా ఈ సర్కారు చర్యలు ఉన్నాయని ఆయన వ్యంగ్యగా అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మట్టి పనికి వెళ్లే వారికి నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపాదనలు చేసేటప్పుడు కనీస సోయి కూడా లేకుండా పోయిందన్నారు. మెడ మీద తలకాయ ఉన్నోళ్ళు ఇట్లా చేస్తారా..? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. మట్టి పనికి పాయెటోల్లంతా కూలీలే.. వారందరికీ వ్యవసాయ కూలీగా గుర్తించి.. వారికి సైతం రైతు భరోసా ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్ రావు డిమాండ్ చేశారు. నాడు ఎన్నికల ప్రచారంలో కనబడ్డ దేవుళ్లందరి మీద ఒట్టు పెట్టి రైతు రుణ మాఫీ అన్నారని.. ఏడాది గడిచినా ఇంత వరకు రైతు రుణ మాఫీ మాత్రం చేయలేదన్నారు. బుకాయింపులు మాని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చెయ్యాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. గుండాలతో కొట్టించుడో.. చిల్లరగాళ్లతో తిట్టించుడు మానండంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన హితవు పలికారు. అడుగడుగునా దగా.. రైతుల్ని సైతం నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు కూడా తప్పుతోన్నారంటూ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. పది పంటలకు బీమా అని చెప్పి ఒక్క పంటకే ఇచ్చారని ఎద్దేవా చేశారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా రైతులు తిడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను కూడా ఘటనా స్థలి నుంచి స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నట్టు వివరించారు. ఈ ఏడాది ఇంతవరకూ 12 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జనవరి 6న నారాయణపూర్, దంతేవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో ఐదుగురు నక్సల్స్, జనవరి 9న సుక్మా జిల్లాలో ముగ్గురు నక్సల్స్ హతమయ్యారు. జనవరి 3న రాయపూర్ డివిజన్‌లోని గరియబండ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక నక్సలైట్ హతమయ్యాడు. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో 219 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

## వైసీపీ కంటే మేమే బెస్ట్



ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో లక్షల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులుగా వస్తున్నాయి. ఇటీవల విశాఖపట్నం వేదికగా రూ.2.08 లక్షల కోట్ల పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మరోవైపు అమరావతి నిర్మాణానికి సంబంధించిన వివిధ పనులకు సైతం చంద్రబాబు సర్కార్ టెండర్లు ఆహ్వానించింది. ఇక పోలవరం ప్రాజెక్టు పనులు సైతం ఊపందుకున్నాయి. కేవలం ఆరు నెలల్లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలతో వైసీపీ ఐదేళ్ల పాలనకు మించి అభివృద్ధి చేసి చూపించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ ఐదేళ్ల పాలనతో పోలుస్తూ తాము చేసిన పనుల వివరాలను తెలుపుతూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో గౌరవనీయులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కొన్ని మైలురాళ్లు సాధించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఏపీ పంచాయతీ రాజ్ శాఖ కింద వైసీపీ ఐదేళ్ల పాలనలో 1800 కి.మీ. మేర సీసీ రోడ్లు నిర్మిస్తే ఎన్డీయే అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే 3,750 కి.మీ. సీసీ రోడ్లు వేసినట్లు పవన్ కల్యాణ్ చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మినీ గోకులాలు కేవలం 268 ఏర్పాటు చేస్తే, తాజాగా ఆరు నెలల్లోనే 22,500 నిర్మించినట్లు వెల్లడించారు. పీవీటీజీ ఆవాసాల కోసం వైసీపీ రూ.91 కోట్లు ఖర్చు చేస్తే, తాము కేవలం ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేసినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.



## మంత్రుల ఎదుటే కొట్టుకున్న ఎమ్మెల్యేలు..

మంత్రుల ఎదుటే కొట్టుకున్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు కౌశిక్ రెడ్డిని కలెక్టరేట్ నుంచి బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. వివాదం నేపథ్యంలో అక్కడంతా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కాగా, బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీకి సపోర్టుకు మాట్లాడడం ఏంటని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు కౌశిక్ రెడ్డి ఎక్కడుంటే అక్కడ వివాదాలు ఉంటాయని కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని మంత్రి ఉత్తమ్ తీవ్రంగా ఖండించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను అడ్డుకుని దాడి చేయడంపై కరెక్ట్ కాదంటూ మండిపడ్డారు.

## ట్రంప్ ప్రమాణస్వీకారానికి జైశంకర్

ట్రంప్-వాన్సె ఇనాగరల్ కమిటీ ఆహ్వానం మేరకు 47వ దేశాధ్యక్షుడుగా డొనాల్డ్ ఎస్.ట్రంప్ ప్రమాణస్వీకారానికి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్ తరఫున హాజరవుతున్నారని ఎంఈఏ తెలిపింది. అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నిక కావడం ఇది రెండోసారి. ఆ దేశ 45వ అధ్యక్షుడిగా 2017 జనవరి నుంచి 2021 జనవరి వరకూ ఆయన తొలిసారి పగ్గాలు చేపట్టారు. గత నవంబర్‌లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్‌పై రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్ విజయం సాధించారు. అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదకగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రపంచ దేశాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. కాగా, దీనికి ముందు గత డిసెంబర్ 24 నుంచి 29 వరకూ జైశంకర్ అమెరికాలో అధికార పర్యటన జరిపారు. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా ట్రంప్ నామినీ మైఖేల్ వాల్ట్స్‌ను కలుసుకున్నారు. ట్రంప్ కొత్త అడ్మినిస్ట్రేషన్, భారత ప్రభుత్వం మధ్య జరిగిన తొలి అత్యున్నత స్థాయి సమావేశం ఇది. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ అంశాలతో సహా పలు అంశాలపై జైశంకర్, వాల్ట్స్ ఈ సమావేశంలో చర్చించారు.

## ఐపీఎల్ షెడ్యూల్‌లో మార్పులు..

ఐపీఎల్ కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఇటీవల ముంబై ప్రధాన కార్యాలయంలో బీసీసీఐ సమావేశం జరిగింది. ఇందులో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇప్పుడు తదుపరి సమావేశం జనవరి 18 లేదా 19న నిర్వహించవచ్చు. ఇందులో ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి టీమిండియా జట్టును ఖరారు చేయనున్నారు. దీంతో పాటు ఐపీఎల్‌కు సంబంధించి కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం IPL 2025 తేదీని మార్చి 23కి మార్చారు. దీంతో ఈ టోర్నీ ఇప్పుడు కాస్త ఆలస్యంగా ప్రారంభం కానుంది.

## 16 మందిని బలిగొన్న కాలిఫోర్నియా కార్చిచ్చు..

**అమెరికా చరిత్రలో దారుణ విపత్తు అన్న ట్రంప్**

దక్షిణ కాలిఫోర్నియా కార్చిచ్చుపై అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అమెరికా చరిత్రలో చోటుచేసుకున్న అత్యంత దారుణమైన విపత్తుల్లో ఈ కాలిఫోర్నియా కార్చిచ్చు ఒకటని అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన ఒక పోస్టు పెట్టారు. 'లాస్ ఏంజిల్స్‌లో కార్చిచ్చు ఇంకా రగులుతూనే ఉంది. వాటిని ఎలా అదుపు చేయాలో రెస్క్యూ టీమ్స్‌కు అంతుబట్టడం లేదు. ఇప్పటికే పలు ఇళ్లు కాలిపోయాయి. ఇంకా చాలా ఇళ్లు కాలిపోయే ప్రమాదం ఉంది. ఆ ప్రదేశం అంతా మరుభూమిలా మారింది. దేశ చరిత్రలో ఇదే అత్యంత దారుణమైన విపత్తు. వాళ్లు మంటలను అదుపు చేయలేకపోతున్నారు.

# పెరిగిన ధరలతో మసకబారుతున్నా కాంతులు

- సంక్రాంతికి పండుగకు ధరల మంటలు
- కాగుతున్న నూనెలు..
- అరిసెలకు రేషన్‌బియ్యం కరువు
- సంక్రాంతి సైతం సాధారణ పండుగగా మారుతున్న వైనం...
- రియల్ వ్యాపారంతో భోగి పండ్లు బహుదూరం



కోదాడ, జనవరి 12 (నినాదం న్యూస్): చిన్నారులకు భోగి పళ్ళు పోసి పెద్దవాళ్లు మురిసిపోతారు... సూర్యుడు సంక్రాంతి రోజున మకర రాశిలోకి ప్రవేశించింది మొదలు ఉత్తరాయణ పుణ్యకాలం మొదలవుతుంది. నెల రోజులపాటు కొనసాగిన ధనుర్మాస ముగింపును గుర్తు చేస్తూ మకర సంక్రాంతి పండుగ వస్తుంది. రైతులు చెమటోడ్చి పండించిన పంటలు చేతికొచ్చే సమయం సంక్రాంతి కాబట్టి ఇది రైతులందరికీ విశేషమైన పండుగ. పండుగ సందర్భంగా హరిదాసుల కీర్తనలు, బసవన్నల ఆటలు, జంగమ దేవరల విన్యాసాలు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడికి ప్రతీకగా కనిపిస్తాయి. సంక్రాంతి పండుగకు ఇంటికి వచ్చే వారిని ఆదరించి సాధ్యమైనంత దానధర్మాలు చేసిన వారికి సంక్రాంతి పండుగ విశేషమైన ఫలితాలను ఇస్తుందని చెబుతారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పంట చేతికి వచ్చిన రైతులు సంతోషంగా కొత్త ధాన్యంతో పొంగలి చేసి, సూర్యభగవానుడికి నివేదించి, వివిధ రకాల పిండివంటలు తయారు చేసి, బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఇది ఆనవాయితీ, మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ, కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు బోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో మాంసప్రియులకు మంచి కూరలతో, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది.

**తగ్గుతున్న పిండివంటల ఘుమఘుమలు..**

సంక్రాంతి వచ్చిందంటే చాలు.. పిండి వంటలు గుర్తుకు వస్తాయి. సంక్రాంతికి ప్రతీ ఇంట్లో పిండి వంటలు ఉండాల్సిందే. పండగ కోసంవారం రోజుల నుంచే పిండి వంటలు తయారు చేస్తుంటారు. ఆరిసెలు, అప్పాలు, బొబ్బట్లు, జంతికలు, సకినాలు, నువ్వుల ఉండలు ఇలా ప్రాంతాలను బట్టి రకరకాల పిండి వంటలు తయారుచేస్తూ ఉంటారు. ఈ ఒక్కొక్క పిండి వంటకు ఒక్కొక్క రుచి ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుంది. కానీ ప్రస్తుతం పెరుగుతున్న ధరలతో ఇంట్లో వంటకాలు చేసుకోవడం కంటే బయట మార్కెట్లో స్వగృహ ఫుడ్స్ లో కొనుక్కోవడం మేలు అని భోజన ప్రియులు ముగ్గు చూపుతున్నారు.

**కాగుతున్న నూనెలు.. అరిసెలకు రేషన్ బియ్యం కరువు**

సంక్రాంతి పండగ అనగానే ముందుగా గుర్తుకొచ్చేవి అరిసెలు, అరిసెలు లేని సంక్రాంతిని ఊహించుకోవడం కష్టం అంటే దాని ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. బెల్లంతో చేసిన అరిసెలు ఆరోగ్యానికి శ్రేష్టం. వీటి తయారీలో కొత్త బియ్యపు పిండి, నూనె, బెల్లం, నువ్వులు వాడు తారు. రోజురోజుకు నూనెల ధరలు పెరిగిపోవడంతో రకరకాల పేర్లతో కొత్త కొత్త బ్రాండ్లతో 150 నుంచి మొదలుకొని 210 వరకు నూనెల ధరలు పలుకుతున్నాయి. రేషన్ షాపుల్లో సరఫరా అవుతున్న బియ్యంతో అరిసెలు తయారీలో ఎక్కువగా ఇష్టపడతారు. ప్రభుత్వం నిర్లక్ష్యం, రేషన్ షాపులకు గ్రహణంగా మారింది. హమాలీల సమ్మెతో ఇప్పటివరకు సగం షాపులకు రేషన్ బియ్యం సరఫరా కాలేదు.సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. పెరిగిన ధరలతో ప్రజలు ఇప్పటికే సతమతమవుతున్నారు. ధరల పెరుగుదల పండుగమీద ప్రభావం చూపనుంది.

**ఏటేటా పెరుగుతున్న ధరలు...**

ఏటేటా ధరలు మండుతున్నాయి. సంక్రాంతి పండుగ సమయంలో ఈ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. 2024లో పామాయిల్ కేజీ .90 రూపాయల ఉండగా ప్రస్తుతం 150 రూపాయలకు పెరిగింది. పల్లి నూనె 2024లో కేజీ 110 రూపాయలు ఉండగా ప్రస్తుతం 140 రూపాయలకు పెరిగింది. బెల్లం 2024 లో 55 రూపాయలు ఉండగా ప్రస్తుతం 60 రూపాయలకు చేరింది.. ఇలా ప్రతి వస్తువుపై 20 నుండి 30 శాతం అదనంగా రేట్లు పెరిగాయి.

**రియల్ వ్యాపారంతో భోగి పండ్లు బహుదూరం**

పట్టణాలు గ్రామాలు అని తేడా లేకుండా వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో వ్యాపారం చేస్తున్నారు.. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ భూముల్లో ఎక్కడపడితే అక్కడ. రేగి పండ్ల చెట్లు ఉండడం సర్వసాధనం. సంక్రాంతి పండుగ అంటే భోగి పండ్లతో, ఇంటి ముందు ముగ్గులు వేయడం అందులో కూడా రేగి పండ్లతో గొబ్బమ్మలు పెట్టడం సంప్రదాయం. చిన్నారులకు భోగి పళ్ళు పోసి పెద్దవాళ్లు మురిసిపోతారు. ఇలా ప్రాధాన్యత ఉన్న భోగి పండ్లు చెట్లు. కొండలు, గుట్టలో మాత్రమే కనిపిస్తున్నాయి. పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో సైతం కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రియల్ వ్యాపారంతో భోగి పండ్లు బహుదూరంగా ఎక్కడ కనిపించని పరిస్థితి. కోదాడ పట్టణంలో ఈ రేగుపండ్లు కేజీ 300 నుండి 350 రూపాయలకు విక్రయిస్తున్నారు అంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు...

**పెరిగిన ధరలతో... రైతులకు మసకబారుతున్నా కాంతులు**

రైతులు చెమటోడ్చి పండించిన పంటలు చేతికొచ్చే సమయం సంక్రాంతి కాబట్టి ఇది రైతులందరికీ విశేషమైన పండుగ సాగు కోసం పెట్టుబడికి అప్పులు తెచ్చి. పెరుగుతున్న ధరలతో అతలాకుతలం అవుతున్న రైతులకు సంక్రాంతి కాంతులు అంతంత మాత్రాన మిగులుతున్నాయి. పంట ఇంటికి వచ్చింది సంబరాలు చేసుకుందాం అనే పరిస్థితి నేడు లేదు. అన్ని పండుగలాగా మాదిరిగా సంక్రాంతి సైతం సాధారణ పండుగగా మారిపోతుంది. విత్తనాలు ఎరువులు, పెరిగిన వ్యవసాయ ఖర్చులతో సంక్రాంతి కాస్త రైతులకు మసకబారుతుంది అని రైతులు వాపోతున్నారు.

## ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



వైరా, జనవరి 12 (నినాదం న్యూస్): వైరా నియోజకవర్గ కేంద్రంలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ వయనాడ్ ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా పుట్టిన రోజు సందర్భంగా వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరై కేట్ కట్ చేసి ప్రియాంక గాంధీ వాద్రాకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైరా శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఏఐసిసి జనరల్ సెక్రటరీగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి అండగా భారత్ జోడోయాత్ర భారత్ ఇంకా దేశంలో జరిగిన అనేక అక్రమాలను వెలుగు తీసే దాంట్లో అన్నకు తోడుండి ఈనాడు పార్లమెంట్ సభ్యురాలుగా పార్లమెంట్లో ప్రజల పక్షాన తన గొంతును వినిపిస్తున్నారు గొప్ప రాజకీయ కుటుంబంలో జన్మించిన శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా వారి నాయకత్వం పటిమను కొనియాడారు ఈ కార్యక్రమంలో పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు కట్ల రంగారావు కట్ల సంతోష్ కాంగ్రెస్ పార్టీ వైరా మండల సేవ దల్ అధ్యక్షులు గోండేలా రవికుమార్ సూరంపల్లి రామారావు పమ్మి అశోక్ కలవ సుజాత అభిమాన సంఘం నాయకులు గ్రంధి ప్రవీణ్ తాటికొండ రాము మైలవరపు శ్రీను మిట్టపల్లి రాఘవరావు మెట్టపల్లి శ్రీనివాసరావు మిట్టపల్లి నాగి అనుమోలు భాస్కర్ రావు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెద్ధగుట్ట దర్గాలో చాదర్ సమర్పించిన ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో గల పెద్దగుట్ట లోని హజ్రత్ సయ్యద్ షాదుల్లా హుస్సేనీ బాబా దర్గాలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం చాదర్ ను సమర్పించారు. బడా పహడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు శనివారం ప్రారంభం కాగా ఆదివారం ఎమ్మెల్సీ కవిత దర్గాను దర్శించుకున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా బాన్సువాడ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముందు బడా పహడ్ దర్గాను కాలినడకన సంధర్శించిన కవిత అక్కడ చాదర్ ను సమర్పించారు. కవిత వెంట బోదన్ నియోజకవర్గ ఇంచార్జీ అయోషా, మాజీ టిఎస్ పిఎస్సీ మెంబర్ సుమిత్రా నంధ్ తదితరులు పాల్గొన్నారు.


## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ త్వరగా అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ కళ మండలి అధ్యక్షుడు అశోక్



కొడంగల్, జనవరి 12 (నినాదం న్యూస్) :
తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయాలనే డిమాండ్ తో ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఇప్పటికే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ప్రకటించిన విషయాన్ని జాతీయ కళామండలి అధ్యక్షుడు ఎన్ వై అశోక్ మాదిగ అన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రచార రథాన్ని కళ మండలి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన మాదిగలను చైతన్యం చేస్తున్నామన్నారు. ఈ ప్రచారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో నిన్న సాయంత్రం ప్రారంభమయ్యిందని కొడంగల్ మండలం రుద్రారం అన్నారం చిట్లపల్లి గ్రామాల మీదుగా చిన్న నందిగామ గ్రామానికి చేరుకున్నట్లు ఆయన తెలిపారు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఫిబ్రవరి 7న ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సంకణ డప్పును వేసుకొని హైదారాబాద్ పయణమవ్వలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగితేనే మాదిగ మరియు ఉప కులాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు ఈ యాత్రలో ఎం ఎస్ పి జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ, ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి. ఆనంద్ మాదిగ, ఎం ఎస్ పి. మేడ్చల్ జిల్లా రామచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్ మాదిగ, కళాకారుడు రామచందర్, స్వామి మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, జిల్లా కార్యదర్శి అర్ అంజి మాదిగ, జిల్లా ఉప అధ్యక్షుడు మల్కప్ప మాదిగ, సీనియర్ నాయకులు దస్తప్పా మాదిగ, సుభాష్ మాదిగ, మహేందర్ మాదిగ, మధు మాదిగ, కొడంగల్ మండలం అధ్యక్షుడు అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తి అవార్డు అందుకున్న నర్ల సురేష్



అల్వాల్, జనవరి 12(నినాదం న్యూస్): భారతీయ యువతను అద్భుతంగా ప్రభావితం చేసిన స్వామి వివేకానందుని బోధనలు, భావాలు ముందుతరానికి అందించాలని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పేర్కొన్నారు. మహేష్ చంద్ర చారిటబుల్ ట్రస్టు మరియు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ లోని కళా వెంకట దీక్షితులు కళావేదిక నందు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సమాజ హితం కోరే హైదరాబాద్ కు చెందిన బి.ఆర్.ఎస్. నాయకులు, సమాజ సేవకులు నర్ల సురేష్ ను " స్వామి వివేకానంద స్ఫూర్తి అవార్డు" శాలువా, మొమెంటో, మాల, ప్రశాంసాపత్రం, మెడల్ తో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో సినీ దర్శకులు డాక్టర్ నిట్టల గోపాల కృష్ణ, రిటైర్డ్ డిప్యూటి రిజిస్ట్రార్ ఎస్. వేణుగోపాల శర్మ, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కన్సల్టెంట్ వి.వి.మహేశ్వర రావు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ఆశయాలను కొనసాగిస్తాం



నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్) : స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్అ న్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గాజుల్ పేట్ లోని వివేకానంద విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం నాయకులు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ మాట్లాడుతూ యువతకు స్వామి వివేకానంద సూక్తులు ఎంతో అవసరమని, వారు చూపెట్టిన మార్గంలో నడిస్తే యువత విజయాలు సాధిస్తారన్నారు. ప్రభుత్వాలు యువతకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు. కరిపే రవింధర్,తోట రాజశేఖర్,కోడూరు స్వామి,విజయ్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కన్న ఊరు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి సామాగ్రి పంపిణీ



నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్) : నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కన్న ఊరు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి లక్షల విలువచేసే పుస్తకాలు, కుర్చీలు, రైటింగ్ ప్యాడ్లు, ఫ్రీజ్జులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి సమక్షంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో పలువురు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 2009 బ్యాచ్ కు చెందిన వారందరూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారిని, వారికి స్ఫూర్తినిచ్చే విధంగా పలు సలహాలు సూచనలు ఇచ్చి పోటీ పరిక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఆదివారం పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు కన్న ఊరు వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 2009 బ్యాచ్ కి సంబంధించిన వారందరూ స్ఫూర్తినిచ్చే పలు అంశాలను వారికి తెలిపారు. లైబ్రరీ ప్రత్యేకతను పుస్తకాల ప్రాముఖ్యత ను , తల్లిదండ్రుల కష్టాల ముందు ఉద్యోగాల కొసం పోటి పరిక్ష లకు పడే కష్టం పెద్ద రిస్కెమి కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో 2009 బ్యాచ్ ఎస్సైలు ప్రసాద్, జగడం నరేష్, వేణు తదితరులున్నారు.

## యువతకు స్వామి వివేకానంద మాటలు ఎంతో స్ఫూర్తిదాయకం





- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ 127 డివిజన్ గాంధీనగర్ నందు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రక్తదాన, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని" కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ తో కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి అని, వారి సూచించిన మార్గంలో పయనిస్తూ యువత బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. అనంతరం గాంధీనగర్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు జల్దా రాఘవులు ను ఎమ్మెల్యే వారి నివాసంలో కలిసిన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు బాలు నేత, మాధవ రెడ్డి, ఆనంద్, సందీప్, సాయి, శ్రీకాంత్, రామచందర్, సతీష్ గట్టోజి, ఎర్వ సాయి కిరణ్ (బంటి), యాదవ రెడ్డి, గౌసుద్దిన్, స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, సెక్రటరీ ఎల్లయ్య, అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, వెంకట సాయి, వెంకటరమణ, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి





- వంద శాతం గర్భిణుల నమోదు చేయాలి
- ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్)
మెదక్ పట్టణంలోమాతా శిశు సంరక్షణ కేంద్రం, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా పరిశీలించి, వైద్యశాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఆదివారం. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ మెదక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం ను ఆకస్మికంగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికలు, మందుల స్టాక్ రిజిస్టర్ , ఓపి రిజిస్టర్ ను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని సబ్ సెంటర్ , పీహెచ్ సీ , జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రి ల వైద్య అధికారులతో, , ఆశ లతో , గర్భిణీ నమోదు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు.వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి రావాలన్నారు. దీర్ఘాకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేల చూడాలన్నారు. అంగన్వాడీ,ప్రభుత్వ పాఠశాలలో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను టీం క్షుణ్ణంగా పరిశీలించి... వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని....ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్‌లు జరుగుతున్నాయని... దీని మీద వైద్య శాఖ అధికారులు ద్రుష్టి పెట్టాలన్నారు.ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్ , సిబ్బంది కి ప్రసూతి సేవలపై ఆర్గనైజేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు.సబ్ సెంటర్ , పీహెచ్ లా వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు.ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగింటి లోగిళ్ల సంక్రాంతి

- దిశ మారిన సూర్యుడు... ముగిసిన ధనుర్మాసం
- ఉత్తరాయణ పుణ్యకాలం ఆరంభం
- ఇంటింటా ముత్యాల ముగ్గులు, బొమ్మల కొలువులు
- 13న భోగి, 14న సంక్రాంతి, 15న కనుమ
- మూడు రోజుల పాటు ఇంటింటా వేడుకలు



**తెలుగు లోగిళ్ల తొలి పండుగ సంక్రాంతి..**

**ధనుర్మాసారంభంతో నెల రోజులు మూమూలుగానే సంక్రాంతి వాతావరణం చలిచలిగా తెలుగునాట ప్రారంభమవుతుంది. ఆ నెల రోజులు తెలుగు పల్లెలు ఎంతో అందంగా, ఆహ్లాదకరంగా అలరారుతాయి. బుడబుక్కలవాళ్లు, పగటివేషాధారులు, రకరకాల జానపద వినోద కళాకారులు తయారవుతారు. ఈ పండుగకు దాదాపు నెలరోజుల ముందునుంచే - ప్రతీ రోజు తమ ఇళ్ళ ముంగిళ్ళను రంగవల్లులు, గొబ్బెమ్మ లతో అలంకరిస్తారు. ముగ్గులు వేయటానికి ప్రత్యేకంగా బియ్యపు పిండిని వాడతారు. కళ్లం నుంచి బండ్ల మీద ధాన్యం బస్తాలు వస్తూ ఉంటాయి. భోగినాడు భోగిమంట విధిగా వేయవలసిందే. ఆ సాయంత్రం పేరంటంలో పిల్లలకు భోగిపళ్లు తప్పవు. ఈ పెద్ద పండుగకు కొత్త అల్లుడు తప్పనిసరిగా అత్తవారింటికి వస్తాడు. మరదళ్ల ఎకసెక్కాలకు ఉడుక్కుంటాడు. కోడి పందాలు, ఎడ్ల బళ్ళ పందాలు జరుగుతాయి. ఇవన్నీ సంక్రాంతి పండుగకు శోభ చేకూర్చే సర్వసామాన్య విషయాలు.**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

సూర్యుడు మకరరాశిలో ప్రవేశించేటప్పుడు చేసుకునే పండుగ సంక్రాంతి. మకర సంక్రమణం నుండి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం అవుతుంది. సూర్యుడు మేషాది ద్వాదశ రాశులందు క్రమంగా పూర్వరాశి నుంచి ఉత్తరరాశిలోకి ప్రవేశించడమే సంక్రాంతి. అందుచేత సంవత్సరానికి పన్నెండు సంక్రాంతులు వస్తుంటాయి. అయినా పుష్యమాసం హేమంత ఋతువులో శీతగాలులు వీస్తూ మంచు కురిసే కాలంలో సూర్యుడు మకరరాశిలోకి మారగానే వచ్చే మకర సంక్రాంతికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ రోజు సూర్యుడు ఉత్తరాయణ పథంలో అడుగు పెడతాడు. ఈరోజు నుంచి స్వర్గద్వారాలు తెరచి ఉంటాయని పురాణాలు పేర్కొంటున్నాయి. కాలానుకూలంగా సాంప్రదాయంగా ప్రాముఖ్యత హార్వెస్ట్ ఫెస్టివల్, శీతాకాలం అయనాంతం వేడుక జరుపుకొనే రోజు. సూర్యుడు మకర రేఖ నుండి దూరంగా ఉన్నప్పుడు రోజు దాని గతి ప్రారంభమవుతుంది...కొన్ని ప్రాంతాలలో మూడు రోజులు ( భోగి, మకర సంక్రమణం, కనుమ) కొన్ని ప్రాంతాలలో నాలుగు రోజులు (నాలుగో రోజు ముక్కనుమ ) జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అందుకే దీన్ని పెద్ద పండుగ అని అంటారు. ముఖ్యంగా పంట చేతికొచ్చిన ఆనందంలో రైతులు ఈ పండుగ జరుపుకుంటారు. ఈ క్రమంలో రైతుల పండుగగా కూడా దీన్ని అభివర్ణిస్తారు.

### ప్రత్యేకంగా భోగి మంటలు

భోగి పండుగ రోజున తెల్లవారక ముందే అందరూ లేచి భోగి మంటలు వెలిగిస్తారు. దీనిని సంవత్సరంలో ఆ కాలంలో ఉండే చలి పారద్రోలటానికే కాక ఇంకో సందర్భంగా కూడా జరుపుకుంటారు. ఇంట్లో ఉండే పాత చీపుర్లూ, తట్టలూ, విరిగిపోయిన బల్లలూ వగైరాలను వదిలేసి, కొత్తవాటితో నిత్య నూతన జీవితం ఆరంబించటానికి గుర్తుగా ఈ రోజున భోగి మంటలు వెలిగిస్తారు. సాయంత్రం పూట చాలా ఇళ్ళలో స్త్రీలు, చిన్న పిల్లలు బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు. దీనిలో పిల్లలు తమ దగ్గర ఉన్న వివిధ రకాల ఆటవస్తువులను ప్రదర్శనగా ఉంచి ఆనందిస్తారు. ఇంకొంత మంది భోగి పళ్ళ పేరంటం ఏర్పాటు చేస్తారు. ఇక్కడ పేరంటాళ్ళు బంధువులు సమావేశమై, రేగిపళ్ళు, శనగలు, పూలు, చెరుకుగడలు, కొన్ని నాణాలను కొత్త బట్టలు వేసుకున్న పిల్లలపై ఆశీర్వాద సూచకంగా కుమ్మరించి దిష్టి తొలగిస్తారు. ఈ పేరంటానికి వచ్చినవారికి తాంబూలాలతో పాటు పట్టుబట్టలు, పసుపు, కుంకుమలు పెట్టడం ఆనవాయితీ.



### పిండి వంటల సంక్రాంతి..

సంక్రాంతి పండుగ రోజు పాలు పొంగించి, దాంతో మిఠాయిలు తయారు చేస్తారు. దాదాపుగా అందరి ఇళ్ళలో అరిసెలు, బొబ్బట్లు, జంతికలు,చకినాలు, పాలతాలుకలు, సేమియాపాయసం, పరమాన్నం, పులిహోర, గారెలు వంటకాలు చేసి, కొత్తబట్టలు ధరించి ఈ పండుగను ఆస్వాదిస్తారు. పితృదేవతలకు తర్పణాలు వదులుతారు. ఈ మకర సంక్రమణానికి తప్పకుండా పితృ తర్పణాలు ఇస్తారు.

### గంగిరెద్దుల విన్యాసాలు

సంక్రాంతి పండుగ రోజుల్లో గంగిరెద్దులను ఆడించే వాళ్లు అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి చాలా రమణీయంగా ఉంటాయి. ఆ గంగిరెద్దులు మనం ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఊపుతూ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మోకాళ్ళ మీద వంగటం వంటి విద్యలు వాటికి నేర్పిస్తారు. అయ్యగారికి దండం పెట్టు, అమ్మగారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దుల వాళ్ళు సందడి చేస్తారు. కొత్త ధాన్యం వచ్చిన సంతోషంతో ధాన్యం దానం చేస్తారు. హరిలో రంగ హరీ అంటూ నడినెత్తిపై నుంచి నాసిక దాకా తిరుమణి పట్టెలతో, కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమనగా చిందులు త్రొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ కోడిగుడ్డు లాంటి బోడి తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవుతాడు.

### మూడో రోజున కనుమ..

మూడో రోజు కనుమ వ్యవసాయంలో తమకు ఎంతో చేదోడువాదోడు ఉన్నందుకు పశువులకు శుభాకాంక్షలు తెలుపటానికి జరుపుతారు. కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు నిర్వహిస్తారు. అయితే ఆ పందాలను జీవహింసగా భావించి రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అంతే కాదు వనభోజనాలను కూడా ఈరోజే నిర్వహిస్తుంటారు. కనుమ నాడు మినుము తినాలనేది సామెత. దీనికి అనుగుణంగా ఆ రోజున గారెలు, ఆవడలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ మరునాటిని ముక్కనుమ అని అంటారు. దీనికి బొమ్మల పండుగ అని పేరు. దక్షిణ భారతదేశం లోని ప్రజలు ఈ పండుగ మూడు రోజులను శ్రద్ధాసక్తులతో జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో మాత్రం ఈ పండుగ లోని రెండవ రోజయిన మకర సంక్రాంతి లేదా లోరీని మాత్రమే జరుపుకుంటారు.

### ఏది దానం చేసినా శ్రేష్టమే..

ఉత్తరాయణ పుణ్యకాలమైన సంక్రాంతి రోజున చేయు ఏ దానమైన శ్రేష్టమైనదని చెప్పబడింది. ధాన్యం, ఫలాలు, విసనకర్ర, వస్త్రం, కాయగూరలు దుంపలు, నువ్వులు, చెరకు మొదలయినవి దానం చేస్తారు. ఇవి కాక ఈ కాలమందు చేయు గోదానం వలన స్వర్గ వాసం కలుగునని విశ్వసిస్తారు. ఏడాదిలో మిగిలిన రోజుల్లో నల్ల నువ్వులు వాడరు. సంక్రాంతి నాడు మాత్రం నల్లనువ్వులతో మరణించిన పితృదేవతలందరికీ తర్పణములివ్వడం ఎక్కువగా చేస్తుంటారు. దీన్నే పెద్దలకు పెట్టుకోవడం అంటుంటారు. సంక్రాంతి పర్వధినాలలో వారి వారి ఆచార సంప్రదాయాలను అనుసరించి ఈ కార్యక్రమం చేస్తుంటారు. ఈ రోజు బూడిద గుమ్మడి కాయ దానం చేస్తారు.

### నవ గ్రహాలకు సంకేతంగా ముగ్గులు..


రాళ్ళూ రప్పలూ లేకుండా ఒక పద్ధతిలో అలకబడిన నేల, మేఘాలు లేని ఆకాశానికి సంకేతం. ఒక పద్ధతిలో పెట్టబడు చుక్కలు రాత్రి వేళ కనిపించే నక్షత్రాలకు సంకేతం. చుక్కలచుట్టూ తిరుగుతూ చుక్కలను గళ్ళలో ఇమిడ్చే ముగ్గు ఖగోళంలో ఎప్పడికప్పుడు కనిపించే మార్పులకు సంకేతం. ఎంత పెద్దదైనా చిన్నదైనా ముగ్గు మధ్య గడిలో పెట్టే చుక్క సూర్య స్థానానికి సంకేతం. ఇంకొక దృక్పథంలో గీతలు స్థితశక్తికి,చుక్కలు గతిశక్తి సంకేతాలని, ముగ్గులు శ్రీ చక్ర సమర్పనా ప్రతీకలని శక్తి తత్త్వవేత్తలు అంటారు. వివిధ ఆకారాలతో వేయు ముగ్గులు విల్లు ఆకారం పునర్వసు నక్షత్రానికీ, పుష్పం పుష్యమీ నక్షత్రానికీ పాము ఆకారం ఆశ్లేష కూ, మేక, ఎద్దు, పీత, సింహం, ఇలాంటివి మేష, వృషభ, మిధున, కర్కాటక రాసులకూ, తొమ్మిది గడుల ముగ్గు నవగ్రహాలుకూ సంకేతాలుగా చెప్పచ్చు.

### ఆవు పేడతో గొబ్బెమ్మలు..

పెద్ద వయసు స్త్రీలు ముగ్గులు పెడుతుంటే చిన్న వయసు ఆడపిల్లలు ఆవు పేడతో చేసి పెట్టే గొబ్బెమ్మలు కృష్ణుని భక్తురాళ్ళైన గోపికలకు సంకేతం. ఈ ముద్దల తల మీద కనుపించే రంగుల పూలరేకులు, పసుపు కుంకుమలు ఆ గోపికలందరూ భర్తలు జీవించి ఉన్న పునిస్త్రీలకు సంకేతం. ఆ గోపికా స్త్రీల రూపాలకు సంకేతమే గొబ్బెమ్మలు. మధ్య ఉండే పెద్ద గొబ్బెమ్మ గోదాదేవికి సంకేతం. సంక్రాంతి రోజులలో వీటి చుట్టూ తిరుగుతూ పాటలు పడుతూ నృత్యం చేసే బాలికలంతా కృష్ణ భక్తి తమకూ కలగాలని ప్రార్థిస్తుంటారు. దీనిని సందే గొబ్బెమ్మ అంటారు. గొబ్బెమ్మలు పొద్దున పూట ముగ్గులో ఉంచి, గుమ్మడి పూలుతో అలంకారం చేస్తే చాలా అందంగా ఉంటుంది.

# రాజకీయ దురంధరుడు మర్రి చెన్నారెడ్డి

**మర్రి చెన్నారెడ్డి (జనవరి 13, 1919 - డిసెంబర్ 2, 1996) భారత జాతీయ కాంగ్రేసు పార్టీకి చెందిన రాజకీయ నాయకుడు. 1978 నుండి 1980 వరకు, 1989 నుండి 1990 వరకు రెండు పర్యాయాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా (1974-1977), పంజాబ్ గవర్నర్ (1982-1983), గవర్నర్‌గా కూడా పనిచేశారు. ఫిబ్రవరి 1992 నుండి మే 1993 వరకు రాజస్థాన్, 1993 నుండి ఆయన మరణించే వరకు తమిళనాడు గవర్నర్‌గా ఉన్నారు . అతను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు .అతి పిన్న వయస్కుడైన మంత్రులలో ఒకరైన ఘనత కూడా ఆయనకు ఉంది. 30 సంవత్సరాల వయస్సులో ఆంధ్ర ప్రదేశ్ మంత్రి కావడం కూడా విశేషం.**



చెన్నారెడ్డి జనవరి 13, 1919న ప్రస్తుత వికారాబాదు జిల్లా, వికారాబాదు తాలూకాలోని మార్పల్లి మండలం లోని సిరిపురం గ్రామములో శంకరమ్మ, లక్ష్మారెడ్డి దంపతులకు జన్మించారు. హైస్కూలు విద్యార్థిగా వున్న రోజులలో, ఉపన్యాస పోటీలను ఏర్పాటు చేయడం, గ్రంధాల యాలను స్థాపించడం, సేవాకార్య క్రమాలను నిర్వహించి, తోటి విద్యార్థులను ఉత్తేజ పరిచేవారు.

కాలేజీలో చదువుతున్న రోజులలో సాంఘిక సేవా దళాలను ఏర్పాటు చేసి వాటికి నాయకత్వం వహించ డమో, లేదా నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ మహా సభలలో ప్రతినిధిగా పాల్గొనడమో చేస్తూ ఉండేవారు.

చిన్ననాటినుండి వైద్యవృత్తిని చేబట్టాలనే ఆకాంక్ష బలంగా ఉండేది. చివరకు తన 22వ ఏట ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎం.బి.బి.యస్ పట్టా తీసుకొనడం ద్వారా ఆయన ఆశయం సిద్ధించింది. రాష్ట్ర ప్రభుత్వ శాఖలో వైద్యులుగా నియమింపబడ్డారు. ఉద్యోగంలో ప్రవేశించిన రెండు నెలలలోనే ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి హైదరాబాదు లో స్వతంత్రంగా రెండు వైద్యాల యాలను నెలకొల్పి వైద్యం చేయడం ప్రారంభించారు. రెండు సంవత్సరాలకు ఆ రెండు చికిత్సాలయాలను మూసివేసి, తన జీవితాన్ని పూర్తిగా దేశ రాజకీయాలకు అంకితం చేశారు.

గాంధీజీ పిలుపు మేరకు 1935లో ఆంధ్రమహాసభలో పాల్గొన్నారు. అది ఆయన రాజకీయ అరంగేట్రం. కార్యకర్తగా, సమావేశకర్తగా, ఖాదీ ప్రచారకులుగా, గాంధేయులుగా, విద్యార్థి నాయకులుగా, ఆంధ్ర విద్యార్థి కాంగ్రెస్ వ్యవస్థాపకులుగా అనేక స్థాయిల్లో పనిచేసి అనుభవాన్ని సంపాదించారు. 1938లో జైలు శిక్షను అనుభ వించారు. చెన్నారెడ్డి 1941లో ఎం.బి.బి.ఎస్ డిగ్రీ పొందారు. వరంగల్ లోని గాంధీ ఆసుపత్రిలో డాక్టర్ గా పని చేశారు. తర్వాత రోజుల్లో ఆంధ్ర యువజన సమితి, విద్యార్థి కాంగ్రెసును స్థాపించారు. అనేక విద్యార్థి, యువత, విద్యా, అక్షరాస్యత, సాంస్కృతిక సంస్థలలో చురుకుగా పాల్గొనే వారు. ఒక వారపత్రికకు రెండు సంవత్సరాల పాటు సంపాద కత్వము వహించారు. అనేక పత్రికలలో వ్యాసాలు కూడా ప్రచురించారు. చెన్నారెడ్డి అప్పటి హైదరాబాదు రాష్ట్రములోని స్వాతంత్ర్యోద్యమములో పాల్గొన్నారు. 1942లో ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

1946 లో జరిగిన రాష్ట్ర స్టేట్ కాంగ్రెసు మహాసభకు చెన్నారెడ్డి ఆహ్వాన సంఘ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. చివరకు ఈ స్టేట్ కాంగ్రెసు అధ్వర్యాన్నే, హైదరాబాద్ ప్రజలు నిజాం నిరంకుశ పరిపాలనను ఎదుర్కొని పోరాడారు. నిజాం మీద సాగించిన ఈ పోరాటాన్ని అహింసాయుత పద్ధతిని సాగించాలని డాక్టరు చెన్నారెడ్డి అభిమతం. ఆ సందర్భంలో ఆయన ఢిల్లీ వెళ్ళి పండిట్ జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తదితరులను కలుసుకుని వచ్చారు. మహాత్మాగాంధీ. ఆశీస్సులను కూడా పొందారు.

డాక్టరు చెన్నారెడ్డి శక్తి సామర్థ్యా లను గుర్తించిన ఇందిరా గాంధీ, ఆయనను ఉత్తరప్రదేశ్ గవర్నరుగా నియమించగా, 1974 అక్టోబరు 24వ తేదీన పదవీ స్వీకారం చేశారు.1977 అక్టోబరులో గవర్నరు పదవివి రాజీనామా చేసి హైదరాబాదుకు తిరిగి వచ్చారు. దేశ పరిస్థితులను, వివిధ రాజకీయ పక్షాల తీరు తెన్నులను పరిశీలిం చారు. చివరకు కాంగ్రెసు (ఐ) పార్టీని తమ పార్టీ గా నిర్ణయించు కున్నారు. 1978 జనవరి 18 వ తేదీని రాష్ట్రకాంగ్రెసు (ఐ) అధ్యక్ష పదవిని స్వీకరించారు. 1978 ఫిబ్రవరిలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో డాక్టరు చెన్నారెడ్డి కృషి వలన కాంగ్రెస్ (ఐ) పార్టీ 180 స్థానాలు గెలుచు కొన్నది. అత్యధిక సంఖ్యాబలం గల కాంగ్రెస్ (ఐ) పార్టీ తరుపున డాక్టరు చెన్నారెడ్డి గారు 1978 మార్చి 6వ తేదీని ముఖ్యమంత్రి పదవిని అలంక రించారు. డిసెంబర్ 2,1996న చెన్నారెడ్డి మరణించారు. చెన్నారెడ్డి సమాధి హైదరాబాదులో ఇందిరా పార్కు ఆవరణలో ఉంది.

# మహా కుంభమేళతో ప్రయాగ్‌రాజ్‌లో భక్తకోటి ప్రవాహం

(13 జనవరి నుంచి 26 ఫిబ్రవరి వరకు జరగనున్న మహా కుంభ మేళా పుణ్య గడియల్లో..)

### 2018లోనే యూపీ ప్రభుత్వం

అలహాబాదు నగర పేరును 'ప్రయాగ్‌రాజ్'గా నామకరణం చేసింది. 13 జనవరి 2025న ప్రారంభం కానున్న ప్రపంచంలోనే అతి పెద్ద మినీ భారతాన్ని తలపించే 'మహా కుంభమేళా'కు వేదిక కానుంది మన పవిత్ర ప్రయాగ్‌రాజ్. 13 జనవరి నుంచి 26 ఫిబ్రవరి 2025 వరకు నిర్వహించే మహా కుంభమేళా పవిత్ర గంగా, యమున నదులు ప్రయాగ్‌రాజ్ వద్ద మార్మిక సరస్వతితో కలిసి పరమ పవిత్ర త్రివేణి సంగమ పవిత్ర ప్రదేశంలో రానున్న 45 రోజులు కోట్ల మంది భారత హిందూ భక్తకోటి పుణ్య స్నానాలు చేసి పరమానందాన్ని, మోక్షాలను పొందుట జరిగే శుభ వేళలివి. ప్రతి 12 ఏండ్లకు ఒకసారి 'పూర్ణ కుంభ మేళా'గా, ప్రతి 6 ఏండ్లకు 'అర్థ కుంభమేళా'గా పిలుస్తూ భక్తులకు పుణ్య స్నానాలు చేయడానికి అవకాశాలు ఇవ్వబడేవి. పూర్ణ కుంభమేళాను 'మహా కుంబమేళా'గా నేడు పిలుస్తున్నాం. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్ నగర వీధుల గోడలు అందమైన బొమ్మలు, అద్భుతమైన విద్యుత్ దీప కాంతులతో భక్తులను ఆహ్వానించనున్నాయి.

### 40 కోట్ల భక్తుల పుణ్య స్నానాలకు అత్యంత భారీ ఏర్పాట్లు:

త్రివేణి సంగమ ప్రయాగ్‌రాజ్ నదీ తీరాల్లో 12 కిమీ పొడవుల 4,000 ఎకరాల ప్రాంతాన్ని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం అయ్యింది. ఈ పుణ్య ప్రదేశ ప్రాంతాన్ని కలుపుకొని యూపీ ప్రభుత్వం 76వ జిల్లాగా కూడా గుర్తించడం గమనించాలి. ఈ ప్రాంతంలో టెంట్‌లతో సువిశాల విలేజీలను నెలకొల్పారు. సాధారణ రోజుల్లోనే నిత్యం లక్షల మంది భక్తులు స్నానాలు చేసే ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా శుభ వేళల్లో రోజుకు కనీసం 90 లక్షల మంది చొప్పున, కనీసం 40 కోట్ల ప్రజలు పుణ్య స్నానాలకు రానున్నట్లు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అంచనా వేసి, రూ:12,670 కోట్ల బడ్జెట్ కేటాయించి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. 1954లో నిర్వహించిన మహా కుభమేళాలో రద్దీ విపరీతంగా పెరిగి తోపులాటలో వందల మంది భక్తులు అకాల మరణం పొందిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నేడు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. 13,000 రైళ్లు, 250 విమానాలు, 5 లక్షల కార్లకు వంద వరకు పార్కింగ్ ప్లేస్‌లు,50 పోలీస్ స్టేషన్లతో 50,000 మంది పోలీసు బలగాలు, 125 అంబులెన్సులతో పడకల ఆసుపత్రులు, ప్రముఖులతో సాంస్కృతిక కార్యక్రమాలు, 2,000 డ్రోన్లు, 2,300 సిసిటివి కెమెరాలు, 1.45 లక్షల రెస్ట్‌రూమ్స్, లక్షల్లో బస్సు సౌకర్యాలతో 45 రోజుల పాటు జరిగే మహా కుంభమేళకు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా నిర్వహణ ద్వారా అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, అతి పెద్ద నదీ శుద్ధి కార్యక్రమాలు, అతి పెద్ద పారిశుద్ధ్య వ్యవస్థ, అత్యధిక హస్తకళా పేయింటింగ్ ప్రదర్శనలు ప్రపంచ రికార్డును నెలకొల్పనున్నట్లు తెలుస్తున్నది.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# గోదా రంగనాథ కళ్యాణం



మధురకు యాభై మైళ్ళ దూరాన శ్రీవిల్లిపుత్తరు అనే చిన్న ఆవాసం, నిత్యం రంగానాథుడిని సేవించే విష్ణుచిత్తుడనే పరమ భక్తుడుండేవాడు. విష్ణుచిత్తుడు లేదా పెరియళ్వార్ (9 వ శతాబ్దం) హిందూ మతంలో వైష్ణవ సంప్రదాయానికి అనుబంధంగా పేరుగాంచిన దక్షిణ భారతదేశం లోని పన్నెండు మంది ఆళ్వారులలో ఒకడు. పెరియళ్వార్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. విష్ణుచిత్తుడు అంటే "విష్ణువును మనస్సులో నిలుపుకున్న వాడు". ఆజన్మ బ్రహ్మచారిగా జీవించిన ఆయనకు గోదాదేవి తులసి వనంలో లభించింది. ఆమెకు "కోదై" (పూలమాల) అనే పేరు పెట్టాడు. లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన చుట్టూ ఉన్న ఆధ్యాత్మిక ప్రభావ కారణాన శ్రీరంగ నాథుడినే ఆమె భర్తగా పొందాలనుకుంది. స్వామికి సమర్పించే మాలలలన్నీ ముందుగా తాను ధరించి, దేవదేవునికి సమర్పింపచేస్తూ, "ఆముక్త మాల్యద" అయింది. విషయాన్ని గమనించిన విష్ణుచిత్తుడు వేరే మాలలు సమర్పిస్తే, ఆ స్వామి గోదాదేవి ధరించి విడిచిన మాలలే కావాలన్నాడు. రంగనాథుని భర్తగా పొందేందుకు ఆమె ధనుర్మాస వ్రతం ఆచరించింది. "ఆండాళ్ అని ఆమెను విష్ణుచిత్తుడు సంబోధించాడు. అంటే "రక్షకురాలు" అని అర్థం. సర్వం త్యజించి స్వామిపైనే మనసు లగ్నం చేయడానికి గోదాదేవి కాత్యాయనీ వ్రతం చేసింది.

వటపత్రశాయి అయిన శ్రీమహా విష్ణువును గూర్చి రోజుకొక్క పాశురం గానం చేసి, శ్రీ నివాసునికై కాత్యాయనీ వ్రతమాచరించి, శ్రీరంగ నాథుడిని పరిణయమాడిన ఆండాళ్ కోదై, ఆముక్త మాల్యద, చోడిక్కొడుత్త నాచ్చియార్ అనే పేర్లతో ప్రసిద్ధ నొందినది గోదాదేవి. ఆమె అయోనిజ. జనకునికి సీతాదేవి భూమినుండి లభించినట్లు విష్ణు చిత్తునకు గోదాదేవి దైవ దత్తంగా దరి చేరింది.


కలి యుగాన శ్రీవిల్లిపుత్తూరు నందు గోదాదేవి, వటపత్రశాయిని సాక్షాత్ శ్రీకృష్ణునిగా ఎంచి, అక్కడి ఆలయాన్ని గోప భవనంగా భావించి తనతో పాటు తోటి చెలికత్తెలందరినీ గోపికలుగా విశ్వసించి, ధనుర్మాస వ్రత మాచరించింది.

శాశ్వతము కాని మానవ జన్మ ఎత్తినా, సహజమైన ప్రాపంచిక ప్రలోభాలకు లోనూ కాకుండా, జగద్రక్షకుడైన జగన్నాధుని తన హృదయ పీఠంలో నిలుపుకొని ఆయన దివ్య చరితాన్ని, మహత్తును తన పాశురాల ద్వారా లోకానికి అందించి, తాను కోరుకున్న రంగనాథుని అంకితమై, ఆయనలో లీనమైన పుణ్య మూర్తి గోదాదేవి. రంగనాథుడి ఆజ్ఞమేరకే వివిధాలంకార విభూషితుడైన శ్రీరంగనాథునికి, సర్వాలంకార శోభితయైన గోదాదేవికి జరిగిన వివాహం నిర్మల భక్తితో సాధించ లేనిది ఏదే ఉండదని నిరూపణ గావిస్తుంది.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**

# నారా వారి పల్లెకు సీఎం చంద్రబాబు..


**అమరావతి, జనవరి 12 (నినాదం న్యూస్) :** సంక్రాంతి పండగను సొంత ఊరిలో జరుపుకోనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారా వారి పల్లెకు బయలుదేరి వెళ్లారు. ఆదివారం నారా వారి పల్లెకు ఆయన బయలుదేరారు. మూడు రోజుల పాటు నారా వారి పల్లెలోనే సీఎం చంద్రబాబు ఉండనున్నారు. మరోవైపు నారా చంద్రబాబు కుటుంబ సభ్యులు నారా భువనేశ్వరితోపాటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఆయన భార్య బ్రాహ్మణి, దేవాన్ష్.. ఇంకోవైపు నందమూరి కుటుంబ సభ్యులు బాలకృష్ణతోపాటు ఆయన భార్య వసుంధర, కుమారుడు మోక్షజ, ఇతర కుటుంబ సభ్యులు సైతం ఇప్పటికే నారా వారి పల్లెకు చేరుకున్నారు. దీంతో ఆ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. మంగళవారం సాయంత్రం తిరిగి మళ్లీ ఉండవల్లిలోని తన



నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు. ప్రతి ఏటా సంక్రాంతి పండగ వేళ.. నారా ఫ్యామిలీతోపాటు నందమూరి ఫ్యామిలీ.. నారా వారి పల్లెలో జరుపుకొంటారన్న సంగతి అందరికి తెలిసిందే. ఆ క్రమంలో ఈ ఏడాది సైతం ఈ రెండు ఫ్యామిలీలు ఎప్పటిలాగా.. నారా వారి పల్లెలో సంక్రాంతి వేడుకలు జరుపుకోనున్నాయి. ఈ పండగ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు సొంత గ్రామస్తులతో ముచ్చటిస్తారు. అలాగే వారి యోగ క్షేమ సమాచారాలను సైతం అడిగి తెలుసుకొంటారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో నారా వారి పల్లెలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. అలాగే నారా వారి పల్లెలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సైతం ఆయన పాల్గొనున్నారు. ఆ క్రమంలో నారా వారి పల్లెకు వెళ్లే ముందు సీఎం చంద్రబాబు తిరుపతిలో ఆగనున్నారు. తిరుచానూరులో ఇంటింటికి పైప్ లైన్ ద్వారా గ్యాస్ పంపిణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించనున్నారు. అనంతరం సాయంత్రానికి సీఎం చంద్రబాబు నారా వారి పల్లెకు చేరుకోంటారు. గతేడాది జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో.. కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో గత జగన్ పాలనకు చరమ గీతం పాడినట్లు అయింది. అంతేకాదు గత జగన్ ప్రభుత్వం కేవలం ఒక్క సంక్షేమంపై మాత్రమే దృష్టి పెట్టింది. దీంతో రాష్ట్రాభివృద్ధి అనేది లేకుండా పోయింది. కానీ చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మాత్రం అటు సంక్షేమంపైన.. ఇటు అభివృద్ధిపైన దృష్టి కేంద్రీకరించి ముందుకు వెళ్తోంది. అందులోభాగంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను వరుసగా కూటమి అమలు చేస్తోంది. అలాగే రాజధాని అమరావతితోపాటు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంపైన చంద్రబాబు ప్రభుత్వం దృష్టి సారించారు.

# వైసీపీ కంటే మేమే బెస్ట్..

- **డిప్యూటీ సీఎం పవన్ సంచలన ట్వీట్..**



**అమరావతి, జనవరి 12 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఇప్పటికే రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం, పారిశ్రామిక వాడలు సహా అనేక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో లక్షల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులుగా వస్తున్నాయి. ఇటీవల విశాఖపట్నం వేదికగా రూ.2.08 లక్షల కోట్ల పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మరోవైపు అమరావతి నిర్మాణానికి సంబంధించిన వివిధ పనులకు సైతం చంద్రబాబు సర్కార్ టెండర్లు ఆహ్వానించింది. ఇక పోలవరం ప్రాజెక్టు పనులు సైతం ఊపందుకున్నాయి. కాగా, గత ఐదేళ్లపాటు వైసీపీ హయాంలో ఏపీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయింది. అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన ఆరు నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక మైలు రాళ్లను చేరుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కేవలం ఆరు నెలల్లోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలతో వైసీపీ ఐదేళ్ల పాలనకు మించి అభివృద్ధి చేసి చూపించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ ఐదేళ్ల పాలనతో పోలుస్తూ తాము చేసిన పనుల వివరాలను తెలుపుతూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో గౌరవనీయులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కొన్ని మైలురాళ్లు సాధించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఏపీ పంచాయతీ రాజ్ శాఖ కింద వైసీపీ ఐదేళ్ల పాలనలో 1800 కి.మీ. మేర సీసీ రోడ్లు నిర్మిస్తే ఎన్డీయే అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే 3,750 కి.మీ. సీసీ రోడ్లు వేసినట్లు పవన్ కల్యాణ్ చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మినీ గోకులాలు కేవలం 268 ఏర్పాటు చేస్తే, తాజాగా ఆరు నెలల్లోనే 22,500 నిర్మించినట్లు వెల్లడించారు. పీవీటీజీ ఆవాసాల కోసం వైసీపీ రూ.91 కోట్లు ఖర్చు చేస్తే, తాము కేవలం ఆరు నెలల్లోనే రూ.750 కోట్లు ఖర్చు చేసినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

# ఎన్టీఆర్ జిల్లాలో సినీ ఫక్కీలో చోరీ..

- **రూ. 5.5 కోట్ల విలువైన బంగారంతో డ్రైవర్ పరారీ**

**అమరావతి జనవరి 12 (నినాదం న్యూస్) :** ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాలో రూ.5.5 కోట్ల విలువైన బంగారంతో కారు డ్రైవర్ పరారైన ఘటన వెలుగులోకి వచ్చింది . హైదరాబాద్ నుంచి విజయవాడకు బంగారం డెలివరీ చేసే క్రమంలో ముగ్గురు వ్యక్తుల కళ్లుగప్పి సినీ ఫక్కీలో కారు డ్రైవర్ పరారయ్యాడు. జగ్గయ్యపేట వద్ద టీ కోసం ఆగిన సమయంలో కారుతో సహా డ్రైవర్ పారిపోయాడు. కారుకు జీపీఎస్ ట్రాకర్ ఉండటంతో నిందితుడు నందిగామ వద్ద కారు వదిలి వెళ్లిపోయాడు. బంగారు దుకాణంలో పనిచేసే మిగతా ముగ్గురు ఉద్యోగులు నందిగామ ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కారు డ్రైవర్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు.

### రేపటి నుంచి విశాఖ-సికింద్రాబాద్
# వందేభారత్ కోచ్‌ల సంఖ్య పెంపు

**అమరావతి జనవరి 12 (నినాదం న్యూస్) :** విశాఖపట్నం–సికింద్రాబాద్ మధ్య రాకపోకలు సాగిస్తున్న వందేభారత్ (20707/20708) ఎక్స్‌ప్రెస్ కోచ్‌ల సంఖ్యను రేపటి నుంచి పెంచుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. ప్రస్తుతం ఈ ఎక్స్‌ప్రెస్‌ల్లో కోచ్‌ల సంఖ్య 8 ఉండగా 16కు పెంచుతున్నట్లు ప్రకటించారు. సీట్ల సంఖ్య 530



నుంచి 1,128 కు పెరగనుందని వివరించారు. ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ కోచ్ 1, చైర్‌కార్ కోచ్‌లు 7 ఉండగా ఎగ్జిక్యూటివ్ కోచ్‌లు 2, చైర్‌కార్ కోచ్‌లు 14కు పెరుగుతాయని జీఎం వివరించారు. పెరిగిన కోచ్‌ల సంఖ్యఈ నెల 13 నుంచి అమలులోకి వస్తుందని చెప్పారు.

# ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**విజయవాడ, జనవరి 12 (నినాదం న్యూస్) :** కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని ఎమ్మెల్సీ అశోక్ బాబు అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇవాళ(ఆదివారం) జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, యువజన సర్వీసుల శాఖ కమిషనర్ శారద దేవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ... ఉద్యోగాల కల్పన కోసం పెట్టుబడులు రాబట్టేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశానికి యువత ఆస్తి అని.. మంత్రి నారా లోకేశ్ యువతకు ప్రాధాన్యత ఇస్తున్నారని, ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలో ప్రముఖ కంపెనీల్లో భారతీయులే ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని తెలిపారు. భవిష్యత్తు యువతదే అని చెప్పారు. కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగాల కల్పన మీద దృష్టి సారించిందని అన్నారు. యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్సీ అశోక్ బాబు పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ



**విశాఖ,జనవరి 12 (నినాదం న్యూస్) :** తిరుపతి తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఆదివారం టీటీడీ బోర్డు సభ్యులు, హోంమంత్రి వంగలపూడి అనిత, టీడీపీ స్టేట్ ప్రెసిడెంట్, పల్లా శ్రీనివాస్. ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, ఎమ్మెల్సీ చిరంజీవి రావు తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు టీటీడీ తరపున 25 లక్షల రూపాయలు, బోర్డు సభ్యుల తరపున రూ. 2.5 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కుటుంబంలో ఒక వ్యక్తి టీటీడీలో, కాంట్రాక్ట్ ఉద్యోగం.. చదువుకునే పిల్లలు ఉంటే వారి పిల్లలకు సహకారం. అందిస్తామని చెప్పారు.

**తిరుపతిలో తొక్కిసలాటపై వైసీపీ రాజకీయం..**

కాగా తిరుపతి తొక్కిసలాట ఘటనలో పెనువిషాదంలో ఉన్న బాధితులను పరామర్శించేందుకు వచ్చిన వైఎస్సార్‌సీపీ అధినేత జగన్.. తన పర్యటనను పరామర్శ పేరుతో పరిహాసం చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుపతిలో ఉండగానే గురువారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో జగన్ తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్నారు. కలెక్టరేట్ ముందు హైవేలో ట్రాఫిక్ జామ్ కావడంతో కాసేపు కారు దిగి రోడ్డుపై నడిచి నాటకీయతకు తెరలేపారు. దీంతో వాహనాలు క్లియర్ చేయడానికి పోలీసులు తిప్పలు పడాల్సివచ్చింది. తర్వాత ఆయన కారెక్కి స్విమ్స్‌కు బయలుదేరుతుండగా తమ నాయకుడిని ఆస్పత్రికి రానివ్వకుండా కావాలనే అడ్డుకుంటున్నారంటూ వైసీపీ శ్రేణులు స్విమ్స్ సర్కిల్లో నానాయాగీ చేశారు. పోలీసులు వారిని పంపేశారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో జగన్ స్విమ్స్‌కు చేరుకున్నారు. అప్పటికే తరలించిన యువతతో 'సీఎం..సీఎం...' అంటూ వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేయించారు. జగన్‌తో పాటు వారంతా ఆస్పత్రి లోపలికి చొచ్చుకుపోయారు. సంబరాలకు వచ్చినట్టు ఊగిపోయారు. ఐసీయూలో కూడా జై జగన్ అంటూ నినాదాలు చేశారు. వారు సెల్ఫీలు తీసుకుంటున్నా పట్టించుకోకుండా జగన్ పరామర్శ కొనసాగించారు. ఆయన వెంట వైసీపీ నేతలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, ఆర్కే రోజా, పిల్లి సుభాష్ చంద్రబోస్, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తదితరులున్నారు. ఇదిలావుంటే జగన్ ఆస్పత్రి లోపల ఉండగా పవన్ బయట మీడియాతో మాట్లాడేందుకు వస్తున్న సమయంలో జనసేన కార్యకర్తలు, అభిమానులు కూడా గట్టిగా అరవడంతో జనసేనాని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇక్కడ మనుషులు చచ్చిపోతుంటే ఏమిటీ అరుపులు. దయచేసి మౌనంగా ఉండండి' అని పవన్ చెప్పడంతో అందరూ సైలెంటయ్యారు. కాగా, జగన్ మీడియాతో మాట్లాడుతుండగా వైసీపీ శ్రేణులు నినాదాలు చేస్తున్నప్పటికీ వారిని ఆయన ఏమాత్రం వారించలేదు. తాను చెప్పాలనుకున్నది చెప్పి వెళ్లిపోయారు. అలాగే తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన భక్తులకు రూ. 50 వేల చొప్పున రూ. 3 లక్షలు విరాళం టీటీడీ పాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.. ప్రభుత్వానికి అందజేశారు. అలాగే పాలక మండలి సభ్యురాలు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత రెడ్డి సైతం రూ. 10 లక్షల విరాళాన్ని ఇచ్చారు. ఇక పాలక మండలి సభ్యురాలు, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్రా ఎల్లా సైతం రూ. 10 లక్షల విరాళాన్ని అందజేశారు.

## వేరే వారికి పుట్టిన బిడ్డ.. తన బిడ్డగా చెప్పుకొంటుంది

- **జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు, జనవరి 12 (నినాదం న్యూస్) :** పేద, మధ్య తరగతి వర్గాలను గత ప్రభుత్వం దూరం చేసిందని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దు చేసిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. తద్వారా పేద, మధ్య తరగతి వర్గాలను వైద్యం నుంచి దూరం చేసిందంటూ ఆ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్దరించి.. పేదల వైద్య ఖర్చుల కోసం లక్షలాది రూపాయలు సహాయం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం మంత్రి నిమ్మల రామానాయుడు.. పాలకొల్లులో 70 మందికి వైద్య సహాయక ఖర్చుల కోసం.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 60 లక్షల విలువైన చెక్కులను స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు వచ్చిందని గుర్తు చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ తమ పాలనలో వచ్చిందంటూ వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తీరు ఎలాం ఉందంటే.. వేరే వారికి పుట్టిన బిడ్డను కూడా తన బిడ్డ అని చెప్పుకొనే చందంగా ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు జగన్ పార్టీపై నిప్పులు చెరిగారు. అలాగే పేదల వైద్యానికి గత జగన్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ. 500 కోట్లు చంద్రబాబు విడుదల చేశారన్నారు. సంక్రాంతి కానుకగా వివిధ వర్గాలకు గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ. 6700 కోట్లను సైతం తమ ప్రభుత్వం విడుదల చేసిందని ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు సోదాహరణగా వివరించారు. ఒక రోజు పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ.. ఇటీవల విశాఖపట్నం విచ్చేశారు. విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన కాకుండా.. ప్రాజెక్టలను సైతం ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అందులోభాగంగా గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టను సైతం ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రాన్ని మరిన్ని ప్రాజెక్టులు భవిష్యత్తులో వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ గత జగన్ ప్రభుత్వమే తీసుకు వచ్చిందంటూ వైసీపీ ప్రచారానికి తెర తీసింది. ఈ నేపథ్యంలో గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్ట్ 2014లో అధికారంలోకి వచ్చిన నాటి టీడీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిందంటూ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఆ క్రమంలో వైసీపీ చేసుకొంటున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించడమే కాకుండా.. దానిని తిప్పి కొట్టారు.

## ఈరోడ్ ఈస్ట్ ఉపఎన్నికను బాయ్‌కాట్ చేసిన ఎన్డీయే

**చెన్నై, జనవరి 12 (నినాదం న్యూస్) :** తమిళనాడులోని ఈరోడ్ ఈస్ట్ ఉపఎన్నికను బాయ్‌కాట్ చేయాలని బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే నిర్ణయించింది. ఫిబ్రవరి 5న ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరుగనుంది. 2002లో ఈరోడ్ ఈస్ట్ ఉప ఎన్నిక జరుగగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇలాంగోవన్ మృతితో మళ్లీ ఇక్కడ ఉపఎన్నిక జరుగుతోంది. ఇది "ఉపఎన్నిక కోసం జరుగుతున్న ఉపఎన్నిక" అని, ఈ ఎన్నికల్లో పోటీ చేయరాదని ఎన్డీయే నిర్ణయించిందని రాష్ట్ర బీజేపీ విభాగం అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే పాలనకు ఉద్వాసన పలకడమే లక్ష్యంగా తాము దృష్టి సారించనున్నట్టు చెప్పారు.

**పోటీ లేకుండానే..**

ఉప ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే, డీఎండీకే ప్రకటించగా, తాజాగా బీజేపీ కూడా ఎన్నికలను బాయ్‌కాట్ చేస్తున్నట్టు ప్రకటించింది. దీంతో డీఎంకే కూటమి తరఫున ఆ పార్టీ నామినేట్ చేసిన వీసీ చంద్రకుమార్ మాత్రమే పోటీలో ఉన్నారు. డీఎంకే కూటమిలో కాంగ్రెస్ భాగస్వామిగా ఉంది.
2026లో డీఎంకేకు ఉద్వాసన "ప్రజాసంక్షేమం దృష్ట్యా ఎన్డీయే నేతలంతా సంప్రదించుకుని ఈరోస్ట్ ఈస్ట్ ఉపఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారు. 2026 ఎన్నికల్లో డీఎంకేను గద్దె దింపడం, ఎన్డీయే పాలనను ప్రజలకు అందించడమే మా అందరి లక్ష్యం" అని అన్నామలై తెలిపారు. డీఎంకే ప్రభుత్వం రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టేసిందని, సమాజంలోనే వివిధ వర్గాలకు భద్రత లేదని, ఇది ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని, శాంతిభద్రతలు విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు.

# నేటి యువతకు స్ఫూర్తి.. స్వామి వివేకానంద

- **భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన చైతన్య మూర్తి**
- **జాతీయ యువజన దినోత్సవంలో శాసనసభ్యులు కాలే యాదయ్య**





**చేవెళ్ల జనవరి12 (నినాదం న్యూస్) :** నేటి యువతకు స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకమని కాలే యాదయ్య పేర్కొన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద 163 వ జయంతి పురస్కరించుకొని ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ని స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... నేటి యువతతోనే రేపటి దేశ భవిష్యత్తు అని, యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, మంచి మార్గంలో నడవాలని, దేశ సమగ్రతను కాపాడుతూ... ఎల్లవేళలా దేశ సేవకు సిద్ధంగా ఉండాలన్నారు.చేవెళ్ల నియోజకవర్గ యువతి యువకులకు జాతీయ యువజన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామ సమీపంలో నిర్వహించిన మల్లన్న జాతర ఉత్సవాలలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న స్వామి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని, నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బందారి ఆగిరెడ్డి, పి ఎస్ ఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి సున్నపు వసంతం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి షాబాద్ దర్శన్ మద్దెల శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి పడాల రాములు రమేష్ గౌడ్ అనంత రెడ్డి జనార్ధన్ గణపురం నరేందర్, వివిధ పార్టీల నాయకులు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి..

- **వీవీఐటీ విద్యార్థుల సమతా వాక్**



**గుంటూరు, జనవరి 12 (నినాదం న్యూస్) :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గుంటూరు సమతా వాక్ నిర్వహించారు. దర్గా టు దర్గా పేరుతో విద్యార్థులు 33 కిలోమీటర్ల నడక చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదివారం ఉదయం ప్రారంభించారు. గుంటూరు మస్తానయ్య దర్గా నుండి విజయవాడ కనక దుర్గ ఆలయం వరకు నడవనున్నారు. గత 14 ఏళ్లుగా దర్గా టూ దుర్గా వాక్ కొనసాగిస్తున్నారు. విద్యార్థులలో ఐకమత్యం, జాతి సమైక్యత , స్ఫూర్తి నింపేందుకు ఈ నడక దోహదపడుతుందని వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. కగా ఆదివారం స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం, సంక్రాంతిని పురస్కరించుకుని సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని (సేవ్ కల్చర్) అనే నినాదంతో తూర్పుగోదావరి జిల్లా రంగంపేటలో ప్రముఖ సైకతశిల్ప దేవిన శ్రీనివాస్ కుమార్తెలు దేవిన సోహిత, దేవిన ధన్యత శనివారం సైకతశిల్పం రూపొందించారు. 14 అడుగుల వెడల్పు, 6 అడుగుల ఎత్తు కలిగిన ఈ సైకత శిల్పాన్ని ఇద్దరూ 8 గంటలు శ్రమించి తీర్చిదిద్దారు. ఈ శిల్పంలో ఒక వైపు స్వామి వివేకానంద, మరో వైపు సంక్రాంతి వాతావరణాన్ని చూపించారు. ఈ సందర్భంగా దేవిన సిస్టర్స్‌ను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్, హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్ సంయుక్త ఆధ్వర్యంలో తొలిసారిగా యునైటెడ్ డిస్ట్రిక్ట్ జోనల్ బాడీ బిల్డింగ్ అండ్ ఫిజిక్ స్పోర్ట్స్–2025 పోటీలను అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు తెలిపారు. ఈపోటీలకు ఈవెంట్ ఆర్గనైజర్‌గా మాజీ కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు వ్యవహరిస్తున్నారు. బుధవారం స్థానిక హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్‌లో పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లాశాఖ అధ్యక్షుడు యెనుముల కృష్ణపద్మరాజు అధ్యక్షతన చాంపియన్‌షిప్ ట్రోఫీల ఆవిష్కరణ నిర్వహించారు. అసోసియేషన్ కార్యదర్శి కంకిపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జోనల్ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుంచి సుమారు 250 మందికిపైగా బాడీబిల్డర్లు పాల్గొంటారన్నారు. నాలుగు విభాగాల్లో మొత్తం పది కేటగిరీల్లో పోటీలు జరుగుతాయి. మెన్స్ విభాగంలో 55 కిలోలు, 60, 65, 70, 75, 75 కిలోలు పైబడిన విభాగం, మాస్టర్స్, దివ్యాంగులు విభాగాల్లో పోటీలు జరుగుతాయి. విజేతలకు నగదు పురస్కారాలతో పాటు మెరిట్ సర్టిఫికెట్లు, షీల్డులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గారపాటి చంద్రశేఖర్, ఆశెట్టి ఆదిబాబు, కమిటీ సభ్యులు మట్టపర్తి సముద్రం, నార్ని శ్రీను, చిక్కం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో మేము ఇచ్చే ఉద్యోగాలు ఇవే..

- **సీఎం చంద్రబాబు కీలక ప్రకటన**

**అమరావతి, జనవరి 12 (నినాదం న్యూస్) :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ పునర్నిర్మాణం, పేదరిక నిర్మూలనలో యువశక్తి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లలో యువతకు 20లక్షల



ఉద్యోగాలు ఇచ్చేందుకు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. దేశంలో తొలిసారిగా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి – మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్ర యువతకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. యువతే దేశ భవిష్యత్తు అన్న స్వామి వివేకానంద మాటలు నేడు ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో సాకారం అవుతున్నాయని చెప్పారు. ఆత్మవిశ్వాసం, కర్తవ్య నిబద్ధత, పరోపకారం అనే పదాలకు నిలువెత్తు రూపం స్వామి వివేకానంద అని ప్రశంసించారు. కోట్లాది మంది యువతరానికి ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి: – మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



యువతకు స్ఫూర్తి ప్రధాత, మార్గదర్శి, భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్ర యువతరానికి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్వామి వివేకానంద యువతను ఉద్బోదిస్తూ, సనాతన ధర్మ విలువలను తెలియజేశారని చెప్పారు. "స్వామి వివేకానంద చెప్పినట్లుగా ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి, రాష్ట్రానికి అవసరం" అని చెప్పారు. ఆంధ్రదేశ్‌ను యువతరానికి ఆశాజ్యోతిగా తీర్చిదిద్దుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

# సకల సంస్కృతికి నెలవు సంక్రాంతి





- భోగభాగ్యాలకు భోగి పండుగ
- కమనీయ రుచులకు కనుము పండగ

**మణుగూరు, జనవరి 12(నినాదం న్యూస్) :** భారత సనాతన సాంప్రదాయ ప్రకారం తెలుగు ప్రజల ఆశా కిరణం సంక్రాంతికి పండుగకు ప్రత్యేక విశిష్ట కలిగి ఉంది. ఈ పండుగ పుష్య మాసంలో వస్తుంది ఆ మాసంలో సూర్యుడు శని పుష్య మాసంలో సూర్యుడు శని రాసి అయిన మకరంలో ప్రవేశించినప్పుడు మాత్రమే మకర సంక్రాంతి జరుపుకుంటారు. సంక్రాంతి పండుగ రోజు ప్రజలు పుణ్య స్థానాలు ఆచరించి పూజ ఆరాధన తర్వాత పేదలకు దానధర్మాలు చేసినట్లయితే ఈ పండుగలు మంచి జరుగుతుందని ఒక నమ్మకం. మకర సంక్రాంతి రోజు సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకరంలోనికి ప్రవేశించి ఏడాది కాలం కావడం మకర రాశులు శని కదులుతున్న కారణంగా అది శుభ సూచకంగా ఉంటుందని దీని ప్రత్యేకత. ఈ రోజున ఉత్తర రామాయణంలో మార్పులు చెందుతాయి. శాస్త్రాలు ప్రకారం ఉత్తర రామాయణ దేవతలు పగులని, దక్షిణాది దేవతలు రాత్రి అవుతుందని మకర సంక్రాంతి రోజునే భగీరథుడు ఆకాశ గంగను భూమి పైకి స్వాగతిస్తాడని నమ్మకం. గంగ మునిని ఆశ్రమాన్ని అనుసరించి సముద్రాలే ప్రవహిస్తుంది. ఈరోజు గంగమ్మ తల్లి భూమిపైకి వచ్చిందని నమ్ముతారు. సంక్రాంతి రోజు ప్రజలకు ధన ధాన్యాలు వచ్చే సమయం ఆ సమయంలో అందరి ఇళ్లల్లో కనువిందుగా కనపడుతుంది. పండగను పురస్కరించుకొని కొత్తల్లుళ్లు ఆడబిడ్డలు కొడుకు కోడలు ఇంట్లో సందడి సందడిగా ఉంటుంది. ఇండ్లల్లో పిండి వంటలతో గమ గమ లాడిపోతుంటుంది. ఒక్క ఒకపక్క గంగిరెద్దుల కొలహాలు మరోపక్క కోడిపందాలు నిర్వహణ, మరోపక్క పిల్లలు గాలిపతంగులు ఎగరవేయటం సంక్రాంతి గడిచిపోతుంది.

**భోగి పండుగ విశిష్టత**

సంక్రాంతికి ముందు రోజు వచ్చేదే పవిత్ర భోగి పండుగ ఈ పండుగకు ఒక ప్రత్యేకమైనటువంటి విశిష్టత కలిగి ఉంది. భూమికి సూర్యుడు దూరంగా వెళ్లడం వల్ల సంక్రాంతి సమయంలో చలి ఎక్కువగా ఉంటుంది. ఈ చలి కాస్కునేందుకు భోగి మంటలు వేసుకొని ప్రజలు చలి కాగుతూ ఉంటారు. ఇంట్లో ఉన్న పాత వస్తువుల్ని పనికిరాని పదార్థాలను భోగి మంటల్లో వేసి కాలుస్తారు. దీని అర్థం ఏమిటంటే పాత దొయ్యి కొత్త సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కొత్త సమస్యలతో కొత్త ఉద్దేశాలు రకరకాల భావాలతో సంతోషంగా గడుపుతామనేది ఒక నమ్మక. భోగి పండుగ అనే సంస్కృతి పదం నుంచి వచ్చిందని నిపుణుల అభిప్రాయం. బుగ్ అనే సంస్కృతి పదం నుంచి బోగినే పదం వచ్చినట్లు చరిత్రకారుల నమ్మకం. భోగి అంటే భోగభాగ్యాలతో విరాజిల్లుతూ ఉండటం అనేది అర్థం. భోగం అంటే సుఖం పూర్వకాలం ప్రకారం రంగనాథ స్వామి గోదా దేవి లీనమైన భూభాగాన్ని పొందిందని దానికి సంకేతంగా భోగి పండుగ వచ్చినట్లు నమ్ముతారు. భోగి రోజున రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజే భోగి రోజు అని అంటారు. ప్రజలు భోగభాగ్యాలతో వర్ధిల్లుతూ సకల సుఖాలను అనుభవించే రోజుగా భావిస్తారు.

**కనుమ పండుగ........**

భోగి సంక్రాంతి రెండు రోజులు పండగ చేసుకున్న ప్రజలు మూడో రోజు కనుమ పండుగని ఆహ్వానిస్తారు. కనుమ పండుగ అంటేనే జంతువులను ఆరాధించేదని అర్థం. ఆరోజు తెల్లవారుకు ముందే పశువులను పూజించి వాటికి కావలసిన మేతను వేసి పూజిస్తారు. ఏడాది కాలం రైతులతో పాటు పనిచేసి రైతుకు ఎంతో మేలు చేసిన పశువులను పూజించడం కనుమ పండుగ రోజు ప్రత్యేకత సంతరించుకుంది. కాలమాన పరిస్థితులు మార్పుతో భాగంగా కనుమని కషాయంగా మార్చేసి పశువులను బలిచి వాటి మాంసాన్ని భుజించి ప్రజలు సంతోషిస్తున్నారు. భోగభాగ్యాలతో ప్రారంభమైన సంక్రాంతి ముగ్గులతో గంగిరెద్దుల వైద్యాలతో పతంగుల హడావుడి కోడిపందాల హడావుడి సంతోషం జరుపుకునే ఈ సంక్రాంతిలో కనుమ పండగ ప్రత్యేక విశిష్టత కలిగి ఉంది.

## రిటైర్మెంట్ వయస్సు పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



**ఆళ్లపల్లి, జనవరి 12 నినాదం న్యూస్ :** రిటైర్మెంట్ వయస్సు పెంచే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు ఓ ప్రకటనలో ఆదివారం మీడియా మిత్రులతో మాట్లాడుతూ... ఉద్యోగులపదవి విరమణ వయస్సు పెంచాలనే ఆలోచన మానుకోని,నిరుద్యోగులకు ఉద్యోగకల్పన చేయాలని కోరారు.ఎన్నోఏడ్లుగా ఉద్యోగం కోసం నిరీక్షస్తున్న నిరుద్యోగులకు ఇది గొడలి పెట్టు లాంటిదని,గత ప్రభుత్వం చేసిన తప్పి దాలను, ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అనైతిక చర్య అన్నారు.ప్రస్తుతజీవన పరిణామరేటు పరిశీలిస్తే ప్రస్తుతం ఉన్న 61సంవత్సరాల పదవి విరమణ వయస్సు సరి పోతుందని, కేవలం పదవి విరమణ బెనిపిట్స్, గ్రాట్యూటీ, కమ్యూటేషన్,లీవ్ ఎన్క మ్మెంట్, జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్స్ చెల్లించలేకనే ఈ నిర్ణయం తీసుకునే ఆలోచన చేయడం విచారకరమని వెంటనే అట్టి నిర్ణయాన్ని మాను కోవాలని డిమాండ్ చేశారు.మార్చి 2024నుండి రిటైర్ అయిన ఏ ఉద్యోగికి, ఉపాధ్యాయునికి ఎలాంటి పదవి విరమణ చెల్లింపులు చేయక పోవడం దుర దృష్ట కరమని, అది వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తుందని, అనేక ఆరోగ్యసమస్యలు తెస్తుందనిపేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశాస్త్రీయమైన పదవి విరమణ పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని నిరుద్యోగులకు చేయూతనివ్వాలని కోరారు.

## రెక్కల రామక్క జాతరను జయప్రదం చేయండి

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జెడ్పిటిసి హనుమంతరావు



**ఆళ్లపల్లి, జనవరి 12 నినాదం న్యూస్ :** మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని పెద్దూరు కొమరం వారి రెక్కల రామక్క ఇలవేల్పు జాతర సన్నిధిలో జాతర నిర్వహణ కమిటీ సభ్యులతో జరిగిన సమవేశం కొమరం రాంబాబు ప్రభుత్వ టీచర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. తొలుత గర్భగుడిలో కొబ్బరికాయలను కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య, మాజీ జెడ్పిటిసి హనుమంతరావు, ఏఈఓ లక్ష్మణరావు, సత్యనారాయణ, కొమరం వెంకటేశ్వర్లు చర్చ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఫిబ్రవరి నెల 11 నుండి 15 రోజులపాటుగా రెక్కల రామక్క జాతరను నిర్వహించడం జరుగుతుందని, ఉమ్మడి రాష్ట్రాలలోని కొమరం వంశీయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రెక్కల రామక్క ఫిబ్రవరి 11న మండ మెలుగుట, ఒక్క పొద్దుల ఆచారం, నిండు జాతర వనం దేవతను ప్రవేశించడం, మొక్కులు చెల్లించుట, అమ్మవారిని వన ప్రదేశానికి పంపించడం పలు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 11న జరుగు జాతరలోపు, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో క్షేత్ర పరిశోదన చేసి పుస్తకం రాసి చరిత్ర నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామ్మూర్తి, మాజీ సర్పంచులు శంకర్ బాబు నరసింహారావు, అబ్బయ్య, కాంతారావు, నరసింహరావు, రామారావు, రామ్మూర్తి, వెంకటకృష్ణ, లక్ష్మయ్య, రఘుపతి, కొమరం వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162వ జయంతోత్సవాలు



**ఖమ్మం, జనవరి12(నినాదం న్యూస్):** ఖమ్మంలో వివేకానంద ఇనిస్ట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సెన్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి . ఇల్లందుర క్రాస్ రోడ్ లోని స్వామి విగ్రహానికి పూలమాలంకరణ చేశారు . తదనంతరం వీహే సిటీ సెంటర్ , మరియు గురుదక్షిణ క్యాంపస్ నందు ప్రత్యేక పూజా కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీ పరాశరాం ప్రసాద్ స్వామి జీవితం సందేశం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ బాధ్యులు కేశవలాల్ పటేల్, బోనాల రామకృష్ణ , జయంతి పటేల్, చంద్రశేఖర్ , సత్య ప్రసాద్ రాయ్, రాముడు, చారి, రాగిణి, స్నేహ, ఉపేంద్ర మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**వైరా, జనవరి 12 (నినాదం న్యూస్):** వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ చేతుల మీదగా సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు వైరా నియోజకవర్గాలను ఐదు మండలాలకు వైరా టౌన్ నందు 9,19,000 రూపాయల విలువగల 26 చెక్కులు అందించడం జరిగింది వైరా రూరల్ నందు12, 63, 500 రూపాయలు విలువగల 34 చెక్కులను అందించడం జరిగింది, కొణిజర్ల మండలం నందు 19,82,500 రూపాయల విలువగల 64 చెక్కులను అందించడం జరిగింది, ఏన్కూర్ మండలం నందు 16,58,500 రూపాయల విలువగల 49 చెక్కులను అందించడం జరిగింది, సింగరేణి మండలం నందు 12,68,000 రూపాయల విలువ గల 42 చెక్కులను అందించడం జరిగింది, జూలూరుపాడు మండలం నందు 6,89,500 రూపాయల విలువగల 24 చెక్కులను అందించడం జరిగింది అదర్స్ కు ఇంకో 30,000 వేల రూపాయల చెక్కును అందించడం జరిగింది మొత్తంగా నియోజకవర్గంలో 78,11,000 విలువగల 240 చెక్కులను పంపిణీ చేయడం జరిగింది సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.పేద ప్రజలు అనారోగ్యానికి గురై వివిధ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి ఎంతో కొంత ఆర్థిక సహాయం కింద ఈ సహాయాన్ని అందించడం జరుగుతుంది సహాయం మీ అందరికీ ఆర్థిక ఉపశమనాన్ని ఇస్తుందని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భూ వివాదాల పరిష్కారానికి కృషి

- రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు
- ప్రభుత్వ భూములలో మైనింగ్ పట్ల నివేదిక అందించాలి
- నూతన చట్టానికి రూపొందించే రూల్స్‌పై సలహాలు అందించాలి
- రెవెన్యూ, అటవీ భూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ, ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, జనవరి 12(నినాదం న్యూస్):** రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని తన నివాసంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో రెవెన్యూ , అటవీభూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్మెంట్ పట్టాలలో గత 40 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో రైతులు సాగు చేస్తున్నారని, రైతులకు ఉన్న భూ సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని అన్నారు. భూముల సర్వే కోసం అవసరమైతే అధునాతన సామాగ్రిని సైతం అందుబాటులోకి తెస్తామని మంత్రి అన్నారు. జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో ఒక గ్రామాన్ని ముందస్తుగా పైలెట్ క్రింద ఎంపిక చేసుకుని అక్కడ రెవెన్యూ, అటవీ సమస్యల భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రి అన్నారు. అటవీ భూములకు సంబంధించి సరిహద్దు వద్ద అధునాతన పరికరాలతో సర్వే చేపట్టి పక్కాగా నమోదు చేయాలని అన్నారు.

జిల్లాలో 15 సర్వే నెంబర్‌లలో 1500 ఎకరాలు రెవెన్యూ, అటవీ భూముల బౌండరీ సమస్య ఉందని, దీనిని సర్వే ద్వారా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఒకే దగ్గర ఉన్న సర్వే నెంబర్ లలో సర్వే చేయాలని అన్నారు. విదేశాలలో ఉన్న వ్యక్తులు కూడా తమకు భూమి ఉందని చెబుతున్నారని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూములు ఎవరి దగ్గర ఉన్నాయి వంటి వివరాలను పక్కాగా సేకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలో మైనింగ్ క్వారి కోసం రెవెన్యూ భూములు ఎక్కడ కేటాయించారు, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం వంటి అంశాలపై నివేదిక పరిశీలించాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. అధికారికంగా ఇచ్చిన మైనింగ్ అనుమతుల కంటే క్షేత్ర స్థాయిలో అదనంగా అక్రమంగా నడుస్తున్నాయని, వీటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, క్వారీల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం నష్టపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో లీజు సమయం ముగిసిన ప్రభుత్వ భూములలో మైనింగ్ క్వారీలు మూసివేసి పనికి వచ్చే భూముల వివరాలతో కలెక్టర్ కు నివేదిక అందించాలని, అక్కడ పేదలకు ఇండ్ల నిర్మాణం లేదా సదరు భూములను ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. నూతన రెవెన్యూ చట్టానికి సంబంధించి నిబంధనలను సిద్ధం చేస్తున్నామని, క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ఉపయోగంగా ఉండే విధంగా రూల్స్ ఏర్పాటు గురించి అధికారులు తమ సలహాలను అందజేయాలని మంత్రి తెలిపారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో దాదాపు లక్షన్నర ఎకరాల అటవీ భూమి ఉందని, వీటిలో కొన్ని సర్వేల్లో సమస్యలు ఉన్నాయని తెలుపుతూ ప్రాంతాలవారీగా, సర్వే వారీగా ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవో లు, నరసింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రిటైనింగ్ వాల్ నిర్మాణ భూసేకరణ ప్రాదాన్యతతో పూర్తి చేయాలి

- రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, జనవరి 12(నినాదం న్యూస్):** మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూమి సేకరణకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ, భూసేకరణ పనుల పురోగతిపై సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ వివరాలను, నిర్మాణ పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్నేరు నదీ తీరం వెంబడి రూ. 690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, రెండు వైపులా గోడ నిర్మాణానికి ప్రస్తుత అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి నందు 5.1 కిలో మీటర్లు రూరల్ మండలం వైపు, 1.7 కిలో మీటర్ల ఖమ్మం అర్బన్ వైపు నిర్మించవచ్చని అన్నారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం , భూ సేకరణపై పురోగతి వివరాలను ప్రతి రోజూ తెలియజేయాలని అన్నారు. మున్నేరు నది వద్ద క్లియర్ గా ఉన్న 8 కిలో మీటర్ల మేర ట్యాగింగ్ చేయాలని, ఫీల్డ్ లో పెద్ద ఎత్తున అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు ముమ్మరంగా జరిగేలా చూడాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా తహసిల్దార్ చర్యలు తీసుకోవాలని అన్నారు. జనవరి 15 నుంచి భూ సేకరణ పురోగతిని ప్రతి రోజూ పర్యవేక్షిస్తానని మంత్రి అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పురోగతి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. జూలై 15 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు రోజువారి పనుల పుగతితో షెడ్యూల్ రూపొందించి జనవరి 16 నాటికి సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములలో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరిగే లోపు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రాధాన్యతతో రెవెన్యూ అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

**ఖమ్మం, జనవరి12( నినాదం న్యూస్):** స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ముఖ్యమైన అంశాలుగా భారత రాజ్యాంగం ఏర్పడిందని దాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత భారతీయ పౌరులమైన మన అందరి మీద ఉందని ప్రముఖ పాత్రికేయులు, సామాజిక ఉద్యమకారులు పాశం యాదగిరి అన్నారు స్థానిక పీజీ కళాశాల నందు తెలంగాణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన "75 వసంతాల భారత రాజ్యాంగం స్వేచ్ఛ సమానత్వం సవాళ్లు" అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగానికి ముప్పు వాటిల్లినప్పుడల్లా మేధావులు గళం విప్పాలని,సమాజానికి మేధావులు దిక్సూచిగా ఉండాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని రాజ్యాంగ నిర్మించడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన శ్రమను మరిచిపోకూడదని రాజకీయ వ్యవస్థలు రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చే ప్రయత్నాల్ని అడ్డుకోవాలని ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కుని దాని ద్వారా ప్రజల నుదిటి రాతలను మార్చవచ్చని కానీ వ్యాపార వర్గాలు రాజకీయ రంగంలో చేరడం వల్ల చివరికి రాజకీయం వ్యాపారంగా మారిందని కేవలం ధనవంతులు మాత్రమే పోటీ చేయడానికి అర్హులుఅన్న విధంగా మారిందని. అర్హులు చట్టసభల్లో అదిగిడితే సమాజానికి మేలు జరుగుతుందని రాజ్యాంగం పట్ల, ఎన్నికల పట్ల, సమాజం పట్ల, ప్రజలను చైతన్య పరచవలసిన బాధ్యత నేటి యువతరం పైన ఎంతైనా ఉందని ఆయన అన్నారు. స్త్రీ సమానత్వం కోసం రాజ్యాంగంలో ఎన్నో అంశాలు పొందుపరిచారని వాటిని అమలు పరచాల్సినటువంటి బాధ్యత నేటి ప్రభుత్వాలపైన ఉందని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ చైతన్య వేదిక కన్వీనర్ ములక సురేష్ అధ్యక్షత వహించగా కాకతీయ యూనివర్సిటీ




విశ్రాంత అధ్యాపకులు కూరపాటి వెంకట నారాయణ తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, స్థానిక మహిళా కళాశాల అధ్యాపకురాలు విజయలక్ష్మి, వీరనారి మహిళా సంఘ అధ్యక్షులు ఉపేంద్ర , బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ డాక్టర్ వీరస్వామి, సామాజిక ఉద్యమకారులు గుంతేటి వీరభద్రం గోపగాని శంకర్రావు విజయకుమారి చెరుకుపల్లి నాగేశ్వరరావు, రవి , పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎస్కే నజియా ఎస్ శ్రీనివాస్, పెద్దపాక నాగభూషణం, పి.నాగయ్య, రావుల వెంకటేశ్వర్లు, సుశీల భాయ్ కవిత భాయ్, జ్యోతి, రవీందర్, వీరన్న శోభన్, జల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## 1983 బ్యాచ్ కానిస్టేబుల్స్ ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం, జనవరి12(నినాదం న్యూస్):** ఆదివారం1983 బ్యాచ్ కానిస్టేబుల్స్ ఆత్మీయ సమ్మేళనం కావేరి హోటల్, ఖమ్మం నందు ఉత్సాహంగా జరిగినది. 42 మంది విజయనగరం ట్రైనింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన అనంతరం వివిధ స్టేషన్స్ లో వివిధ హోదాలలో పని చేసి చివరకు ఎస్సై మరియు సీఐ హోదాల వరకు చేరుకున్నారు. ఆ సంతోశాన్ని అందరూ పంచుకున్నారు. 42 సహచరులలో 12 మంది సభ్యులను కోల్పోవడం జరిగినది, వారికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలను కలుసుకోవాలని తీర్మానించినారు. రాబోయే రోజుల్లో కుటుంబాలతో సమ్మేళనం నిర్వహించుటకు తీర్మానించుకొని సమ్మేళనాన్ని ముగించినారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వరరావు రిటైర్డ్ ఎస్సైలు లక్ష్మీనారాయణ, రామారావు, సైదయ్య, కృష్ణారావు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మాదవరెడ్డి



నర్సంపేట, నినాదం న్యూస్ : ఇటుకాల పల్లి గ్రామానికి చెందిన ఎండి ఆయుబ్ పాష కుమారుడు దావూద్ వివాహం నర్సంపేట పట్టాణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఎండి. అబ్బీ ఖాన్ (బాబా )కూతురుతో సిటిజెన్ క్లబ్‌లో జరిగింది. ఈ వివాహా నికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ మెంబెర్ పెండెం రామానంద్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్ణాటి పార్వతమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా ఆనందం వెల్లి విరాయాలి

### - జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**భూపాలపల్లి, జనవరి 12(నినాదం న్యూస్):** సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. ఆదివారం జిల్లా ప్రజలకు బోగి, సంక్రాంతి పండుగ శుబాకాంక్షలు తెలిపారు. రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన అన్నారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీక అని, ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని కోరారు. ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## బోర్లగూడెంను నూతన మండలంగా సాధించుకుందాం

### - మండల సాధన సమితి ఏకగ్రీవ ఎన్నిక



**మహాముత్తారం, జనవరి 12(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాముత్తారం మండలం బోర్లగూడెంను నూతన మండలంగా సాదించే వరకు పోరాడుదామని మండల సాధన సమితి సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఆదివారం బోర్లగూడెంలో ఆయా గ్రామాల ప్రజలు సమావేశమై మండల సాధన సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల ఏర్పాటు కోసం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసురి అనసూయ సీతక్క, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులకు మెమోరండాలు ఇచ్చి తమ సమస్యలను తెలుపాలని నిర్ణయించారు. మహాముత్తారం మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 12 గ్రామపంచాయతీలతో బోర్లగూడెం నూతన మండలంగా ఏర్పాటు అయ్యేలా పోరాటం చేయాలని కమిటీ సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. కాగా మండల సాధన సమితి కన్వీనర్ గా మాలోత్ నవరాం, కో-కన్వీనర్ గా అందే భాస్కరాచారి, కో- ఆర్డినేటర్ గా మాదరి సమ్మయ్య, ముదురుకోళ్ల రవి, ముకులోత్ సీతు నాయక్, బోడ బాలాజీ నాయక్, యూత్ కన్వీనర్ గా అజ్మీరా గణేష్, కో-కన్వీనర్ గా జార్పుల వంశీ నాయక్, దండిగా సన్నీ యాదవ్, భానోత్ వంశీ, సాధన సమితి ప్రధాన సలహాదారుగా అజ్మీరా పుల్ సింగ్ నాయక్ లను ఈ సందర్బంగా ఎన్నుకున్నారు.

## తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా ఆదరించాలి

### -నర్సంపేట ఎమ్మెల్యే దొంతితల్లిదండ్రులను వృద్ధప్యంలో ప్రేమగా ఆదరించాలి





**నర్సంపేట, జనవరి 12(నినాదం న్యూస్):** తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పిల్లలు ప్రేమ, ఆప్యాయతగా చూసుకోవాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై ప్రసంగించారు.పల్లె వాతావరణంలో ఏర్పాటు చేసిన ఎడ్ల బండ్లు, భోగి మంటలు, రంగవల్లులు కళాకారుల ఆటపాటలు, కోలాటాలను తిలకించారు.పూర్వం నుండి తెలంగాణ ప్రాంతంలో జనవరి మాసంలో పంటలన్నీ చేతికి రావడం ధాన్యం పాటు డబ్బు చేతికి అందుతుందన్నారు.సందర్భంగా సంక్రాంతి వేల ఆనందంగా పండగ జరుపుకుంటారని పేర్కొన్నారు.ఇండ్ల నిండా ముగ్గులు వేసుకొని బంధు మిత్రులతో పశుపక్షాదు లతో ఆనందంగా గడిపే వాళ్ళని గత స్మృతులను గుర్తు చేసుకున్నారన్నారు.తల్లి ప్రేమ గొప్పతనాన్ని ప్రజలతో పంచుకోవడం జరిగిందని వివరించారు.అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మన ప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ సెక్రెటరీ గోక వినోద్ బాబు స్వప్న, స్థానిక ప్రజా ప్రతినిధులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ సేంద్రీయ రైతు పురస్కారం అందుకున్నమల్లయ్య

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** వరంగల్ శివనగర్ శ్రీరామాలయ కళ్యాణ మండపంలో ఆదిగురు భారత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రాణి రుద్రమదేవి ఉత్తమ సేంద్రీయ రైతు పురస్కారాన్ని ములుగు పట్టణానికి చెందిన చల్లగురుగుల మల్లయ్య అందుకున్నారు. స్వామి వివేకానంద జన్మ దినం, భారత జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మల్లయ్యకు రాష్ట్ర స్థాయి రాణి రుద్రమదేవి ఉత్తమ సేంద్రీయ రైతు పురస్కారం-2025 అందజేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దేశవాళీ విత్తనాలతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 20 మంది రైతులను గుర్తించి శాలువా, ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సన్మానించారు. కాగా ఏ విధమైన రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడకుండా గోకృపామృతం, పచ్చిరొట్ట తదితర సేంద్రీయ ప్రకృతి పద్ధతులు పాటించి పండించిన వరి పంటతో అనారోగ్యం నుండి విముక్తి కలిగిన విషయాలను తెలుసుకొని ఆది గురు భారత సంఘం తనను సన్మానించినట్లు మల్లయ్య తెలిపారు. తనకు ఉన్న ఎకరం విస్తీర్ణంలో 15 రకాల దేశవాళీ వరి విత్తనాలతో ప్రకృతి వ్యవసాయం చేసి వివిధ రకాల విత్తనాలను అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు.

## మన సంస్కృతికి ప్రతీక సంక్రాంతి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆదివారం ఆయన జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆయన అన్నారు.

# గోదావరి జలాలకు పూజ చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, జనవరి 12(నినాదం ):** పాఖాల రైతులకు శ్రేయస్సు కోసం దబ్బవాగు వద్ద నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో పాకాల, రంగయ్య చెరువు ప్రాజెక్టు లకు గోదావరి జలాల తరలింపు కార్యక్రమం చేపట్టిందనారు. ఒక ఎకరం పంట ఎండి పోకుండా నీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కే దక్కుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు నీలాదీస్తారనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా డ్రామా ఆడుతున్నదన్నారు.పాకాల వాగు కింద 3 చోట్ల బ్రిడ్జిలు మంజూరు చేయిస్తే రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దన్నారు.నేను తెచ్చిన జీఓ లు దొంగవి అని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా గతంలో మంజూరైనా పనులు వెంటనే పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.పాకాల ఆయకట్టు రైతుల యొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండో పంటకు గ్యారెంటీగా సకాలంలో గోదావరి జిల్లాలు అందించే మహా సంకల్పంలో భాగంగా.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ గారి నాయకత్వంలో హరీష్ రావు గారు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న సందర్భంగా పాకాల,రంగయ్య చెరువు ప్రాజెక్టులకు గోదావరి జలాల తరలింపు ప్రక్రియను ప్రారంభించి,పూర్తి కూడా చేసి నీటి విడుదల చేసి వంద శాతం ఒక ఎకరం పంట కూడా ఎండకుండా నీరు అందించిన ఘనత గత బిఆర్ఎస్ పార్టీది, ఖానాపురం మండలం ప్రజా ప్రతినిధులకే ఘనత దక్కింది అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంత రైతులు,ప్రజలు నా వైపు చూడలేదు బాధాకరమైన విషయమే, అయినప్పటికీ కూడా ఆనాటి సంకల్పం ఈనాటి రైతులకు రెండో పంటకు ఉపయోగపడడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.రైతు భరోసా 15 వేలు ఇస్తామని 12 వెలకే పరిమితం చేసి రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ.. నేడు బోనస్ ఒక బోగస్ అయింది అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఊళ్లోకి వస్తే ప్రజలు నిలదీస్తారు అనే భయంతోనే రైతు భరోసా అని డ్రామా.. ఎన్నికలు అయిపోయాక అవన్నీ ఏమీ ఉండవు. పాకాల ఆయకట్టు రైతులు యొక్క క్షేమాన్ని కోరుతూ రెండో పంటకు ఉపయోగపడే విధంగా పాకాల చెరువుకు 3 టీఎంసీల నీళు ,,రంగయ్య చెరువు ప్రాజెక్టుకు 2 టీఎంసీల నీళ్లు అధికారికంగా కేటాయించబడినది.. మొత్తం కలిపి 5 టీఎంసీల నీళ్లతో 60 వేల ఎకరాల పంట పండించే అవకాశం ఉన్నది అన్నారు. అధికార పార్టీ నాయకులు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించండి,పాకాల నాయకట్టు పండే పంటకే , పండుతున్న పొలాలకే నీళ్లు ఇవ్వడమే కాకుండా ఖానాపురం ,నర్సంపేట, నల్లబెల్లి,దుగ్గొండి, చెన్నారావుపేట మండలంలో ఈ రెండు ప్రాజెక్టుల కింద ఎత్తైన ప్రాంతాలకు కూడా నీళ్ల అందించే సర్వే పూర్తయింది,రూట్ మ్యాప్ కూడా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ దగ్గర పెండింగ్ లో ఉంది అన్నారు. ఆనాడు పాకాల వాగు మీద 3 చోట్ల బ్రిడ్జిలు మంజూరు తీసుకొస్తే, టెండర్లు అయినటువంటి బ్రిడ్జిల టెండర్లను రద్దు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది.. టెండర్లు రద్దు కాకుంటే ఇప్పటివరకు బ్రిడ్జిలు కట్టడం పూర్తయిపోయేది అని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ టెండర్లు రద్దు చేయించడం ద్వారా అటు ఖానాపురం, చెన్నారావుపేట సంబంధించిన రైతులు పంట తీసుకురావాలన్న, కొనుగోలు కేంద్రాలకు వెళ్లాలన్న, యూరియా బస్తాలు మోసుకొని వెళ్లాలన్న, ట్రాక్టర్లు వెళ్లాలన్న, మహిళలకు,రైతులకు నడిచి వెళ్లాలన్న చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు.. ఇవన్నీ సమస్యలు దృష్టిలో ఉంచుకొని ఆనాడు ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారి దగ్గర ప్రత్యేక జీవో ద్వారా 3 బ్రిడ్జిలు మంజూరు చేయించడం జరిగింది..ఇప్పటి 14 నాలుగు నెలలు అవుతుంది కాంగ్రెస్ పార్టీ వచ్చి ఎందుకు పైసా పని కూడా జరగట్లేదు అని అన్నారు. అభివృద్ధి ఫలితాలు అందరివి, కాంగ్రెస్ రైతులు కూడా ఉంటారు వాళ్ల ఇబ్బంది నైనా గమనించి పనులు ప్రారంభించండి . మార్పులో భాగంగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ..మార్పు అంటే నియోజకవర్గానికి వచ్చిన నిధులన్నీ వెనుకకు వెళ్లడమేనా,మార్పు అంటే టెండర్ లైన పనులన్నీ రద్దు చేయడమా,మార్పు అంటే గతంలో ప్రారంభించిన ప్రారంభించిన పనులన్నీ రద్దు చేయించి మీ సొంత కాంట్రాక్టర్లకు మీ ఏజెన్సీలకు పనులు దక్కించుకోవడం అని అన్నారు.. ఆనాడు నేను తెచ్చిన జీవోలు అన్నీ దొంగ జీవోలు అని కాంగ్రెస్ పార్టీ మూరు?లు సోషల్ మీడియాలో , ప్రెస్ మీట్ లో దుష్ప్రచారం చేసినారు.. మరి ఈరోజు ఆ జీవోల పేరు మీదనే మీ సొంత ఏజెన్సీ అయినా శ్రీమాత కన్స్ట్రక్షన్ పేరుమీద వందల కోట్ల రూపాయల కాంట్రాక్టను దక్కించుకుంటున్నారు.. మేము తెచ్చిన జీవోలు అని దొంగ జీవోలు అయినప్పుడు మరి మీ ఏజెన్సీకి ఎలా వర్తిస్తుంది.. దుష్ప్రచారం అనేది ఏదో ఒక చోట నిర్ధారించబడుతుంది అన్నారు.. మేము తెచ్చిన నిధులతో కాంట్రాక్ట్ పనులన్నీ మీ సొంత ఏజెన్సీ మీద చేసుకుంటుంటే జీవోలు ఎలా చెల్లుబాటు అవుతున్నాయో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.. తాగునీటి రంగం విషయంలో డిబిఎం 38 ద్వారా 72 చెరువులను గుర్తించి ప్రత్యేక ఓటీల ద్వారా చెరువులను నీళ్లతో సమృద్ధిగా నింపడం జరిగింది.. వాటి మీద కూడా దృష్టి సారించండి అని అన్నారు.. పాకాల వాగు మీద 3 బ్రిడ్జిల పనులను త్వరలో ప్రారంభించి ఈ సీజన్లో పనులు పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు.. తద్వారా భూములకు రేట్లు పెరిగా అవకాశం ఉంది, ప్రజలకు సౌకర్యంగా ఉంటది, చెన్నారావుపేట , ఖానాపురం మండలాలకు కనెక్టివిటీ పెరుగుతది అని అన్నారు..ఈ విధంగా ఆలోచించి ముందుకు వెళ్లాలని సూచించారు..ఈ కార్యక్రమంలో చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి,పట్టణ పార్టీ అధ్యక్షులు,పట్టణ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ ,మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు,మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** వచ్చే నెల 12 నుండి 15 వరకు జరుగనున్న మినీ మేడారం జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రానున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని మంగళవారం సాయంకాలం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శభరీష్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న పనుల అంచనా వివరాలను మంత్రికి సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని అన్నారు. మినీ మేడం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజులుగా భక్తులు రాక పెరిగిపోయిందని, ఫిబ్రవరి మొదటి వారం నుండే భక్తుల తాకిడి అధికం కానున్న సందర్భంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారం జాతరకు వచ్చి అన్ని లింక్ రోడ్లను జనవరి 31 లోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అమ్మవార్లను భక్తులు దర్శించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుద్ధ్య లోపం జరగకుండా ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని డిపిఓను ఆదేశించారు. ఐదు రోజుల పాటు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతోపాటు, పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు వద్ద మహిళా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమే పనులను త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు.జిల్లా అధికారులు సమర్పించిన అంచనాల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని, జాతర విషయంలో జిల్లా యంత్రంగంతో పాటు ఐటిడిఏ అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని సమన్వయంతో జాతరను సక్సెస్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ ఈఓ రాజేందర్, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** సీపీఐ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు బిసి భవన్ కార్యాలయంలో బండి నర్సయ్య అధ్యక్షతన జరిగిన సిపిఐ జోనల్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ములుగు,వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, మండలాలలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు కార్మికులు, కర్షకులు,పేద, దిగువ మధ్యతరగతి ప్రజల కొరకు, విధ్యార్థులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల, మధ్యాహ్న భోజన వంట కార్మికుల, ఆశ, అంగన్వాడీ, తదితర వర్గాల ప్రజల కొరకు నిత్యం పోరాటాలు సాగిస్తున్న సిపిఐ పార్టీ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నికల్లో పోటీ చేస్తేనే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు అన్ని వర్గాల ప్రజలు కార్మిక వర్గ పార్టీకి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు, బూర్జువా వర్గ పార్టీలను మతత్వ పార్టీలను ఓడిస్తే నే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు,ఈ సమావేశంలో ముత్యాల రాజు, బండి నర్సయ్య, వడి సారయ్య, బందారి శ్రీనివాస్,యం డి,నాసర్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ యండి అంజద్ పాష, ఇంజం కొమురయ్య, జక్కుల అయిలయ్య, ప్రజాసంఘాల నాయకులు కొక్కుల రాజేందర్, తనుగుల రాజు, దాసరి సరోజన, దానం బిక్షపతి,మొలుగూరి రాంబాబు, రొంటాల రమేష్,తోట సంపత్, గుర్రం రమేష్, కొండ కుమార్, బోడ రఘు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** గ్రామీణ క్రీడలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు గుర్తింపు ఇస్తుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దనసరి సూర్య అన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో బాగంగా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెంలో జరుగుతున్నటోర్నమెంట్ కు ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం అబినందనీయమన్నారు. క్రీడాపోటీల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినా ఓడినా స్పిరిట్‌గా తీసుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన టోర్నమెంట్ ను అందరూ సంతోషంతో జరుపుకోవాలని అన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అండగా నిలుస్తానని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో కన్నాయిగూడెం ఎస్ఐ ఇనుగాల వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, జిల్లా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, కార్యదర్శి నేపాల్ రావు, కోశాధికారి అన్వేష్, జిల్లా జనరల్ సెక్రటరీ దుర్గం బైరేష్, కన్నాయిగూడెం మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, గోవిందరావు పేట మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ సునార్కని సాంబశివ, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చీదరి సుమన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గద్దం నాగేష్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, మైనారిటీ సెల్ అధ్యక్షులు యకూబ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్, క్రీడకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నర్సంపేట జనవరి12 (నినాదం న్యూస్ ) :** "ఎవ్వరు ఏ స్తితిలో ఉన్నా... ఎవ్వరు ఏ గమ్యం చేరినా... కలిమిలోనైనా లేమిలోనైనా కలకాలం కలిసుందామని ఒకరికొకరు చెప్పుకునే రోజు ఈ రోజు ఇదే ... ఇదే ... పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ నం ".వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలోని హైస్కూల్ నందు 1979 - 80 పదవ తరగతి బ్యాచ్ (46 ఏళ్ళ క్రితం ) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మెళనం ఖానాపురం హైస్కూల్ నందు అదివారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. నాటి విద్యాబోధన తోనే నేటి ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువర్యులను కొనియాడారు. పూర్వ విద్యా ర్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులను శాలువాలు ,జ్ఞాపికలతో ఘనం గా సన్మానించారు. 46 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**మంగపేట, జనవరి 12 ( నినాదం న్యూస్ ) :** స్వామి వివేకానంద జయంతి వేడుకలను బిజెపి మండల అధ్యక్షులు రావుల జానకి రావు ఆధ్వర్యంలో ఆదివారం మంగపేట మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రావుల జానకి రావు మాట్లాడుతూ యువతపై అత్యంత ప్రభావం చూపిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని అన్నారు. స్వామి వివేకానంద పుట్టినరోజును ప్రతి ఏటా జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**నర్సంపేట, జనవరి 12(నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సూచనలతో ఆదివారం నర్సంపేట పట్టణంలో స్వామి వివేకానందుని జయంతిని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని ఘనంగా జరిగింది. మొదట వివేకానందుని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.అనంతరం రాణా మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహం లేకపోవడం శోచనీయమన్నారు. వివేకానందుని జన్మదినమైన జనవరి 12 ను భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజనదినోత్సవం గా జరుపుకుంటారని పేర్కొన్నారు .పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనేనన్నారు.కెరటం నాకు ఆదర్శం లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తుందన్నారు.స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన వ్యక్తి వివేకానందుడు. బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తి మంత్రాలన్నారు.19వ శతాబ్దపు చివర్లో హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపిన ఘనత వివేకానందునీకే దక్కుతుందని ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వద్దేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి ,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గద్దం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, కౌన్సిలర్ గోల్యా నాయక్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బానోతు వీరన్న,సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, చిలువేరు అన్వేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూనె రంజిత్, నర్సంపేట పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, దుగ్యాల సమ్మయ్య, కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేందర్, ముత్యం శ్రీనివాస్, తౌటం నిశాంత్, వరంగటి రాజకుమార్, ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, నర్సంపేట రూరల్ ప్రధాన కార్యదర్శి రాము, నర్సంపేట పట్టణ బూత్ అధ్యక్షులు బూరుగు సాయి రాజు, అబ్బర బోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ యువ రైతు పురస్కారం అందుకున్న ప్రవీణ్ పటేల్



**మహేశ్వరం, జనవరి 12 (నినాదం న్యూస్):** జూబ్లీహిల్స్ రూట్స్ కాలేజీ ఆడిటోరియంలో ఘనంగా యువ రైతు పురస్కార కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతులమీదుగా ఉత్తమ యువ రైతు పురస్కారం ఇమ్మడి ప్రవీణ్ పటేల్ అందుకున్నారు. శనివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువ దినోత్సవం సందర్భంగా సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ రైతు పురస్కార కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామానికి చెందిన ఇమ్మడి ప్రవీణ్ పటేల్ ఉత్తమ యువ రైతు పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,రూట్స్ కాలేజీ అధినేత భిక్షపతి పడాల పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాల వచ్చిన యువ రైతులకు పురస్కారాలు అందజేశారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ యువ రైతులు సంఘటితం అయి కొత్త రకపు వ్యవసాయాన్ని చేయాలని సూచించారు.భిక్షపతి పడాల మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భావి తరాలకు శుభ పరిణామం అని సందేశం వ్యక్తం చేశారు. సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ అధ్యక్షుడు రవీందర్ ర్యాడ మాట్లాడుతూ దేశమంటే మట్టి ,మనుషులు మాత్రమే కాదు యువకులు,రైతులు అని,యువకులు రైతులుగా మారి వ్యాపార దోరణిలో బంగారాన్ని పండిస్తే మన దేశం విశ్వ గురువుగా మారుతుంది ఆశాభావం తెలియజేశారు.సంస్థ ఉపాధ్యక్షుడు ఆర్మూర్ శ్రవణ్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు, యువ రైతులంతా జై జవాన్, జై కిసాన్ అనే నినాదం తో ముందుకు సాగాలని పిలుపు నీ ఇచ్చారు, అలాగే జనవరి 12 తేదీని కేంద్ర ప్రభుత్వం యువ రైతు దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.బీసీ రాష్ట్ర యువ నాయకుడు రాజేష్ శామీర్ పెట్ మాట్లాడుతూ యువకులు సరైన దిశలో నడవాలని కోరారు. కార్యక్రమంలో పురస్కారాలు పొందిన యువ రైతులు ముఖ్య అతిథులతో వారి వ్యవసాయం గురించి చర్చ జరిగింది ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్దలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**కొడంగల్, జనవరి 12 (నినాదం న్యూస్):** కొడంగల్ పురపాలక పరిధిలోని పాతకొడంగల్ తండాకి చెందిన రమణిబాయి అకాలమరణం చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అంత్యక్రియలకు తనవంతు ఆర్థిక సాయం చేసి మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మెగావత్ శంకర్ నాయక్,శ్రీను, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

- అలరించిన విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శన






**చేవెళ్ల, జనవరి12 (నినాదం న్యూస్):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ సత్య సాయి గ్రామ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. చక్కెర పొంగలి పొంగలి, భోగి మంటలు, ఎడ్లబండ్ల రైట్స్ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంస్కృతి సంస్కృతిక ప్రదర్శనలో అలరించారు. అనంతరం పతంగులు ఎగురవేస్తూ సందడి చేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్లు అప్పల నాయుడు, బి స్వరూప్ రెడ్డి, నాగరాజు, బచ్చు శ్రీనివాస్, వీరబొమ్మ శ్రీనివాస్, వినోద్ సేథ్ , ఎం బంగారయ్య పిల్లలకు, ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది, వారి కుటుంబ సభ్యులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగలు భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని కొనియాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాల గొప్ప తనాన్ని తెలియజెప్పాలన్నారు. వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు కృషి చేసిన విద్యార్థులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డా. అరుణ్ మోనీ శ్రీమతి పి.స్నేహలత నేతృత్వంలో స్టాఫ్ సెక్రటరీలు కునా బెహ్రా, శ్రీమతి కె సంగీత, శివరామ్, సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందుడు ప్రసిద్ధిగాంచిన హిందూ యోగి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి, జనవరి 12 (నినాదం న్యూస్):** ఆదివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాల్లో యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద గారి జన్మదినం సందర్భంగా అధికారులు మరియు జిల్లా యువజన నాయకులతో జిల్లా కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి అందరికీ శుభాకంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. అని ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు అన్నారు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. అతిపిన్న వయస్సులోనే రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు నేటి యువతరం వారి భావనలు ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ముందు ఉంటున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఐద్వా, డీవైఎఫ్ఐ సీఐటీయూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు







- విజేతలకు బహుమతులు అందజేత

**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా, డివైఎఫ్ఐ, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లో ఎన్ వి భాస్కరరావు కార్మిక కేంద్రం సిఐటియు కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్, ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం ఐద్వా డివైఎఫ్ఐ, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ మహిళల మానసిక ఉల్లాసానికి, వాళ్లలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసం ఒక ప్రయత్నం జరుగుతుందని అన్నారు. మహిళలపై జరుగుతున్న హింస, హత్యలు, హత్యాచారాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో సమానంగా అన్ని హక్కులు కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో సంజయ్ గాంధీ నగర్, షాపూర్ నగర్, న్యూ షాపూర్ నగర్, కళావతి నగర్ లకు సంబంధించిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. అనంతరం గెలుపొందిన వాళ్లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇత్బుల్లాపూర్ మండల నాయకులు పసుల అంజయ్య మండల కోశాధికారి కుమ్మరి శీను, కరుణాకర్, మహిళా సంఘం మండలం నాయకులు జమున సిమ్రానీ, డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు నాయకులు బి శ్రీనివాస్, కే సైదులు మైసయ్య, మందాటి నవీన్, సిపిఎం పార్టీ మండల నాయకులు బి సత్యం, జి వెంకన్న పి శంకర్, డి కరుణాకర్, ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కే లక్ష్మి సింధు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకం

- మాజీ ఎమ్మెల్యే రత్నం
- చేవెళ్లలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**చేవెళ్ళ, జనవరి 12(నినాదం న్యూస్):** స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని అయన ఆశయాల కోసం పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని చేవెళ్లలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం హాజరై స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. దేశ భవిష్యత్తులో యువత పాత్ర కీలకమన్నారు. స్వామి వివేకానంద ఆనాడే ఉక్కు నరాలు, ఇనుప కండరాలు, వజ్రసంకల్పం గల 100 మంది యువకులను ఇస్తే దేశ చరిత్రనే మారుస్తాం అని చెప్పారని, ఇలాంటి మాటలు ఎన్నో చెప్తూ మన దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత స్వామి వివేకానంద అని గుర్తుచేశారు . భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింపచేయడంలో యువశక్తిని చైతన్యపరచడంలో వివేకానందుని కృషి అమూల్యం, అని తరసాధ్యమని, ఆయన ప్రవచనాలు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నాయని అన్నారు. వివేకానందుని స్ఫూర్తి బాటలో నడుస్తూ ఈ దేశ ఔన్నత్యాన్ని గౌరవాన్ని కాపాడడం కోసం, యూవత శక్తిని జాగృతం చేస్తూ ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని అన్నారు. భారతీయతత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలిగేలా, వివేకానంద స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపేలా యూవత, విద్యార్థులు పని చేయాలని, దేశ సంస్కృతి సాంప్రదాయం కాపాడవలసిన బాధ్యత యువతపై ఎంతగానో ఉందన్నారు. అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్ రెడ్డి, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి, మల్లారెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ యాదవ్, ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్, నాయకులు గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, బొబ్బిలి కుమార్, చేగూరి ప్రవీణ్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, త్రినేత్ర, జయసింహారెడ్డి, పెద్దోళ్ల కృష్ణ, ఎదిరే రమేష్, సామ కృష్ణారెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, శ్రీతంరెడ్డి, అభిలాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ రావుల శేషగిరి జన్మదిన వేడుకలు







- డివిజన్‌లోని పలు ప్రాంతాలలో అల్పాహారం పంపిణీ
- డాక్టర్ మచ్చేందర్ హాస్పిటల్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు



**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, పార్టీ ముఖ్య నేతలతో కలిసి డివిజన్ లోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. రావుల శేషగిరి జన్మదిన వేడుకల్లో భాగంగా శ్రీ రాం నగర్, దేవేందర్ నగర్, లెనిన్ నగర్, చంద్రగిరి నగర్ ప్రాంతాలలో అల్పాహారం పంపిణీ చేశారు. దేవేంద్ర నగర్ చౌరస్తాలోని డాక్టర్ మచ్చేందర్ హాస్పిటల్ వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కార్పొరేటర్ రావుల శేషగిరి పాలనా దక్షితపై అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రజలకు ఉన్న నమ్మకమే గత రెండు దశాబ్దాలుగా పాలకుడుగా కొనసాగుతున్నారని స్థానిక పార్టీ ముఖ్య నేతలు పేర్కొన్నారు. రావుల శేషగిరి జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి మాలధారణలో ఉండి శబరిమల యాత్రలో ఉన్నా కానీ ఆయన అభిమానులు జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని ఇది ఆయన పాలన దక్షతకు నిదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు మురళీకృష్ణ, సీనియర్ నాయకులు జగదీష్ గారు, నరేష్ గౌడ్ గారు, రిషి రావుల గారు, పాండు గారు, రవి కాంత్ గారు పాపని కృష్ణ గారు, డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్ గారు, మహిళా మహిళా నాయకురాలు అన్నపూర్ణ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయం





- రంగారెడ్డి నగర్‌లో ఘనంగా వివేకానంద జయంతి



**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ 127డివిజన్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం ఈనాటి యువతరానికి మార్గదర్శకం అన్నారు. స్వామి వివేకానంద జయంతిని నేషనల్ యూత్ డే గా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం స్వామి వివేకానంద జయంతిని పునస్కరించుకొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు వల్లెపు వేణు, మోతే శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, రమేష్ ముదిరాజ్, వేణు, రాకేష్, తోకల శ్రీను, జ్ఞానేశ్వర్ రెడ్డి, సుధాకర్, యాదిరెడ్డి, మల్లేష్, ప్రవీణ్, రఘు, నర్సింహా, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం బహు మధురం

- ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



**కొడంగల్, జనవరి 12 (నినాదం న్యూస్):** దుద్యాల మండలంలోని హకింపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004- 2005లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా సుమారు 30 మంది విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత తమ పూర్వపు పాఠశాలకు వచ్చి, ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకుంటూ,తమ బాల్యం లోని అనుభవాలు నెమరు వేసుకున్నారు ప్రస్తుత వారి జీవన స్థితిగతులు,యోగ,క్షేమాలు తెలుసుకొని,రోజంతా ఆనందంగా గడిపి,సహపంక్తి భోజనం చేశారు.ఆనాడు వారికి బోధించిన ఉపాధ్యాయులను ఆత్మీయంగా పలకరించి,వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు,సంపత్ కుమార్,రాజ్యలక్ష్మి,లావణ్య, రాజవర్ధన్ రెడ్డి,విద్యాసాగర్, విద్యార్థులు ప్రభాకర్ గౌడ్, మల్లేష్ యాదవ్,సురేష్,శ్రీశైలం,కృష్ణ, రవి,బుగ్గప్ప,లక్ష్మణ్,దశరథ్, వేణుగోపాల్,లక్ష్మి,రాములమ్మ, శ్వేత,కరిమునిసాబేగం,విజయ కుమారి,శ్రీలత,శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు చేపట్టాలని కొలను హనుమంతరెడ్డికి వినతి





**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం125 డివిజన్ పలు ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందజేశారు. అందులో భాగంగా సుభాష్ చంద్ర బోస్ నగర్ "ఎ", "బి", రోడ మేస్త్రి నగర్. "బి", శ్రీ రామ్ నగర్ "ఎ", బేకర్ గడ్డ వాసులు సీసీ రోడ్ తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అందుకు కొలను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎండి లయక్, కాలనీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాను

- ఎమెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అందుకు శంబిపూర్ రాజు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కరిస్థానని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుకు పలువురు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆడపిల్లల పెళ్ళికి అండగా ఉంటా

**-అన్నా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు**

**-పోస్టర్ ఆవిష్కరించిన టీపీసీసీ మెంబర్**

**-సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టిన పత్తి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్) :** నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆడపిల్లల పెళ్ళికి అండగా ఉండాలనే సంకల్పంతో వివాహ సమయంలో పుస్తే మట్టెలు నూతన వస్త్రాలు అందించి వారి వివాహానికి అండగా నిలుస్తానని కాంగ్రెస్ నేత టిపిసిసి సభ్యులు అన్నా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం జమ్మికుంట లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అన్నా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు పిసిసి సభ్యులు అన్నా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి తెలిపారు. తన తండ్రి జ్ఞాపకార్థం అన్నా చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నిరుపేదలకు వివాహాలు చేయడంతో పాటు పుస్తెలు, మట్టెలు, వివాహ దుస్తులు అందజేయడంతో పాటు భోజనం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణంలో రెండు అంబులెన్సను ఏర్పాటు చేయడంతో పాటు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఫ్రీజర్లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రానున్న ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకొని ప్రతి మండలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామని తమ కుటుంబ సభ్యుల సహకారంతో చారిటబుల్ ట్రస్ట్ ను ముందుకు తీసుకుని వెళ్తామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా సమాజ సేవ చేయాలని ఒక దృఢ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపిల్లలకు ఒక తోబుట్టువుగా అండగా నిలుస్తానని అంతేకాకుండా త్వరలో ప్రారంభించ బోయే అంబులెన్స్ ల ద్వారా ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, రాజిరెడ్డి ,స్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక శారీరక ప్రశాంతత

**-జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్):** క్రీడలతో శారీరక దారుఢ్యం పెరగడంతోపాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారంవీణవంక మండల కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత చదువుతోపాటు క్రీడా రంగాల్లో కూడా రాణించాలని ఆయన సూచించారు. క్రీడలతోనే మానసిక శారీరక ప్రశాంతత ఉంటుందని ఆటలతోని మనసు ఉత్సాహంగా ఉల్లాసంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వీణవంక మాజీ సర్పంచ్ నీల కుమార్ స్వామి, వీణవంక టౌన్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొని వేడుకను మరింత పురోగమింపజేశారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించి, క్రీడలు ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర వహిస్తాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు.

## డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి

**-నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో ముందుంటా**

**-పట్టభద్రులారా ఆలోచించి అవకాశం ఇవ్వండి**

**-బెజ్జంకి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జనవరి 12 (నినాదం న్యూస్):** రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగ రూపకల్పనలో ముందు ఉంటానని కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. ఆదివారం బెజ్జంకి మండల కేంద్రంలో పట్టబద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి గన్నేరువరం – బెజ్జంకి మండలాలకు చెందిన 500 మంది యువత బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మొదటగా స్వామి వివేకానంద,చాకలి ఐలమ్మ మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రి బాయి పూలే,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు.. అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ బెజ్జంకి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు తో పాటు స్థానిక యువత ఉపాధి అవకాశాల కోసం పాలిటెక్నిక్ మరి యు ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయిస్తానని పేర్కొన్నారు.. బెజ్జంకి మండల కేంద్రంలో స్టడీ సెంటర్ ను లైబ్రరీని ఏర్పాటు చేసి నిపుణులైన ట్యూటర్లను నియమించేందుకు నాణ్యమైన కోచింగ్ అందించేందుకు కృషి చేస్తానని అన్నారు .ఒక మంచి సంకల్పంతో ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే నిరుద్యోగ భద్రుడా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలు చేయిస్తానని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ అమలు అయితే ఏడాదిలోపు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు భారీ ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఆన్ లైన్ యాప్ లో 55 పోటీ పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ ఉంటుందని పేర్కొన్నారు.క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేసుకున్నట్లయితే ఐఏఎస్ నుండి పోలీస్ కానిస్టేబుల్ వరకు, టెట్,డీఎస్సీ కోచింగ్ గ్రూప్ 1,గ్రూప్ 4 నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ వీడియో లెసన్స్ డౌట్ సెషన్స్ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పరిష్కారంతోపాటు. విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కె రవీందర్ సుధాకర్ రెడ్డి, భువనగిరి మహేందర్ , బోనగిరి రూపేష్ , సంఘం మధు సాన గుండా రజనీకాంత్ లింగాల శ్రీనివాస్, కొత్తొల్ల రాజకుమార్, సతీష్, పలు యువజన సంఘాలు కుల సంఘాలు , విఎన్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు



**కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్):** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక, సమీక్ష సమావేశం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజ రైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చరిత్రలో నిలిచిపోనున్నాయని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి యోగ్యమైన భూమికి పంట వేసినా, వేయకపోయినా సంవత్సరానికి రూ.12000 రైతు భరోసా ఇవ్వనున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ. 7500 కోట్ల రైతు భరోసా సొమ్ము రైతుల అకౌంట్లో వేసామని తెలిపారు. రైతు భరోసా పథకం అమలుపై క్యాబినెట్ సబ్ కమిటీ వేసి అన్ని జిల్లాలు పర్యటించి రైతు భరోసా విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రోడ్లు, రియల్ ఎస్టేట్ స్థలాలు, సాగుకు యోగ్యంలేని భూములకు రైతు భరోసా ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇస్తామని తెలిపారు. వ్యవసాయ కూలీలు గత సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు ఉపాధి హామీ పథకం పని చేసి ఉండాలని తెలిపారు.

# గొర్రెపాటి మాధవరావు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం

- **సామాజిక మార్పు కోసం ఆరాటపడిన వ్యక్తి గొర్రెపాటి**
- **మాధవరావు సంస్మరణ సభలో వక్తలు**




**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్):** 2024 డిసెంబర్ 28 న నిజామాబాదులో మరణించిన మానవ హక్కులనేత గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభను జమ్మికుంటలో మానవ హక్కుల వేదిక వివిధ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో చాణిక్య డిగ్రీ కళాశాలలో ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతయ్య తో పాటు పలువురు వక్తలు మాట్లాడుతూ సామాన్య ప్రజలను ప్రేమించి, సామాజిక మార్పు కోసం ఆరాటపడి, హక్కుల రంగంలో తుది శ్వాస వరకు పని చేసిన గొర్రెపాటి మాధవరావు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం అని వక్తలు కొనియాడారు. మాధవరావు 40 సంవత్సరాలుగా హక్కుల రంగంలో పనిచేస్తూ, మానవ హక్కుల వేదిక లో 2017 నుండి 2022 వరకు రెండు పర్యాయాలు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. హక్కుల సాంస్కృతిని సమాజంలో పెంచడమే కాకుండా, అనేక పుస్తకాలను రచించారు. తత్వశాస్త్రం పైన, హక్కుల అమలు పైన, రాజ్యాంగం పైన అనేక రచనలు చేశారు. చైనా ప్రజల సాహిత్యాన్ని ఇంగ్లీష్ నుండి అనువాదం చేసి తెలుగులోకి తెచ్చారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన మూడు ఎన్కౌంటర్లలో పోలీసులపై కేసులు వేయించి పోలీసుల చేత బాధితులకు ఆర్థిక పరిహారం ఇప్పించారు. పెద్దపెల్లి జిల్లా బొంపల్లిలో దళిత కుటుంబంపై పోలీసుల అత్యాచారానికి స్పందనగా కేసులు నడిపి, ఇద్దరు ఎస్సైలను సస్పెండ్ చేయించారు. విద్యార్థి దశలోనే సామాజిక కార్యాచరణలోకి వచ్చిన మాధవ రావు 67 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచే వరకు ప్రజలతోనే ఉన్నారు. మాధవ రావు స్ఫూర్తి హక్కుల రంగంలో సామాజిక, రాజకీయ రంగంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ సంస్మరణ సభకు కరీంనగర్ జిల్లా మానవ హక్కుల వేదిక శాఖ అధ్యక్షులు వి సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పందిళ్ళ రంజిత్ కుమార్, తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం, మోహన్, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డె సమ్మయ్య, మొగిలయ్య, భారత్ బచావో నాయకులు సదానందం, కవి అవినాష్, డిటిహెచ్ నాయకులు నరహరి, కిషోర్ ఇతరులు పాల్గొన్నారు.

## భారతీయ యువతర వీరుడు స్వామి వివేకానంద



**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్):** భారతీయ యువతర వీరుడు ఆధునిక భారత జాతీయవాదానికి పితామహుడు భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహనీయుడు వివేకానందస్వామి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున వివేకానంద స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి విగ్రహానికి పూలమాలు వేసి ఘన%శీ%గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 12న స్వామి వివేకానంద పుట్టినరోజు సందర్భంగా భారతీయులు ప్రతి ఏడాది జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడన్నారు. ముఖ్యంగా 1893లో చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సభలో స్వామి వివేకానంద చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తాయన్నారు. స్వామి వివేకానంద ప్రసంగం పాశ్చాత్య ప్రపంచానికి హిందూ తత్వశాస్త్రాన్ని పరిచయం చేసిందన్నారు. తన పుస్తకాలలో ప్రాపంచిక సుఖాలు,అనుబంధాల నుండి మోక్షాన్ని పొందటానికి నాలుగు మార్గాలను వివరించారని, అవేరాజయోగం, కర్మయోగం, జ్ఞానయోగం, భక్తియోగమన్నారు. వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ అధ్యక్షులు జీడిమల్లేష్, మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు ,జిల్లా కౌన్సిల్ మెంబర్ దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి,కంకణాల రామారెడ్డి, రాజేష్ ఠాకూర్, కైలాష్ కోటి గణేష్, ఇటికాల స్వరూప, మోతే స్వామి, గండికోట సమ్మన్న,గిరవేణి విజేందర్, మోడం రాజు, రాకేష్ ఠాగూర్, కొమ్ము అశోక్,గర్రెపల్లి నిరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి



**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్):** పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కనీస వేతనం రూ 26 వేలు నిర్ణయించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆదివారం పెరుగు అశోక్ అధ్యక్షతన గ్రామపంచాయతీ యూనియన్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పండుగ పూట కూడా గ్రామపంచాయతీలో వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని, మండల అధికారులకు కార్మికులతో పనులు చేయించుకునే దానిమీద ఉన్న శ్రద్ధ వేతనాలు చెల్లించడంలో మాత్రం నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. ఒకపక్క పంచాయతి రాజ్ శాఖలో, వందల కోట్ల నిధులు మూలుగుతున్నప్పటికీ, కొన్ని గ్రామపంచాయతీలో మాత్రం రెండు నెలల నుండి ఆరు నెలల వరకు జీతాలు పెండింగ్ పెడుతున్నారని, సంక్రాంతి పండుగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం జనవరి ఒకటో తేదీనే పంచాయతీ కార్మికులకు నేరుగా జీతాలు అకౌంట్లో పడతాయని చెప్పి, ఆచరణలో మాత్రం అమలు కావడంలేదని, పంచాయతీ కార్మికులకు పర్మనెంట్ చేసేంతవరకు, కనీస వేతన రూ26,000 ఇచ్చే అంతవరకు, మల్టీ పర్పస్ జీవోను రద్దుచేసి కేటగిర్ల వారిగా పనులు చేపించేంతవరకు,, ప్రమాదవశాస్తూ మరణించిన కార్మికుల కుటుంబాన్ని పది లక్షలు అందించాలని, తదితర డిమాండ్లు పరిష్కారం చేసేంతవరకు, దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మ్యాకమల్ల రాము, కుమార్, సారయ్య, కే ఆదిరెడ్డి, సంపత్, భద్రయ్య, రమేష్, రవి, సతీష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం శిష్యుడికి జిల్లా ఆర్టీఏ అధికార బాధ్యతలు



**కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకొని 15 సంవత్సరాల నుంచి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కీలక బాధ్యతలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ కు అరుదైన దక్కింది తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబెర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒక పక్క జిల్లా యువజన కాంగ్రెస్ నాయలకు మరో పక్క నిరుద్యోగలకు అండగా ఉంటూ మరో పక్క తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీని భుజస్కందాల పైన వేసుకొని కాంగ్రెస్ పార్టి అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారు, తన కష్టాన్ని, పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించి మొదటి నుంచి పొన్నం అనుచరుడుగా నమ్మిన బంటుగా అనేకమంది యువ కార్యకర్తలలో తనదైన ముద్ర వేసుకున్న పడాల రాహుల్ కి పదవి వరించింది. పడాల శంకరయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు , చెంజర్ల మాజీ సర్పంచ్ ప్రథమ పుత్రుడు పడాల రాహుల్ . 2008 లో తన గురువు పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తో ఎన్ఎస్యూఐ లో తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన పడాల రాహుల్ , అంచెలు అంచెలు గా ఎదుగుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో అటు రాష్ట్రం కోసం ఇటు ఎన్ఎస్యుఐ లో ఉంటూ విద్యార్థుల సమస్యల పై పోరాటం చేస్తూ 2014 ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షునిగా అనేక విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కై పోరాటం చేశారు. లోకసభ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా 2018- 2020 వరకు పని చేశారు. ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ,తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , చొప్పదండి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం , మనకొండూర్ ఎంఎల్ఏ కవంపల్లి సత్యనారాయణ , కరీంనగర్ పార్లమెంటు ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హుజురాబాద్,. కరీంనగర్ ఇన్చార్జిలు ప్రణవ్, శ్రీనివాస్ , కష్ట కాలం లో తన వెంట నడిచిన యువజన కాంగ్రెస్ కార్యకర్తల కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జమ్మికుంటలో ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వయనాడు ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు ఒకరికొకరు కేక్ తినిపించుకొని ప్రజలకు కేక్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అద్యక్షులు సదయ్య మాట్లాడుతూ ప్రియాంక గాంధీ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టి వారి నానమ్మ లాగా దేశానికి సేవ చేయాలని వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్, ఎర్రం సతీష్ రెడ్డి, మొహమ్మద్ సజ్జు, ఐత రమేష్, బుర్ర కుమార్ గౌడ్, దొంగల భాస్కర్, తోట స్వప్న, పిడుగు భాగ్య, పొనగంటి విష్ణువర్ధన్, గుల్లి జపాన్య, పనికిల శ్రీకాంత్, కొలుగూరి శ్రీనివాస్, పొనగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్నోలో జరిగిన అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలిచిన తెలంగాణ జట్టు



**కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్):** లక్నోలో జరిగిన అండర్ 19 విభాగము అండర్ 15 విభాగంలో ప్రతిభ కనబరిచిన వాల్మీకి నందిని విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ యాదగిరి శేఖర్ రావు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎర్రం రాజిరెడ్డి ఈరోజు నగరానికి చేరుకున్న వారిని అభినందించిన వారిలో నగవత్ అన్వేష్ నాయక్, మాలోత్ రాజేష్ నాయక్, గూగులోత్ ఆకాశ నాయక్, బుక్య అజయ్ నాయక్, గూగులోత్ సంజయ్ నాయక్ అండర్ 15 విభాగంలో లౌద్య.సుకుమార్ టి. శ్రీ వర్ధన్ రన్నారపుగా నిలిచారు.

## కష్ట పడ్డ కార్యకర్తకు వరించిన పదవి

**-జిల్లా అధ్యక్షులు పంజలా కృపసాగర్**



**కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్):** కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ కు తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా నియమించడం పట్ల యువజన కాంగ్రెస్ నాయకుల సంబరాలు, జరిపారు.గత 15 సం,, గా పార్టీ కోసం విద్యార్థి గళమై , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కీలక పాత్ర పోషించి , పార్టీ కష్ట కాలంలో యువ కార్యకర్తలకు అండగా ఉంటు ఆనాటి బిఆర్ ఎస్, బిజెపి ప్రభుత్వాల ప్రజవేతిరేకత నిర్ణయాలపై నిరంతరం పోరాటం చేసిన పడాల రాహుల్ కు తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా ప్రభుత్వం నియమించడం పట్ల యువజన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ నియోకవర్గ అధ్యక్షులు పంజాల కృపా సాగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని స్థానిక తెలంగాణ చౌక్ వద్ద సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పడాల రాహుల్ నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ , మనకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు అట్లా అనిల్ ముదిరాజ్, చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు వోడ్నాల యజ్ఞేశ్ పటేల్ యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగపూర్‌లో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**-ఉత్సాహంగా పాల్గొన్న యువతులు మహిళలు**



**జమ్మికుంట, జనవరి 12 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామంలో ఆదివారం భోగి పండుగ సందర్భంగా యువనాయకులు వోడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావణ్య, సింగాపూర్ మాజీ సర్పంచ్ మంద మంజుల సి ఎ గుడిపాటి లలిత, పద్మ మహిళా సంఘం అధ్యక్షులు అన్నపూర్ణ బహుమతులు అందజేశారు. ప్రణవ్ బాబు ఫోన్లో అందుబాటులోకి వచ్చి రామ మహిళలకు అనంతరం ఆయన మాట్లాడుతూ, సంస్కృతీసంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. తెలియజేశారు. మహిళలు ఉదయం పూట ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమన్నారు. దీంతోపాటు మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యాయతకు నిదర్శనమన్నారు. మన తెలంగాణ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని తెలిపారు. సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదపడుతాయని తెలియజేశారు.

# డార్క్ చాక్లెట్లను తరచూ తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?



చాక్లెట్లు అంటే ఇష్టం ఉండనిది ఎవరికి చెప్పండి. చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది వాటిని ఇష్టంగా తింటారు. అయితే చాక్లెట్లలో అనేక రకాలు ఉంటాయి. కానీ డార్క్ చాక్లెట్లు మాత్రం ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిల్లో కొకొవా అధికంగా ఉంటుంది. చక్కెర స్థాయిలు తక్కువగా ఉంటాయి. అలాంటి చాక్లెట్లను తింటే మన ఆరోగ్యానికి మేలు జరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్లలో అనేక పోషకాలు ఉంటాయి. పలు విటమిన్లు, మినరల్స్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. కనుక డార్క్ చాక్లెట్లను తరచూ తింటే ఆరోగ్య పరమైన లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. డార్క్ చాక్లెట్లను తింటే అసలు ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**గుండె పోటు వచ్చే చాన్స్ తగ్గుతుంది..**

డార్క్ చాక్లెట్లలో ఫ్లేవనాల్స్ అనబడే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెకు ఎంతగానో మేలు చేస్తాయి. రక్తనాళాలను ప్రశాంత పరుస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. దీని వల్ల వాపులు తగ్గుతాయి. దీంతో గుండె పోటు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనం ప్రకారం డార్క్ చాక్లెట్లను తరచూ తినే వారిలో గుండె పోటు వచ్చే చాన్స్ 37 శాతం వరకు తక్కువగా ఉంటుందని తేల్చారు. అలాగే గుండె జబ్బులు వచ్చే అవకాశాలు 29 శాతం వరకు తగ్గుతాయని చెప్పారు. కనుక డార్క్ చాక్లెట్లను తరచూ తింటుంటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**అధిక కొలెస్ట్రాల్..**

ప్రస్తుతం చాలా మంది అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే డార్క్ చాక్లెట్లను తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడైంది. డార్క్ చాక్లెట్లలో ఉండే కొకొవా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని తేల్చారు. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయని వారు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారికి డార్క్ చాక్లెట్లు ఎంతో మేలు చేస్తాయని వారు అంటున్నారు. వీటిని తింటే డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడైంది. డార్క్ చాక్లెట్లను తినడం వల్ల ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులోకి వస్తుంది.

**మూడ్ మారుతుంది..**

డార్క్ చాక్లెట్లు ప్రీ బయోటిక్ ఆహారం జాబితాకు చెందుతాయి. అందువల్ల వీటిని తింటే జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. డార్క్ చాక్లెట్లను తింటే మూడ్ మారుతుంది. ఒంటరితనం ఫీల్ అయ్యే వారు డార్క్ చాక్లెట్లను తింటే డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి నుంచి బయట పడవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. డార్క్ చాక్లెట్లను తింటే డిప్రెషన్ బారిన పడిన వారిలో 85 శాతం మేర ప్రభావం చూపిస్తాయని తేలింది. కనుక మూడ్ బాగా లేనివారు, ఒత్తిడి, ఆందోళన ఉన్నవారు డార్క్ చాక్లెట్లను తింటుండాలి. ఇక వీటిని తింటే శరరీంలో న్యూరాన్లు సైతం యాక్టివ్ అవుతాయి. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. బద్ధకం పోతుంది. ఇలా డార్క్ చాక్లెట్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

అవని

## డేట్స్ తినడం వల్ల ఆరోగ్యానికి కలిగే అద్భుత ప్రయోజనాలు



డేట్స్ తినడం ద్వారా ఆరోగ్యానికి అనేక లాభాలున్నాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. డేట్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యం, కంటి సమస్యలు, కేన్సర్ రాక తగ్గించడంలో సహాయపడతాయి. డేట్స్‌లో కాపర్, మాంగనీస్, సెలీనియం వంటి ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. ఫైటో హార్మోన్లు చర్మానికి సహజ మెరుపు తెచ్చి అందాన్ని పెంచుతాయి. ప్రతి రోజూ రెండు డేట్స్ తినడం

డేట్స్ తినడం వల్ల ఆరోగ్యానికి కలిగే అద్భుత ప్రయోజనాలు డేట్స్.. పోషకాలు కలిగిన పండ్లలో ఇవి కూడా ఒక్కటి. వీటిని తినడం ద్వారా చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. చాలా రకాలుగా కూడా ఫుడ్ డైట్ లో యాడ్ చేసుకొని తింటారు. ఇవి తినడం ద్వారా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మీ ఎముకలు కూడా చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. స్కిన్ కి కూడా చాలా మంచిది. ప్రతి రోజు రెండే రెండు డేట్స్ తినడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**జీర్ణవ్యవస్థకు డేట్స్**

డేట్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించి జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. అజీర్ణం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఈ విధంగా, రోజూ రెండు డేట్స్ తినడం శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడుతుంది.

**పలు వ్యాధుల నుండి రక్షణ**

డేట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర కణాలను రక్షించి గుండె ఆరోగ్యం, కంటి ఆరోగ్యం, కేన్సర్ రాక తగ్గించడంలో సహాయపడతాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

**డయాబెటిస్‌కి డేట్స్‌తో చెక్**

డేట్స్ తీయగా ఉన్నప్పటికీ డయాబెటిస్ ఉన్నవారు కూడా తినవచ్చు. ఇవి తక్కువగా ఉండడంతో రక్తంలో చక్కెర స్థాయిలను ఎక్కువగా ప్రభావితం చేయవు. అయితే లిమిటెడ్ గా తినడం మంచింది.

**డేట్స్ తో మీ ఎముకలు స్ట్రాంగ్**

డేట్స్‌లో కాపర్, మాంగనీస్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా చేస్తాయి. రోజూ రెండు డేట్స్ తినడం వల్ల వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

**స్కిన్ గ్లోకి డేట్స్**

డేట్స్‌లో పుష్కలంగా ఉండి చర్మానికి సహజ మెరుపు తెస్తాయి. దీనిని నేరుగా తినడం లేదా డేట్స్‌తో తయారైన క్రీములు వాడడం ద్వారా స్కిన్ సాఫ్ట్ గా ఉంటుంది. స్కిన్ గ్లోను కూడా ఇస్తుంది. ఇలా డేట్స్ తినడం ఆరోగ్యానికి మాత్రమే కాదు, అందానికి కూడా మంచిది.

# సూప్‌లతో ఫ్లూ తగ్గుతుందా?



చలికాలంలో గొంతుకు, పొట్టకు హాయిగా ఉంటుందని చాలామంది సూప్‌లను తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. అయితే వేడివేడిగా కడుపులోకి జారే ఈ సూప్‌లు ఆరోగ్యానికి ఏమైనా మేలు చేస్తాయంటారా? అసలు సూప్‌లో ఏముంటుంది చలికాలంలో సూప్‌లు తాగడం అన్నది కేవలం హాయినిచ్చే అంశమే కాదు, ఆరోగ్యాన్నీ అందిస్తుంది. వాతావరణం చల్లగా ఉండే ఈ సమయంలో జీవక్రియ మందగించి పెద్దగా ఆకలివేయదు. అలాంటప్పుడు సూప్ తాగడం ద్వారా సులభంగా పొట్ట నిండటంతోపాటు ఆకలి కూడా పెరుగుతుంది. దీనివల్ల మరింత ఆహారాన్ని తీసుకోగలం. వేడి వేడిగా ద్రవ రూపంలో ఉండే ఈ సూప్‌లు జీర్ణ వ్యవస్థను చురుగ్గా పనిచేసేలా చేస్తాయి. అంతేకాదు, రకరకాల కూరగాయలతో చేసే ఈ ద్రవాలలో పీచులు ఎక్కువ. తిన్నది బాగా అరిగేందుకు, విసర్జక వ్యవస్థ పనితీరు మెరుగుపడేందుకు ఇవి సాయపడతాయి. విభిన్న రకాల ఆకుకూరలు, కూరగాయల మిశ్రమంగా తయారయ్యే సూప్‌లలో ప్రొటీన్, విటమిన్–సి, డి, జింక్, బీటా కెరాటిన్‌లాంటి పోషకాలెన్నో ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి శ్లేష్మం అధికంగా ఏర్పడకుండా సాయపడతాయి. జలుబులాంటి ఫ్లూలు అధికంగా వచ్చే సమయంలో వివిధ విటమిన్లు, మినరళ్లు, సూక్ష్మ పోషకాల సమాహారం అయిన సూప్‌లు తాగడం వల్ల వాటి నుంచి రక్షణ పొందొచ్చు. బోన్ బ్రాత్ ఆధారిత సూప్‌లు తాగడం వల్ల ఎముకలకు బలాన్నిచ్చే కాల్షియం, మెగ్నీషియంలాంటి ఖనిజ లవణాలు లభిస్తాయి. అలాగే సూప్‌లకు పనీర్, సోయాబీన్, శనగలు, పెసర్లు లాంటివి జోడించడం వల్ల అందులో ప్రొటీన్ కూడా చేరుతుంది. దీంతో ఇది శరీరానికి మరింత బలమైన ఆహారంగా మారుతుంది. చికెన్‌ను జోడించినా మాంసకృత్తులు అధికంగా శరీరానికి అందుతాయి. దాల్చిన చెక్క, ఆకు, మిరియాల పొడిలాంటి దినుసులు దీనికి సుగంధంతోపాటు మరిన్ని సుగుణాలను జోడిస్తాయి. అల్లం, వెల్లుల్లిలాంటివీ ఉండటంతో రోగ నిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. ఇక, ఆరోగ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి సూప్‌లు మంచి ఎంపిక. మొత్తంగా, చలికాలానికి సూప్‌లు ఆరోగ్యపు దుప్పటి లాంటివి అన్నమాట!

# షుగర్ కేన్ జ్యూస్‌తో స్కిన్‌కి ప్రత్యేక చిట్కాలు



షుగర్ కేన్ జ్యూస్ తాగడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. పైగా అందానికీ కూడా ఎంతో ఉపయోగపడుతుంది. ముల్తానీ మట్టిలో చెరకు రసం కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగిస్తే నల్లమచ్చలు, మొటిమలు తొలగిపోతాయి. తేనె కలిపి స్కిన్ కి అప్లై చేస్తే సాఫ్ట్ గా మారుతుంది. ట్యాన్ తొలగించేందుకు నెయ్యి, చెరకు రసం మిశ్రమం బాగా పనిచేస్తుంది. హెయిర్ కి చెరకు రసాన్ని పట్టించి కడిగితే సిల్కీగా, మెరిసేలాగ చేస్తుంది. ఇంకెందుకు ఆలస్యం ప్రతి రోజు చెరకు రసాన్ని మీరు కూడా ఉపయోగించి సహజ అందం పొందండి.

షుగర్ కేన్ జ్యూస్ కేవలం తాగడానికి రుచికరం ఇవ్వడమే కాకుండా.. ఆరోగ్యానికి, అందానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని మీకు తెలుసా..? ఈ షుగర్ కేన్ జ్యూస్ మీ స్కిన్ అందాన్ని పెంచడంతో పాటు హెయిర్ ని కూడా హెల్తీగా ఉంచుతుంది. కానీ ఇది ఇప్పుడు ఎలా ఉపయోగిస్తారో చూద్దాం.

**షుగర్ కేన్ తో స్కిన్ గ్లో**

చెరకు రసాన్ని స్కిన్ కి ఉపయోగించడం వల్ల నల్లమచ్చలు, మొటిమలు తగ్గడంతో పాటు మీ స్కిక్ కాంతివంతంగా మారుతుంది. ముల్తానీ మట్టిలో కొద్దిగా చెరకు రసం కలిపి పేస్ట్ తయారు చేసి ఫేస్ కి పట్టిస్తే నల్ల మచ్చలు తొలగిపోతాయి. అలాగే, చెరకు రసంలో తేనె కలిపి స్కిన్ కి మర్దన చేసి, కాసేపు ఆగి వాష్ చేసుకోవాలి. ఇది మీ స్కిన్ ని సాఫ్ట్ గా చేస్తుంది.

**ఐస్ క్యూబ్ ట్రిక్ తో నిత్య యవ్వనం**

చెరకు రసంతో తయారు చేసిన ఐస్ క్యూబ్‌లను ఫేస్ పై అప్లై చేస్తే మీ స్కిన్ యవ్వనంగా, బిగుతుగా మారుతుంది. అదే విధంగా, బొప్పాయి గుజ్జులో చెరకు రసం కలిపి పట్టించడం వల్ల కూడా స్కిన్ కొత్త కాంతిని పొందుతుంది.

**స్కిన్ ట్యాన్ కి షుగర్ కేన్ తో చెక్**

4 టేబుల్ స్పూన్ల చెరకు రసానికి 2 టేబుల్ స్పూన్ల నెయ్యి కలిపి స్కిన్ కి మర్దన చేయాలి. దీంతో ట్యాన్ అయిన మీ స్కిన్ మెరిసిపోతుంది.

నినాదం మార్కెట్

NINADAM MARKET

# టాఫీలు, క్యాండీల అమ్మకాలను దెబ్బకొట్టిన యూపీఐ లావాదేవీలు





భారతదేశ మొబైల్ బ్యాంక్–టు–బ్యాంక్ తక్షణ చెల్లింపుల వ్యవస్థ, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ దాదాపు ప్రతి దుకాణంలో సర్వవ్యాప్తి చెందింది. యూపీఐ చెల్లింపు అనేది డీమోనిటైజేషన్ తర్వాత దేశవ్యాప్తంగా ప్రారంభించినఆర్థిక విప్లవం కోవిడ్ –19 మహమ్మారి సమయంలో ట్రెండ్ పెరిగింది. డిజిటల్ చెల్లింపును **స్వీకరించడం ఒక ప్రగతిశీల చర్య.** కొత్త ఆవిష్కరణలు పాత తరం వస్తువుల తయారీని దెబ్బతీస్తుంటాయి. ఇది వ్యాపారంలో అందరికీ తెలిసిన విషయమే. ఉదాహరణకు ఎల్‌సీడీ ఎల్ఈడీ ఫ్లాట్ ప్యానెళ్ల ఆవిష్కరణ తర్వాత పాత డబ్బా టీవీలు అటకెక్కాయి. టేప్ రికార్డర్లను సీడీ, డీవీడీ ప్లేయర్లు దెబ్బకొట్టగా, స్మార్ట్ ఫోన్లు సీడీ ప్లేయర్లతో పాటు అనేక పరికరాలను దెబ్బకొట్టాయి. కాలక్రమంలో ఇది సహజం. అయితే నగదు చెల్లింపుల విషయంలో వచ్చిన ఓ ఆవిష్కరణ ఓ పరిశ్రమను దారుణంగా దెబ్బకొట్టింది. అదే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నగదు చెల్లింపుల విషయంలో భారత్‌లో జరిగిన ఈ ఆవిష్కరణ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మన్ననలు పొందుతోంది. ఆ విషయం పక్కనపెడితే.. సేవలు అందుబాటులోకి వచ్చాక టాఫీలు, క్యాండీలు, చిన్న చిన్న చాక్లెట్ల వ్యాపారం దారుణంగా దెబ్బతిన్నది. కిరాణా షాపులు, పాన్ డబ్బాలు, కూల్ డ్రింక్ స్టాళ్లు, హోటళ్లు, రెస్టారెంట్లు సహా సూపర్ మార్కెట్లలో ఏవైనా వస్తువులు తీసుకున్నప్పుడు నగదు రూపంలో వాటి ధరకు సరిపడా చెల్లించే అవకాశం ఉండదు. ఉదాహరణకు ఏదైనా వస్తువు ధర రూ. 296 అయితే మనం రూ. 300కు సరిపడా నోట్లను దుకాణదారుడికి ఇస్తుంటాం. ఆ వ్యాపారి మిగిలిన రూ. 4కు చిల్లర ఉంటే ఇస్తాడు. లేదంటే "చిల్లర లేదు టాఫీ లేదా క్యాండీ తీసుకోండి" అంటూ ఒక్కొక్కటి ఒక రూపాయి విలువ కల్గిన 4 టాఫీలను చేతిలో పెట్టేవారు. చిల్లర ఉన్నా సరే.. వ్యాపారులు వీటిని కస్టమర్లకు అంటగట్టేవారు. తద్వారా వీటి అమ్మకాల ద్వారా కూడా వారికి లాభం వచ్చేది. ఇటు కస్టమర్లు సైతం "సర్లే.. చిల్లర లేదు కదా" అనుకుంటూ వాటిని తీసుకుని జేబులో వేసుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇలా చిల్లర నాణేలకు బదులుగా టాఫీలను ఇవ్వడం చూడ్డానికి చిన్నదిగా కనిపించినా వేల కోట్ల మొత్తంలో వ్యాపారం సాగేది. ఒక దుకాణంలో రోజు మొత్తంలో వందల నుంచి వేల రూపాయల విలువైన టాఫీలు, క్యాండీలు ఇలా అమ్ముడుపోతుండేవి. కానీ ఇదంతా గతం. ఎందుకంటే ఇప్పుడు భారతదేశంలో నగదు లావాదేవీల స్థానాన్ని డిజిటల్ లావాదేవీలు ఆక్రమించాయి. అవే ఇప్పుడు టాఫీ పరిశ్రమను దారుణంగా దెబ్బకొట్టాయి. ఎందుకంటే.. యూపీఐ విధానం ద్వారా బిల్లు ఎంతైతే అంతే మొత్తంలో చెల్లించే అవకాశం ఉంది. ఇంకా చెప్పాలంటే పైసాతో సహా కచ్చితమైన మొత్తంలో యూపీఏ ద్వారా పేమెంట్ చేయవచ్చు. దీంతో చిల్లర లేదు అని సాకు చూపుతూ టాఫీలను, క్యాండీలను అవసరం లేకున్నా అంటగట్టే పరిస్థితి లేకపోయింది.

**బిలియన్ల కొద్దీ డిజిటల్ లావాదేవీలు**

ఒకప్పుడు భారత్ వంటి దేశంలో డిజిటల్ లావాదేవీలు సాధ్యమా అని కాంగ్రెస్ పార్టీకి చెందిన పి. చిదంబరం వంటి నేతలు హేళన చేశారు. "కూరగాయలు అమ్ముకునే వ్యక్తులు 'పాయింట్ ఆఫ్ సేల్' మెషీన్లను పెట్టుకుని కూర్చుంటారా?.. ఒకవేళ కూర్చొన్నా వారికి ఇంటర్నెట్ సదుపాయం ఉంటుందా? పెద్దగా చదువుకోనివారు ఇలాంటి లావాదేవీలు చేయగలరా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కానీ 5జీ ఇంటర్నెట్ సదుపాయం, స్మార్ట్ ఫోన్ల వాడకం పెరగడమే కాదు.. వాటితో పాటు డిజిటల్ లావాదేవీలు నానాటికీ పెరిగాయి. అందులోనూ యూపీఐ విధానం ప్రపంచంలోనే సరికొత్త చరిత్రను సృష్టించింది. కూరగాయలు అమ్మేవారే కాదు, చెప్పులు కుట్టేవారు.. చివరకు భిక్షాటన చేసేవారు సైతం కోడ్ చూపిస్తూ డిజిటల్ పేమెంట్లను స్వీకరిస్తున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం గత నెల (డిసెంబర్, 2024)లో జరిగిన లావాదేవీలు సంఖ్య 16.73 బిలియన్లు. అంతకు ముందు నెల 15.28 బిలియన్ల యూపీఐ ట్రాన్సాక్షన్లు జరిగాయి. ఓ అంచనా ప్రకారం దేశవ్యాప్తంగా 13 మిలియన్ల కిరాణా దుకాణాలు ఉన్నాయి. ఇన్ని దుకాణాల్లో ఇదివరకటిలా నగదు లావాదేవీలు జరిగినప్పుడు అమ్ముడుపోయే టాఫీలు, క్యాండీలు ఇప్పుడు దాదాపు లేకుండా పోయాయి. ఎవరైనా పిల్లలు వాటిని కోరుకుని కొనుక్కుంటే తప్ప టాఫీలు, క్యాండీలు అమ్ముడుపోవడం లేదు. యూపీఐ రాకముందు టాఫీలు, క్యాండీలు తయారు చేసే బడా కంపెనీలు మార్స్, నెస్లే, పార్లే, ఏడాదికేడాది తమ వ్యాపారంలో వృద్ధిని చూశాయి. కానీ ఇప్పుడు ఏడాదికేడాది ఆ వృద్ధి తిరోగమనంలోనే కనిపిస్తోంది. దీనంతటికీ కారణం యూపీఐ. నగదు రహిత లావాదేవీల్లో యూపీఐ వాటా కూడా ప్రతియేటా పెరుగుతోంది. 2022–23 ఏడాదిలో నగదు రహిత (డిజిటల్) రిటెయిల్ లావాదేవీల్లో యూపీఐ వాటా 73.17 శాతం. యూపీఐ కాకుండా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా జరిపే డిజిటల్ చెల్లింపుల్లోనూ కచ్చితమైన మొత్తాన్ని చెల్లించే అవకాశం ఎలాగూ ఉంటుంది. మొత్తంగా డిజిటల్ పేమెంట్ విధానం టాఫీ, క్యాండీ పరిశ్రమను దారుణంగా దెబ్బతీస్తోంది.

# బంగారు రుణాలపై ఆకర్షణీయ వడ్డీ రేట్లు.. ఏయే బ్యాంకులో ఎంతంటే?



భారతదేశంలోని ప్రజలకు బంగారంపై మక్కువ ఎక్కువ. అధిక శాతం ప్రజలు బంగారాన్ని పెట్టుబడిగా కాకుండా ఆభరణాలు కిందే కొనుగోలు చేస్తారు. పేద కుటుంబాల నుంచి ఉన్నత కుటుంబాల వరకు ప్రతి కుటుంబంలో వారి స్థాయికు తగినట్లు బంగారం ఉంటుంది. అయితే ఆర్థిక అత్యవసర సమయంలో ఈ బంగారాన్ని కుదువ పెట్టి లోన్లు తెచ్చుకునే వారి సంఖ్య కూడా భారీగానే ఉంటుంది. ఈ నేపథ్యంలో భారతదేశంలోని ప్రముఖ బ్యాంకులు బంగారంపై ఇచ్చే రుణాల వడ్డీ రేట్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. సాధారణంగా ఆర్థిక అత్యవసర సమయంలో ఎక్కువ మంది పర్సనల్ లోన్లు తీసుకుంటూ ఉంటారు. అయితే పర్సనల్ లోన్లు అనేవి ఎక్కువగా ఉద్యోగస్తులకే బ్యాంకులు మంజూరు చేస్తాయి. వ్యాపారులతో పాటు సాధారణ ప్రజలకు పర్సనల్ లోన్లు ఇవ్వాలంటే చాలా పెద్ద ప్రాసెస్ ఉంటుంది. అలాగే రుణగ్రహీత క్రెడిట్ స్కోర్ ఆధారంగా ఈ రుణాలను మంజూరు చేస్తూ ఉంటారు. పర్సనల్ లోన్ వడ్డీ రేట్లు అనేవి క్రెడిట్ స్కోర్ ఆధారంగా ఉంటుంది. తక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే ఎక్కువ వడ్డీ రేటును బ్యాంకులు వసూలు చేస్తూ ఉంటాయి. అయితే ఇలాంటి సమయంలో బంగారాన్ని బ్యాంకుల వద్ద తాకట్టు పెట్టి బంగారు రుణాన్ని తీసుకుంటే తక్కువ వడ్డీ రేటుకే రుణాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొత్త ఏడాది చాలా వరకు బ్యాంకులు బంగారు రుణాలపై వడ్డీ రేట్లను సవరించాయి. కొన్ని బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తే కొన్ని బ్యాంకులు సవరించాయి. ముఖ్యంగా మరో 45 రోజుల్లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉండడంతో చాలా బ్యాంకులు వడ్డీ రేట్లు తగ్గించాయి. ముఖ్యంగా గత ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రుణాల విషయంలో బ్యాంకులకు కీలక సూచనలు చేశారు. తక్కువ వడ్డీకే బ్యాంకులు రుణాలను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో ప్రముఖ బ్యాంకుల్లో వడ్డీ రేట్లను గురించి తెలుసుకుందాం.

## దేశంలో గోల్డ్ నిల్వలు ఎన్ని టన్నులో తెలుసా.? ఒక్క ఆర్బీఐ దగ్గరే ఇంత ఉందా..



వివిధ దేశాల్లోని కేంద్రబ్యాంకులు వ్యూహాత్మకంగా పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయి. యుద్ధాలు, అధిక ద్రవ్యోల్బణం, ఇతర సవాళ్లను అధిగమించడానికి ఆయా సెంట్రల్ బ్యాంకులను పసిడి నిల్వలను పెంచుకోవడానికి అధికప్రాధాన్యతనిస్తున్నాయి. ఈ క్రమంలోనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా %=దీ×% నవంబర్ 2024లో మరో ఎనిమిది టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఈ నెలలో 53 టన్నుల విలువైన లోహాన్ని సమిష్టిగా కొనుగోలు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ కొనుగోళ్లను మరింతగా పెంచాయని తాజా వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక తెలిపింది. నవంబర్‌లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టడం, ఎన్నికల తరువాత, విలువైన లోహాన్ని సేకరించేందుకు కొన్ని సెంట్రల్ బ్యాంకులకు అదనపు ప్రోత్సాహాన్ని అందించి ఉండవచ్చునని నివేదిక స్పష్టం చేసింది. ఇతర సెంట్రల్ బ్యాంకుల మాదిరిగానే ఆర్‌బిఐ కూడా బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా కొనుగోలు చేస్తోంది. ఇందులో భాగంగానే నవంబర్ 2024లో 8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడం ద్వారా ఆర్‌బీఐ సరికొత్త రికార్డు సృష్టించింది. నవంబర్‌లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టడం, ఎన్నికల తరువాత, విలువైన లోహాన్ని సేకరించేందుకు కొన్ని సెంట్రల్ బ్యాంకులకు అదనపు ప్రోత్సాహాన్ని అందించి ఉండవచ్చునని నివేదిక స్పష్టం చేసింది. ఇతర సెంట్రల్ బ్యాంకుల మాదిరిగానే ఆర్‌బిఐ కూడా బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా కొనుగోలు చేస్తోంది. ఇందులో భాగంగానే నవంబర్ 2024లో 8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడం ద్వారా ఆర్‌బీఐ సరికొత్త రికార్డు సృష్టించింది.

జనవరి 3తో ముగిసిన వారానికి భారత విదేశీ మారక నిల్వలు 5.7 బిలియన్ డాలర్లు తగ్గి 634.59 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. అయితే, గణాంకాల ప్రకారం, భారత్‌లో మొత్తం బంగారం నిల్వలు 876 టన్నులకు చేరుకున్నాయి. 2024లో అత్యధిక బంగారం కొనుగోలు చేసిన దేశాల్లో ఆర్‌బీఐ రెండో స్థానంలో ఉండగా, మొదటి స్థానంలో పోలాండ్ నిలిచింది. నేషనల్ బ్యాంక్ ఆఫ్ పోలాండ్ మొత్తం 90 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. ఆ దేశం నవంబర్ నెలలోనే ఏకంగా 21 టన్నుల బంగారం కొనడం గమనార్హం. దీంతో ఆదేశం వద్ద గోల్డ్ నిల్వలు 448 టన్నులకు చేరాయి. ఇక సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఉజ్బెకిస్తాన్ 2024లో మొత్తం 11 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. కజకిస్తాన్ 5 టన్నులు, చైనా 5 టన్నులు, జోర్డాన్ 4 టన్నులు కొనుగోలు చేయగా.. తుర్కియే 3 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. ఇక సింగపూర్ మానిటరీ అథారిటీ 2024లో 7 టన్నుల బంగారం విక్రయించింది. దీంతో ఆ దేశం వద్ద 223 టన్నుల బంగారం ఉంది. ద్రవ్యోల్బణం సమయంలో బంగారం కొనడం ఆర్థికంగా మంచిదని భావిస్తారు. ఇది కాకుండా, డీమోనిటైజేషన్ సమయంలో కూడా దాని విలువ చెక్కుచెదరకుండా ఉంటుంది. ప్రపంచంలో ఆర్థిక అస్థిరత కాలం ఉన్నప్పుడు, బంగారం ఒక సురక్షితమైన సంపదగా పరిగణించబడుతుంది. ప్రపంచ లేదా స్థానిక ఆర్థిక సంక్షోభాల సమయంలో బంగారం ధరలు పెరుగుతాయి. మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పుడు.. ఈక్విటీ మార్కెట్‌లో అనిశ్చితి ఉన్నప్పుడు, బంగారాన్ని కొనుగోలు చేయడం లాభదాయకమైన ఒప్పందంగా ఆర్థిక నిపుణులు చెబుతున్న మాట.

## వివేకానందుని ఆశయ సాధనకు కృషి చేయాలి

### -పెద్దపల్లి ఎమ్మెల్యేచింతకుంటవిజయరమణరావు



**సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం న్యూస్):** వివేకానందుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సూచించారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోస్వామివివేకానందు ని జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి ఎమ్మె ల్యే పూలమాలలు వేసి నివాళులు,అర్పించి జాతీ య యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్ర దాయాలను చాటి చెప్పిన మహనీయుడు వివేకా నందుడు అని అన్నారు.ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని ఎమ్మెల్యే విజ యరమణారావు చెప్పారు.ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,ఏఎం సీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,సాయిరి మహేందర్,వేగోళం అబ్బయ్య గౌడ్, చిలక సతీష్,ఎం.రవీందర్, సామ ల హరికృష్ణ,రాజేంద్రప్రసాద్ తోపాటు కాంగ్రెస్ శ్రేణు లు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్వీన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం



**సుల్తానాబాద్, జనవరి 12(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రం లోని వాసవి మాత ఆలయం లో వాసవి వనిత క్వీన్స్ క్లబ్ నూతన అధ్యక్షురాలు గా పల్లా సౌమ్య తో పాటు కార్యదర్శి పల్లా అలేఖ్య, కోశాధికారి నాగమల్లసంధ్య, ఉపాధ్యక్షురాలు పల్లా వాణి,చకిలం వాణి, డైరెక్టర్ 1 అయితు మానస, డైరెక్టర్ 2 చకిలం వర్షిణి లు ప్ర మాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు క్లబ్ ఈ సంవత్సరం విస్తృత సేవలు చేస్తూ జిల్లా లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మంచి గు ర్తింపు కు కృషి చేస్తామని అన్నారు.

## పూర్వపు సాంప్రదాయాలకు హరివిల్లుగా ముగ్గుల పోటీలు


### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు



**సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం న్యూస్):** పూర్వపు సంస్కృతి సంప్రదాయాలకు హరివిల్లు గా ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనవాయి తీగా వస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట వి జయ రమణారావు అన్నారు.పెద్దపల్లి జిల్లా కేం ద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో ఆది వారం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వ హించిన ముగ్గుల పోటీలు, ముందస్తు సంకాంత్రి వేడుకలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత టి అన్నయ్య గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ము ఖ్య అతిథిగా పాల్గొని బోగి మంటలను వెలిగించి ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళాలకు బ హుమతులను అందజేశారు.అనంతరం ఆయన పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముందస్తుగా బోగి, సంక్రాంతి, కను మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కా ర్యక్రమంలో గ్రంథాలయాల సభ్యులు, మార్కెట్ క మిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ గౌడ్, ప ట్టణ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, మహిళ లు, పట్టణ యువతులు,కాంగ్రెస్ నాయకులు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ వారి రిజియన్ సమావేశం

### -ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి రూరల్ జనవరి 12 నినాదం:** మండలం రంగాపూర్ గ్రామంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఎంతో మంది ప్రజలకు సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ రిజియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉన్నత సభ్యులు,కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకనందుడి జీవితం యువతకు ఆదర్శం

### -ధర్మారం ఎస్ఐ శీలం లక్ష్మణ్



**ధర్మారం జనవరి 12 (నినాదం న్యూస్):** ఈరోజు పత్తిపాక గ్రామంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ యూత్ ఆఫీసర్ వెంకట్ రాంబాబు డిస్టిక్ కో ఆర్డినేటర్ రవీందర్ ధర్మారం మండల్ ఎస్సై శీల లక్ష్మణ్ దాగేటి ప్రవీణ్ ఫౌండేషన్ ఫౌండర్ దాగేటి ఉదయ్ పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి పత్తిపాక గ్రామ కార్యదర్శి కిరణ్ పాల్గొని ముందుగా యువశక్తి యూత్ కార్యాలయం రిబ్బన్ కట్ చేసి శ్రీ స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ లో మొత్తం 40 మంది యువకులు ఉన్నారని వారు మాట్లాడుతూ మేము ఈ కార్యాలయాన్ని యువత డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలను వాడకూడదు అని యువతకు ఇప్పటినుండే లీడర్షిప్ క్వాలిటీస్ ఉండాలని మరియు యువత ఈ కార్యాలయంలో లైబ్రరీ రూపంగా ఉపయోగించుకొని పోటీపరీక్షలకు సిద్ధం కావాలని వక్తలు యువతకు సూచించారు .ఈ కార్యక్రమంలో డిస్టిక్ యూత్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యాలయం ఏర్పాటు చేసినందుకు చాలా గర్వంగా ఉంది ఇలా మరెన్నో ప్రోగ్రామ్స్ చేస్తూ యువతకు ఆదర్శంగా నిలవాలని ఆ వివేకనందుడి ని స్ఫూర్తిదాయకంగా తీసుకొని మీరు నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాగేటి ప్రవీణ్ ఫౌండేషన్ ఫౌండర్ ఆఫ్ దాగేటి ఉదయ్ మాట్లాడుతూ యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయానికి లైబ్రరీ కి కావలసిన పోటీ పరీక్షల పుస్తకాల కోసం (10.000/-) పదివేల రూపాయలను తన వంతు సహాయం ప్రకటించాడు.ఈ కార్యక్రమానికి ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడకూడదు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కో రారు. వివేకానంద 162 వ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది . అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు రేషవేణి మహేష్ అధ్యక్షులు సోను ఉపాధ్యక్షులు ధీరజ్ రిషి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ త్రినేష్ ఆదర్శ్ రాకేష్ ఇర్ఫాన్ చిరు నితిన్ సిద్దు వినీత్ మహేష్ అక్షయ్ కుమార్ శ్రీను యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ శిథిలమౌతుంది



**పెద్దపల్లి రూరల్ జనవరి 12 నినాదం:** పెద్దపల్లి లోని ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ మేధోమదన సదస్సులో వ్యాపార నిపుణులతో కలిసి, బి.ఆర్.ఎస్.రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,ఇన్సూరెన్స్ కట్టి భరోసా కల్పించుకోవాలని,యూ,రూల్ వంటి కంపెనీలు స్థాపించి ప్రపంచ పటంలో నిలవాలని ఆయన తెలిపారు.ప్రస్తుతం దేశంలో వందకు కేవలం 14 మందికే ఇన్సూరెన్స్ ఉందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో పూర్తిగా శిథిలమైతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాపాలన బదులు ప్రతీకార పాలన అక్రమ కేసుల పాలన కొనసాగుతుందన్నారు.ఫార్ములా ఈ, రేపు వల్ల రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చేవన్నారు.రూ,55 కోట్లు ఎవరు పంపారు?ఎవరికి చేరాయి అనే వివరాలు స్పష్టంగా ఉన్నాయని,ఎక్కడ డబ్బు పక్కదారి పట్టలేదన్నారు.చేయని తప్పుకు కె.టి.ఆర్.ను అరెస్ట్ చేయాలని చూశారన్నారు.ఫార్మలా ఈ రేసు,మొబిలిటీ వ్యాలీ రద్దు చేయకుంటే,తెలంగాణ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ కు కేంద్రంగా మారేదన్నారు.అందుకే తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడినందుకు రేవంత్ రెడ్డిపై 420,406 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఎ1 నిందితునిగా చేర్చాలన్నారు.ఎన్ని సార్లు విచారణ జరిపినా కేసులో ఏం ఆధారం ఉండదన్నారు.అసలు అక్కడ తప్పే జరగలేదన్నారు. రేపు రేవంత్ రెడ్డి దావోస్ లో,సింగపూర్ దేశాల్లో తిరిగి పెట్టుబడికోసం కంపెనీలను ఆహ్వానిస్తే వాటికి కేబినెట్ అప్రూవల్ ఉంటుందా అని ప్రశ్నించారు.రాష్ట్ర అభివృద్ధి కోసం రూపొందించిందే ఫార్ములా ఈ రేస్ అన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ సరిగా లేదని చెబుతూ,భువనగిరిలో బి.ఆర్.ఎస్.పార్టీ ఆఫీసుపై దాడి జరిగితే,పోలీసులు పట్టించుకోకుండా నిందితుడిని సి.ఐ.కుర్చీలో కూర్చోబెట్టి రాచ మర్యాదలు చేశారన్నారు. ఓటుకు నోటు కేసులు జైలు శిక్ష అనుభవించి,75 కేసులు ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే, పరిస్థితి ఇలాగే ఉంటుందన్నారు.పోలీసుల బదులు రాక్షస గుండాలే చట్టాన్ని చేతిలోకి తీసుకుని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముందు ధర్నా చేస్తే తప్పు లేదు కానీ,ఎ.సి.బి.విచారణ అనంతరం నడిచి వెళ్తే కేసులు పెట్టడం ఏంటని నిలదీశారు. బి.జె.పి,కాంగ్రెస్,ఒకే తాను ముక్కలని ఆయన విమర్శించారు.రేవంత్ రెడ్డి కోసం,బండి సంజయ్ రేవంత్ ప్రొటెక్షన్ ఫోర్స్ ,ఆర్.పి.ఎఫ్ ఏర్పాటు చేస్తే, రేవంత్ రెడ్డి బండి సంజయ్ కోసం బి.ఎస్.ఎఫ్.బండి సంజయ్ సెక్యూరిటీ ఫోర్స్ ఏర్పాటుచేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి స్వయంగా మోడిని బడేభాయ్ అని పిలిచారని గుర్తుచేశారు.తాను కూడా ఆర్.ఎస్.ఎస్.కార్యకర్తనని మనమంతా ఒక్కటే అనే భావనలో రేవంత్ ఉన్నారన్నారు.అందుకే బి.ఆర్.ఎస్,బి.జె.పి కాదు, బి.జె.పి,కాంగ్రెస్ పార్టీలే ఒక్కటని వివరించారు.రాష్ట్రంలో గులుకులాల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్న ఆయన,కె.సి. ఆర్,పది ఏళ్లలో ప్రపంచస్థాయిలో నిలబెడితే,కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే నాశనం చేసిందన్నారు. 54 మంది విద్యార్థులు చనిపోతే ఒక్క విద్యార్థి కుటుంబాన్ని కూడా సి.ఎం. పరామర్శించలేదని,అసెంబ్లీలో కూడా వారి గురించి మాట్లాడకుండా,సినీ హీరో అల్లు అర్జున్ గురించి గంట సేపు మాట్లాడడం దారుణమన్నారు.గురుకులాలను నాశనం చేయడమే రేవంత్ లక్ష్యంగా కనిపిస్తుందన్నారు.అంతేకాకుండా గురుకులాల్లో భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాయలేదని,దుర్మార్గపు కార్యక్రమాలను ఆర్ఎస్ఎస్ వారితో చేతులు కలిసి రేవంత్ రెడ్డి పిల్లలను మార్చే కుట్ర చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ గురుకులాల వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టం చేశారు. పెద్దపల్లి బి.ఆర్.ఎస్,నాయకులు దాసరి ఉష అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ మేధోమదన కార్యక్రమంలో టాటా కంపెనీ ఇన్సూరెన్స్ రంగంలో పనిచేసే నిపుణులు అరుణ క్వీన్,కందికంటి విజయ్,యూ రూల్ కంపెనీ ఛీఫ్ టెక్నికల్ ఆఫీసర్ గుంటికాడి రాణి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కోసం రేవంత్ బి.ఎస్.ఎఫ్ ఏర్పాటు



**పెద్దపల్లి రూరల్ జనవరి 12 నినాదం న్యూస్ :** పెద్దపల్లి లోని ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ మేధోమదన సదస్సులో వ్యాపార నిపుణులతో కలిసి, బి.ఆర్.ఎస్.రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,ఇన్సూరెన్స్ కట్టి భరోసా కల్పించుకోవాలని,యూ,రూల్ వంటి కంపెనీలు స్థాపించి ప్రపంచ పటంలో నిలవాలని ఆయన తెలిపారు.ప్రస్తుతం దేశంలో వందకు కేవలం 14 మందికే ఇన్సూరెన్స్ ఉందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో పూర్తిగా శిథిలమైతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాపాలన బదులు ప్రతీకార పాలన అక్రమ కేసుల పాలన కొనసాగుతుందన్నారు.ఫార్ములా ఈ, రేపు వల్ల రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చేవన్నారు.రూ,55 కోట్లు ఎవరు పంపారు?ఎవరికి చేరాయి అనే వివరాలు స్పష్టంగా ఉన్నాయని,ఎక్కడ డబ్బు పక్కదారి పట్టలేదన్నారు.చేయని తప్పుకు కె.టి.ఆర్.ను అరెస్ట్ చేయాలని చూశారన్నారు.ఫార్మలా ఈ రేసు,మొబిలిటీ వ్యాలీ రద్దు చేయకుంటే,తెలంగాణ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ కు కేంద్రంగా మారేదన్నారు.అందుకే తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడినందుకు రేవంత్ రెడ్డిపై 420,406 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఎ1 నిందితునిగా చేర్చాలన్నారు.ఎన్ని సార్లు విచారణ జరిపినా కేసులో ఏం ఆధారం ఉండదన్నారు.అసలు అక్కడ తప్పే జరగలేదన్నారు. రేపు రేవంత్ రెడ్డి దావోస్ లో,సింగపూర్ దేశాల్లో తిరిగి పెట్టుబడికోసం కంపెనీలను ఆహ్వానిస్తే వాటికి కేబినెట్ అప్రూవల్ ఉంటుందా అని ప్రశ్నించారు.రాష్ట్ర అభివృద్ధి కోసం రూపొందించిందే ఫార్ములా ఈ రేస్ అన్నారు.రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ సరిగా లేదని చెబుతూ,భువనగిరిలో బి.ఆర్.ఎస్.పార్టీ ఆఫీసుపై దాడి జరిగితే,పోలీసులు పట్టించుకోకుండా నిందితుడిని సి.ఐ.కుర్చీలో కూర్చోబెట్టి రాచ మర్యాదలు చేశారన్నారు. ఓటుకు నోటు కేసులు జైలు శిక్ష అనుభవించి,75 కేసులు ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే, పరిస్థితి ఇలాగే ఉంటుందన్నారు.పోలీసుల బదులు రాక్షస గుండాలే చట్టాన్ని చేతిలోకి తీసుకుని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముందు ధర్నా చేస్తే తప్పు లేదు కానీ,ఎ.సి.బి.విచారణ అనంతరం నడిచి వెళ్తే కేసులు పెట్టడం ఏంటని నిలదీశారు. బి.జె.పి,కాంగ్రెస్,ఒకే తాను ముక్కలని ఆయన విమర్శించారు.రేవంత్ రెడ్డి కోసం,బండి సంజయ్ రేవంత్ ప్రొటెక్షన్ ఫోర్స్ ,ఆర్.పి.ఎఫ్ ఏర్పాటు చేస్తే, రేవంత్ రెడ్డి బండి సంజయ్ కోసం బి.ఎస్.ఎఫ్.బండి సంజయ్ సెక్యూరిటీ ఫోర్స్ ఏర్పాటుచేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి స్వయంగా మోడిని బడేభాయ్ అని పిలిచారని గుర్తుచేశారు.తాను కూడా ఆర్.ఎస్.ఎస్.కార్యకర్తనని మనమంతా ఒక్కటే అనే భావనలో రేవంత్ ఉన్నారన్నారు.అందుకే బి.ఆర్.ఎస్,బి.జె.పి కాదు, బి.జె.పి,కాంగ్రెస్ పార్టీలే ఒక్కటని వివరించారు.రాష్ట్రంలో గులుకులాల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్న ఆయన,కె.సి. ఆర్,పది ఏళ్లలో ప్రపంచస్థాయిలో నిలబెడితే,కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే నాశనం చేసిందన్నారు. 54 మంది విద్యార్థులు చనిపోతే ఒక్క విద్యార్థి కుటుంబాన్ని కూడా సి.ఎం. పరామర్శించలేదని,అసెంబ్లీలో కూడా వారి గురించి మాట్లాడకుండా,సినీ హీరో అల్లు అర్జున్ గురించి గంట సేపు మాట్లాడడం దారుణమన్నారు.గురుకులాలను నాశనం చేయడమే రేవంత్ లక్ష్యంగా కనిపిస్తుందన్నారు.అంతేకాకుండా గురుకులాల్లో భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాయలేదని,దుర్మార్గపు కార్యక్రమాలను ఆర్ఎస్ఎస్ వారితో చేతులు కలిసి రేవంత్ రెడ్డి పిల్లలను మార్చే కుట్ర చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ గురుకులాల వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టం చేశారు. పెద్దపల్లి బి.ఆర్.ఎస్,నాయకులు దాసరి ఉష అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ మేధోమదన, టాటా కంపెనీ ఇన్సూరెన్స్ రంగంలో పనిచేసే నిపుణులు అరుణ క్వీన్,కందికంటి విజయ్,యూ రూల్ కంపెనీ ఛీఫ్ టెక్నికల్ ఆఫీసర్ గుంటికాడి రాణి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు



**పెద్దపల్లి, జనవరి12 (నినాదం న్యూస్):** సనాతన హిందూ ధర్మం పట్ల జరుగుతున్న వివక్షకు విశ్వవేదిక సాక్షిగా సమాదానం అందించి హిందూవ్యతిరేకుల నోళ్ళు మూయించి భారత సనాతన సాంస్కృతికతకు వారధిలా స్వామి వివేకానంద నిలిచారని, హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యంకార్ సాయికుమార్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162 జయంతి,హిందూవాహిని ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ, ప్రస్తుతం హిందూధర్మం పట్ల ప్రపంచవ్యాప్తంగా గౌరవ మర్యాదలు పెరుగుతున్నాయని,సనాతన ధర్మ రక్షణ కొరకు వివేకానంద లాంటి మహనీయులు వేసిన పునాదులే ఇందుకు కారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు.మరోవైపు దేశంపట్ల నిబద్ధత కలిగి ఉండాలని యువతకు స్వామి వివేకానంద చూపిన మార్గం సదా ఆచరణీయమని,దేశభక్తి కలిగి ఉండటం భవిశ్యత్ తరాలు అవసరమని తెలిపారు. అనతకుముందు వివేకనందా చిత్రపటానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు.50మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జంకి నరేష్ రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ జయంతి వేడుకల్లో హిందూవాహిని నగర అధ్యక్షులు పూసాల శ్యామ్ సుందర్, వెంకటసాయి,క్రాంతి,ప్రవీణ్,మహేష్, మారుతి,వేణు,సాయి,రాకేష్, వెంకటేష్,మనోహర్,బిజెపి నగర అధ్యక్షులు పింజర్ల రాకేష్,రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు హరివిల్లుగా ముగ్గుల పోటీలు

### -పూర్వపు సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా వాసవి వనిత క్వీన్ క్లబ్



**సుల్తానాబాద్, జనవరి 12 (నినాదం న్యూస్):** సంస్కృతి సాంప్రదాయాలకు తెలిపేందుకే వాసవి వనిత క్విన్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా క్యాబినెట్ జా యింట్ సెక్రటరీలుయాంసాని రమాదేవి,బాదం వా ణి లు అన్నారు.ఆదివారం డిస్టిక్ వి107 రీజన్ 1 వాసవి వనిత క్విన్స్ క్లబ్ సుల్తానాబాద్ వారు సంక్రాంతి పండుగ సందర్భంగా మున్సిపల్ కేంద్రం లోని శ్రీరాంనగర్ లో ముగ్గుల పోటీ నిర్వహించ డం జరిగింది.ఈ కార్య క్రమంలో ముగ్గులు వేసిన వారికి ప్రథమ,ద్వితీయ, తృతీయ,చతుర్ధ గెలు పొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ కాసంసత్యనారా యణ,జిల్లా చైర్ పర్సన్ జెసెట్టి సుమ క్లబ్ అధ్యక్షు రాలు పల్లా సౌమ్య, కార్యదర్శి పల్లా అలేఖ్య, కో శాధికారి నాగమల్ల సంధ్య, ఉపాధ్యక్షురాలు పల్లా వాణి తో పాటు శ్రీరామ్ నగర్ మహిళలు తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు


**కరీంనగర్, జనవరి 12(నినాదం న్యూస్):** వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం సుడాచైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎంపీగా పార్లమెంట్ వేదికగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న టువంటి అంశాలపై గొంతెత్తిన వీర వనిత ప్రియాంక గాంధీ అని కొరియాడారు. నెహ్రూ రాజకీయ వారసురాలైన ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తూ ఆమె నడిచిన బాటలో నడవాలని, పలు రాష్ట్రాలకు ఇంఛార్జిగా, ఇందిరమ్మ వారసురాలిగా ఈ దేశ ప్రజల మన్ననలు చూరగొన్న ప్రియాంక గాంధీ రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, ఆమెకు ఆభగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గుండటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 12, నినాదం న్యూస్:** వివేకానంద, అలిశెట్టి ప్రభాకర్ ల జయంతి సందర్భంగా ఇవిఎస్ ఎన్ జీ ఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు వివేకానంద జీవితం చరిత్ర పుస్తకాలు పంపిన చేసి వారి చిత్ర పటానికి పూల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఫౌండేషన్ చైర్మన్ ఇరికి మహేష్ మాట్లాడుతూ వివేకానంద భారతీయ ఆణిముత్యం యువతకు సుప్రీమ్ హీరో ఆయన మాటలు తూటాల కంటే వేగంగా ప్రయాణిస్తున్నా అంతకు మించి వేగంతో మన ఆలోచనలు మార్చి వేశాడు. నిన్నటి గురించి మదన పడకుండా రేపటి గురించి ఆలోచించగలిగే వ్యకికి విజయసోపానాలు అని తెలియజేస్తూ... అలిశేటీ ప్రభాకర్ జగిత్యాల జిల్లా కేంద్రలో 1954 జనవరి 12 తేదిన పుట్టిన తేజం మన అలిశెట్టి, కలంతో తూటాలు పేల్చేనోడు కవిత్వం ఏనాడు అమ్మకాలు చేయలేదు. కవిత్వం, గీసినా బొమ్మలు, రచనలు జనం కోసమే అనుకున్నాడు, తెలంగాణ రాష్ట్రంలో పుట్టినందుకేమో ఆరోజులో అలిశెటి కి రావలసిన గుర్తింపు, గౌరవం రాలేదు కానీ నీ మరణం చివరి చరణం కాలేదు కాదు కూడా జోహారు అలిశెటి ప్రభాకర్ జోహారు.. పౌండేషన్ సభ్యులు బాదె రాజలింగం, మడిపేల్లి సాగర్, దాసరంపు వెంకటస్వామి, యుండి.ముజమిలుదీన్, ముత్యాల బాలయ్య, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.


## అళ్ళెంకి లచ్చయ్య ఎంపిక పట్ల హర్షం



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 12, నినాదం న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గా అల్లంకి లచ్చయ్య ఎన్నిక కావడం పట్ల 8 ఇంక్లైన్ కాలనీ ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు హర్షం వ్యక్తం చేశారు డిస్టిక్ట్ వి 107 ఏ 2025 సంవత్సరపు నూతన కమిటీలో ప్రమాణ స్వీకారోత్సవం చేశారు, సింగరేణి సంస్థ లో ఉద్యోగం చేస్తూ కార్మికులతో అధికారులతో కార్మిక సంఘాల నాయకులతో సత్సంబంధాలను కొనసాగిస్తూ సంస్థ పురోగతికి కృషిచేసి ఉద్యోగ ఉద్యోగ విరమణ పొందినాడు, ఒకవైపు ఉద్యోగం చేస్తూ మరొకవైపు గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఫౌండర్ గా కొనసాగుకుంటూ పత్రికా రంగంలో పేరు ప్రఖ్యాతలు సాధించారు.వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పెద్దపల్లి ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు

### -ప్రదానం చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి జనవరి 12 నినాదం న్యూస్:** పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన,ముగ్గుల పోటీలలో ముందస్తు సంకాంత్రి వేడుకలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని,బోగి మంటలను వెలిగించి ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళా సోదరీమణులకు బహుమతులను ప్రదానం చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముందస్తుగా బోగి, సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప,మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, సింగల్ విండో చైర్మన్లు,మహిళలు,పట్టణ యువతులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమీక్ష సమావేశం



**అల్వాల్, జనవరి 12 (నినాదం న్యూస్) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో రవాణ, బి.సి. వెల్ఫేర్ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.సమావేశ ఉద్దేశం ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ పై సమీక్ష సమావేశం.ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించే క్రమంలో దరఖాస్తు చేస్తున్న వారి అర్హత విషయంలో ప్రభుత్వం కొన్ని సాంకేతిక సవరణలు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి సూచించారు యెల్లో కలర్ ప్లేట్ టాక్సీ డ్రైవర్లను కూడా కారు ఓనర్లుగా గుర్తించడం ద్వారా పేదలకు అన్యాయం జరుగుతుం దని, వికలాంగుల జాబితాలో తలసేమియా వ్యాధి గ్రస్తులను, కేమో చేయించుకునే వారిని డయాలసిస్ పేషెంట్లకు కూడా సదరం సర్టిఫికెట్ జారీ చేసి వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా రేషన్ కార్డుల పంపిణీ పారదర్శకంగా ఉండే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు రేషన్ కార్డు లో మరణించిన వారి పేర్లను తొలగించి, కొత్తగా పెళ్లి చేసుకున్న వారి పేర్లను నమోదు చేయా లని కోరారు. అధికారుల అలసత్వం, సమన్వయ లోపంతో జియో టాగింగ్ లేకుండానే అధికారులు కూర్చున్న చోటికే ప్రజలను రప్పించి ఫోటోలను సేకరించడం సమాజసం కాదని. ప్రణాళిక బద్ధంగా ఇంటింటికీ తిరిగి నమోదు చేసుకోవాలని మంత్రిని కోరారు.అదే విధంగా వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఉంటున్న లబ్ధిదారుల పేర్లను కూడా జాబితాలో పొందుపరచ దం జరిగింది, మరి వక్ఫ్ స్థలాల్లోని వారికి నిర్దిష్టమైన ప్రణాళిక సిద్ధం చేసి వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఉంటున్న పేద ప్రజలకు కూడా పథకాల్ని అందించాలని కోరారు.

# స్వర్ణ భారతి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు

- ముఖ్యఅతిథిగా హాజరైన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు





**చేవెళ్ల జనవరి12(నినాదం న్యూస్):** భారతీయ సంస్కృతికి సంక్రాంతి పండుగ ప్రతికా అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉద్ఘటించారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో "దా వెన్యూ" కన్వెన్షన్ హాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను సంక్రాంతి పండుగ ప్రతిబింబిస్తుందని అన్నారు. పండగ అంటే కుటుంబాల కలయిక అని, కుటుంబంలో ఎన్నో తారతమ్యాలు, ఉన్న పండగ రోజు కుటుంబ సభ్యులంతా మమేకమై జరుపుకుంటారని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మనిషి ఎంత అభివృద్ధి చెందినా సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోకూడదని, పుట్టిన ఊరును పుట్టిన గడ్డను, కన్న తల్లిదండ్రులను ఎప్పటికీ మరవకూడదని సూచించారు. అలాగే తెలుగు భాషకు ఎంతో ప్రాముఖ్య ఉందని తెలుగు నేల పైన పుట్టిన ప్రతి ఒక్కరూ తెలుగును మర్చిపోకూడదని అన్నారు. సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో కలిసిమెలిసి జరుపుకోవాలని పేర్కొన్నారు. లిసంక్రాంతి సంబరాలు కార్యక్రమానికిలి బీజేపీ నాయకులు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కైకలూరు మాజీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ రావు, చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం, ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందంతో కలిసిన చేవెళ్ల బిజెపి నాయకులు డాక్టర్ మల్కారి వైభవరెడ్డి, గుండన్నగారి వెంకట్ రెడ్డి, మామిడి మధుసూదన్ రెడ్డి తదితరులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

# అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి అమలుకు నోచని హామీలు ఇచ్చారు

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి12 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దెనెక్కేందుకు అమలుకు నోచని హామీలు ఇచ్చారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గద్దెనెక్కేందుకే రేవంత్ సర్కారు అమలుకు నోచని హామీలను ఇచ్చారని కవిత అన్నారు. ప్రధానంగా మైనార్టీలకు ఎన్నికల వేళ ఇస్తామని హామీలలో ప్రధానమైన మైనార్టీ డిక్లరేషన్ (చెవెళ్ళ) వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గాంధీల కుటుంబం పేరిట ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారని, రాహుల్ గాంధీ మాత్రం చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని దాని అమలును మాత్రం విస్మరిస్తున్నారన్నారు. మైనార్టీల కోసమని బడ్జెట్ లో రూ.3 వేల కోట్లు కేటాయించి కేవలం రూ.700 కోట్లు పెట్టామని చెబుతున్న రేవంత్ సర్కార్ ఎన్నికల హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మతకల్లోలల జాడ కనిపించలేదని రేవంత్ సర్కార్ ఏడాది పాలనలోనే ఆందోళన కలిగిస్తుందని అన్నారు. మైనార్టీ యువతీలకు స్కూటిలతో పాటు షాదీ ముబారక్ పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచిందని ఇప్పటికి అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో వందల గురుకులాలను కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిందని అందులో మైనార్టీ విద్యార్థుల కోసం టిప్రీస్ ను నెలకొల్పామని ఇప్పుడు అక్కడ నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి వాటి పరిస్థితులపై సమీక్షించాలని ముఖ్యమంత్రిని కోరారు. నిజామాబాద్ లో గతంలో మాదిరిగా ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిజామాబాద్ అర్బన్ నుంచి ఎమ్మెల్యేగా షబ్బీర్ అలీ పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఇంచార్జిగా కొనసాగు తున్న ఇక్కడ ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. హైదరాబాద్ తర్వాత అత్యధికంగా మైనార్టీలున్న నిజామాబాద్ అర్బన్ కు షబ్బీర్ అలీ అదనంగా రూపాయి ఇప్పించలేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కవిత కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్త, బాజిరెడ్డి గోవర్ధన్, బోధన్ ఇంచార్జి అయేషాఫాతిమా, నగర మేయర్ నీతూ కిరణ్, మాజీ జడ్పీ చైర్మన్ విఠల్ రావు, నగర బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ షెహజాజ్, మాజీ జడ్పీటీసీ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలను తీర్చిన మహానుభావుడు బీఆర్ఎస్ అధినేత కెసిఆర్

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, జనవరి 12 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం లో జరిగిన "డబల్ బెడ్ రూమ్ గృహ ప్రారంభోత్సవ" కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇరుకిరుకు గదులు కాకుండా విశాలవంతమైన రెండు పడక గదులతో ఇళ్లను నిర్మించి నిరుపేదల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కే దక్కిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతుల కల్పనతో పాటు బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే స్థానికులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంబిపూర్ కృష్ణవేణి కృష్ణ, కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, శంకర్ నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ..

**- సందీప్ కిషన్ మజాకా టీజర్**



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ సందీప్ కిషన్ ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం మజాకా ఇప్పటికే లాంచ్ చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో కొత్తగా కనిపిస్తూ సందడి చేస్తున్నాడు. తాజాగా మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు. ఆర్కే బీచ్‌లో మందుకొడుతున్న ఇద్దరినీ స్టేషన్‌కు తీసుకొచ్చాం సార్.. హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైంది టీజర్. ఫన్ ఎలిమెంట్స్‌తో సాగనున్నట్టు టీజర్ చెబుతోంది. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా.. విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ అంటున్నాడు. ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న విడుదల చేస్తున్నారు. ఈ మూవీని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. మజాకా ఓటీటీ, శాటిలైట్ రైట్స్ రూ.23 కోట్లకు అమ్ముడుపోయినట్టు ఫిలిం నగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్.

## నేను హీరోలా కాకుండా ప్రొడ్యూసర్‌లా ఆలోచిస్తాను



నేను హీరోలా కాకుండా ప్రొడ్యూసర్‌లా ఆలోచిస్తానని అన్నారు విక్టరీ వెంకటేష్. ఆయన హీరోగా నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా జనవరి 14న గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు ముస్తాబైంది. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై బ్లాక్‌బస్టర్ వైబ్ క్రియేట్ చేయడంతో.. మేకర్స్ శనివారం హైదరాబాద్‌లో మ్యూజికల్ నైట్ ఈవెంట్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకీమామ మాట్లాడుతూ.. సినిమా టైమింగ్‌లు విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపుదిద్దుకున్న హ్యాట్రిక్ ఫిల్మ్ 'సంక్రాంతికి వస్తున్నాం'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించిన ఈ సినిమా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు ముస్తాబైంది. విడుదలకు ముందే ఈ సినిమా సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన పాటలతో పెద్ద సక్సెస్ వైబ్‌ని తీసుకొచ్చిన క్రమంలో.. శనివారం మేకర్స్ 'సంక్రాంతికి వస్తున్నాం' బ్లాక్ బస్టర్ మ్యూజికల్ నైట్ ఈవెంట్‌ని గ్రాండ్ గా నిర్వహించారు. ఈ వేడుకలో విక్టరీ వెంకటేష్ లైవ్ లో బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ పాడటం అందరినీ ఉర్రూతలూగించింది.

## వెంకటేశ్ ఫ్యామిలీపై కేసు నమోదు.. ఇంతకీ ఏం విషయంలోనంటే..?



టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ కుటుంబసభ్యుల పై కేసు నమోదైంది. ఫిల్మ్ నగర్‌లోని దక్కన్ కిచెన్ హొటల్ కూల్చివేత ఘటనలో దగ్గుబాటి సురేశ్‌బాబు, వెంకటేశ్, రానా, అభిరామ్‌పై 448, 452, 458, 120బి సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో సురేశ్ బాబును (ఏ1) గా, వెంకటేశ్ (ఏ2)గా, రానా (ఏ3) , అభిరామ్ (ఏ4)గా నమోదు చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ఫిల్మ్ నగర్ పోలీసులకు నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఎమ్మెల్యే కొనుగోలు విషయంలో బాధితుడిగా ఉన్న నందకుమార్‌కు చెందిన దక్కిన్ కిచెన్ హొటల్ అంశంలో దగ్గుబాటి ఫ్యామిలీతో వివాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నందకుమార్ సిటీ సివిల్ కోర్టులో కేసు వేశారు. 2022 నవంబర్‌లో జీహెచ్ఎంసీ సిబ్బంది, బౌన్సర్లతో కలిసి హొటల్‌ను పాక్షికంగా ధ్వంసం చేశారు. అయితే ఈ స్థలంఓ ఎలాంటి చర్యలు చేపట్టొద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



## వెట్రిమారన్ చిత్రం.. డ్యూయల్ రోల్‌లో సూర్య.!

కంగువ సినిమాతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చాడు నటుడు సూర్య. భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు సూర్య. ఆయన నటిస్తున్న చిత్రాలలో కార్తిక్ సుబ్బరాజ్ రెట్రో, అలాగే ఆర్జే బాలాజీ చిత్రాలతో పాటు వెట్రిమారన్ వాడివాసల్ ఉంది. ఇందులో రెట్రో సినిమా షూటింగ్ పూర్తి చేసుకోగా.. సూర్య కెరీర్‌లో 45 సినిమాగా వస్తున్న ఆర్జే బాలజీ చిత్రం అటు మైథాలాజీతో పాటు యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తుంది. అయితే ఈ రెండు సినిమాలు కాకుండా వెట్రి మారన్ దర్శకత్వంలో వస్తున్న వాడివాసల్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. జల్లికట్లు నేపథ్యంలో వస్తున్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో సూర్య తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాను వీ క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్ థాను నిర్మించనున్నారు.


## భగవంత్ కేసరి' రీమేక్ చేయమని అనిల్ రావిపూడిని అడిగిన దళపతి విజయ్



గతేడాది గోట్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాతో హిట్ అందుకున్న తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ ప్రస్తుతం హెచ్. వినోద్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. దళపతి 69 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో పూజ హెగ్దే కథానాయికగా నటిస్తుండగా.. ప్రేమలు బ్యూటీ మమితా బైజు కీలక పాత్రలో నటించబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ తెలుగులో వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న బాలకృష్ణ భగవంత్ కేసరిని రీమేక్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే దీనిపై దర్శకుడు కూడా క్లారిటీ ఇస్తూ.. ఈ సినిమా భగవంత్ కేసరి రీమేక్ కాదని.. ఇది ఒక ఒరిజినల్ కథ అని.. విజయ్‌కి ఈ చిత్రం పక్కా మాస్ కమర్షియల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ అవుతుందని తెలిపాడు. ఇదిలావుంటే తాజాగా భగవంత్ కేసరి సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు తమిళ కామెడియన్, నటుడు వీటీవీ గణేష్. ఆయన మాట్లాడుతూ.. తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ భగవంత్ కేసరి సినిమాను 5 సార్లు చూసి తనకు బాగా నచ్చిందన్నారు. తన చివరి చిత్రంగా ఇది రీమేక్ చేయమని అనిల్ రావిపూడికి పిలిపించుకోగా.. అయితే ఈ ఆఫర్‌ని అనిల్ తిరస్కరించాడు. అందుకే ఈ సినిమా పట్టాలెక్కలేదు అంటూ గణేష్ చెప్పుకోచ్చాడు. దళపతి 69 సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# కాలికి గాయంతో రష్మిక

**: ఫొటోలు పెట్టిన నేషనల్ క్రష్**



నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవల ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తన కాలి గాయంకి సంబంధించి ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది ఈ భామ. నాకు నేను నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటున్నాను. నా పవిత్ర జిమ్ మందిరంలో నేను గాయపడ్డాను. ప్రస్తుతం నేను హూప్ మోడ్ లో ఉన్నాను. కొన్ని వారాలు లేదా కొన్ని నెలలు పడుతుందో తెలీదు. ఆ దేవుడికే తెలియాలి. నేను మళ్ళీ తామా, సికిందర్, కుబేర సెట్స్ కి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నాను. నేను ఆలస్యం చేస్తున్నందుకు నా దర్శకులకు సారీ. నేను త్వరగా తిరిగి వచ్చి యాక్షన్ చేయడానికి ప్రయత్నిస్తాను. ఈ లోపు నేను మీకు అవసరమైతే ఒక మూలాన కూర్చొని బన్నీ హాప్ వ్యాయామం చేయడానికి ప్రయత్నిస్తాను అంటూ రష్మిక చెప్పుకోచ్చింది.

## రెండు రోజుల ముందే.. 'గేమ్ ఛేంజర్'లో ఆ పాట యాడ్ చేశారు



జనవరి 10న థియేటర్లలోకి వచ్చిన 'గేమ్ చేంజర్' సినిమాలో 'నానా హైరానా' సాంగ్ మిస్ అయిన విషయం తెలిసిందే. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆ పాట లేకుండానే సినిమా విడుదల చేయాల్సి వచ్చిందని చెప్పిన మేకర్స్.. తాజాగా ఆ పాటను యాడ్ చేసినట్లుగా తెలిపారు. విషయంలోకి వస్తే.. సినిమా టైమింగ్‌లు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందిన భారీ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ ఛేంజర్'. జనవరి 10న భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా సక్సెస్‌ఫుల్‌గా థియేటర్లలో దూసుకెళుతోంది. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ చిత్రం మొదటి రోజు భారీ ఓపెనింగ్స్‌ను రాబట్టినట్లుగా చెబుతూ.. వరల్డ్ వైడ్‌గా ఫస్ట్ డే రూ.186 కోట్ల వసూళ్లను సాధించినట్లుగా మేకర్స్ అధికారికంగా ఓ పోస్టర్ వదిలారు. అయితే సినిమా విడుదలైన మొదటి రోజు ఇందులో 'నా నా హైరానా' పాట కనిపించకపోవడంతో అభిమానులు ఆశ్చర్యపోయారు. ఇప్పుడా పాటను యాడ్ చేసినట్లుగా మేకర్స్ అధికారిక ప్రకటనను విడుదల చేశారు. సినిమా టైమింగ్‌లు సాంకేతిక కారణాల వల్లే 'నా నా హైరానా' పాటను జోడించలేకపోయాని చిత్రయూనిట్ విడుదల రోజు క్లారిటీ ఇచ్చింది. అయితే నేటి (జనవరి 12) నుంచి ఈ పాటను థియేటర్లో చూడొచ్చు. సినిమాలో ఈ పాటను యాడ్ చేసినట్టుగా చిత్రయూనిట్ తాజాగా ప్రకటించింది. ఇన్ ఫ్రా రెడ్ కెమెరాతో చిత్రీకరించిన ఈ పాటను ప్రేక్షకులకు ఐ ఫీస్ట్‌లా ఉండనుంది. శ్రేయ ఘోషాల్, కార్తీక్ ఈ పాటను ఆలపించారు. ఇప్పటికే విడుదలైన లిరికల్ వీడియో సాంగ్ అద్భుతమైన స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741